నిజాన్ని నిర్భయంగా తెలుపుతాం

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

గురువారం 10-07-2025 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 89 రూ॥ 6.00





చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive

# స్పోర్ట్స్ మ్యాన్ ...స్పోర్టివ్ పొలిటీషయన్!

- ప్రతిపక్షాలకు అంతుపట్టని సీఎం. రేవంత్ రెడ్డి రాజకీయం
- కాంగ్రెస్ నాయకులు కూడా అంచనా వేయలేకపోతున్న పాలనా వ్యవహారం
- ఇలాంటి రాజకీయం గతంలో ఎవరూ చేయలేదు
- ఒక స్పోర్ట్స్ మ్యాన్‌లో వుండే స్పిరిట్ అందరికీ అర్థం కాదు
- పడిన ప్రతిసారి రెట్టించిన ఉత్సాహముతో ముందుకెళ్తారు
- రాజకీయంలో అదే చూపించి గెలిచారు
- పాలనలో కూడా అదే ఫాలో అవుతున్నాడు
- నిజాలు నిర్భయంగా చెప్పేస్తారు
- ప్రతి సవాలును ఎదుర్కొని నిలబడతారు
- ఓటమిని ఎప్పుడూ ఒప్పుకోరు
- వెనుకబడినట్లు కనిపించినా విజయాన్ని అందరి ముందు అందుకుంటారు
- ప్రత్యర్థులను దారి మళ్లించే ఎత్తులు వ్యూహాత్మకంగా వేస్తారు
- ప్రతిపక్షాలను అల్లాడిస్తూ, ఊహకందని దెబ్బ కొడుతున్నారు
- ఆరు గ్యారంటీలను చాలా జాగ్రత్తగా అమలు చేస్తున్నారు
- బీఆర్ఎస్ ఎక్కడ తప్పటడుగు వేసిందో అక్కడి నుంచి మొదలుపెట్టారు
- కుందేలు, తాబేలు కథను అక్షరాల అనుసరిస్తూ ముందుకెళ్తున్నారు
- ఒక్కొక్కటి పూర్తి చేసి తిరుగులేని శక్తిగా మారుతున్నాడు





హైదరాబాద్,నేటిధాత్రి:

కౌరవులను ఓడించాలంటే, రాజ్యం గెలవాలంటే ధర్మ రాజు కూడా అబద్ధమాడక తప్పలేదు. రాజుల మధ్య యుద్దంలో రాజ్యాల కోసం యుక్తితోనే కాదు, కుయుక్తులు కూడా ఆచరించాల్సిందే. లేకుంటే విజయం వరించదు. రాజ్యం దక్కదు. రాజకీయం కూడా అంతే అధర్మ పాలన అంతం చేయాలంటే కొన్ని సార్లు నాయకులు మాటలు చెప్పకతప్పదు. ముళ్లును ముళ్లుతోనే తీయాలనేది రాజకీయాలకు కూడా పనికొస్తుందని చూపించిన నాయకుడు సిఎం.రేవంత్‌రెడ్డి. అబద్దాలను, అబద్దాల తోనే ఎదుర్కొవాలని తెలిసిన నాయకుడు రేవంత్ రెడ్డి. అందుకే 2015లో ఓసారి అమెరికా వెళ్లినప్పుడు కుండబద్దలు కొట్టినట్లు నాయకులు ఎలాంటి వారు. తనతోసహా అంటూ ఆయన రేవంత్ చెప్పిన మాటలు అప్పుడు ఆశ్చర్యానికి గురిచేశాయి. కాని అదే రేవంత్‌రెడ్డికి విజయం కూడా చేకూర్చాయి. ఎందుకంటే రేవంత్ రెడ్డి బోలా శంకురుడు. ఏది మనసులోదాచుకోడు. నిజమైనా, అబద్ధమైన నిర్భయంగా చెప్పగలిగే ఏకైక నాయకుడు. అందుకే అలవి కాని హామీలను గుప్పించి, రెండుసార్లు అధికారంలోకి వచ్చిన కేసిఆర్ ను ఓడించాలంటే అదే మార్గం ఎంచుకోవాల నుకున్నాడు. కేసిఆర్ ఎత్తుకు పై ఎత్తు వేశారు. ఆఖరుకు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మ్యానిఫోస్టోను కేసిఆర్ కూడా అనుసరించేలా చేశారు. అక్కడే సిఎం. రేవంత్ రెడ్డి ఎన్నికల ముందే గెలిచా డు. ఎందుకంటే కాంగ్రెస్ హామీలను కేసిఆర్ కూడా కాపీ కొట్టి మరోసారి నమ్మించాలని చూశాడు. సిఎం. రేవంత్ రెడ్డి ముందు కేసిఆర్ పప్పులుడకలేదు. నిజాన్ని బతికించాలంటే అబద్ధాన్ని కూడా ఓ ఆయుధంగా రేవంత్‌రెడ్డి వాడుకోవాలనుకున్నాడు. అక్షరాల అదే అనుసరించారు. కేసిఆర్ పాలనకు చరమగీతం ప్రజల చేత పాడించారు. కేసిఆర్‌కు దిమ్మతిరిగేలా రేవంత్ రెడ్డి రాజకీయం నెరిపి తెలంగాణలో టాల్ పర్సనాలిటీ అయ్యారు. నాయకుడుగా గెలిచి నిలిచారు. రేవంత్‌రెడ్డి తెలంగాణ పాలకుడయ్యారు. ఇలాంటి రాజకీయాలు అందరి వల్ల కాదు. ఎందుకంటే రేవంత్‌రెడ్డి ఒక స్పోట్స్ మాన్. నిజమైన స్పోర్టివ్ పొలిటీషియన్. ఒక్క మాటలో చెప్పాలంటే అటు పాలకపక్షంలోని వాళ్లకు, ఇటు ప్రతిపక్షాలకు అంతు చిక్కని వ్యూహంతో అంతుపట్టని రాజకీయం సిఎం. రేవంత్ చేస్తున్నారు. పైకి చూడడానికి ఏమీ లేదనే భావన కల్పిస్తున్నాడు. ప్రతిపక్షాలను చూపును మరల్చి తాను అనుకున్న వ్యూహం అమలు చేస్తున్నారు. అది తెలిసిన నాడు బిఆర్ఎస్, కేసిఆర్‌కు కూడా మరోసారి దిమ్మ తిరిగిపోవాలి. ఎవరికీ అంతు పట్టని రాజకీయాన్ని రేవంత్‌రెడ్డి చూపిస్తున్నారు. అది అర్దం కాక పాలన తేలిపోతుందని అనుకుంటున్నారు కాని, అసలు రాజకీయం తెలిసేందుకు మౌనం వహిస్తున్నాడు. ఇలాంటి రాజకీయం గతంలో ఎవరూ నెరపలేదు. ఎందుకంటే రేవంత్ రెడ్డి ఒక స్పోర్ట్ మ్యాన్. వారిలో వుండే స్పిరిట్ అందిరకీ అర్దం కాదు. చేసుకోలేరు. ఆయన పరిపానలతో కూడా అనుసరిస్తున్న వ్యూహంలో చాలా లోతైన ఆలోచన వుంది. ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చారు. అది తెలియక ఇచ్చినవి కాదు. తెలిసే ఇచ్చారు. ఎందుకంటే కేసిఆర్ రెండుసార్లు ఇచ్చిన హామీలను నిశితంగా రేవంత్ రెడ్డి గమనిస్తూ వచ్చారు. వాటిని తలదన్నేలా కొత్త వ్యూహాలు ఎంచుకున్నాడు. ఓ వైపు కేసిఆర్ ఇచ్చిన హామీలను అమలు చేస్తూనే, కేసిఆర్ ఎక్కడ వదిలేశాడో అక్కడి నుంచి రేవంత్ పాలనా రాజకీయం నెరుపుతున్నారు. రుణమాఫీతోనే మొదలు పెట్టారు. కాని అది అందరూ అర్దం చేసుకోవడం లేదు. గత పదేళ్ల కాలంలో కేసిఆర్ రెండుసార్లు రుణమాఫీ చేశారు. కాని అది ప్రజల్లోకి వెళ్లలేదు. దానిని మర్చిపోయేందుకు కేసిఆర్ రైతు బంధు తెచ్చారు. నిజం చెప్పాలంటే రుణమాఫీ చేస్తే రైతులు అప్పుడే మర్చిపోతారు. నేరుగా రైతుల ఖాతాల్లోకి నగదు జమ చేస్తే మళ్లీ ఎన్నుకుంటారని భావించాడు. అది కూడా ఒకే దఫాకు రైతులు మర్చిపోయేలా రేవంత్ రెడ్డి చేశారు. అందుకే ముందు రేవంత్ రెడ్డి పదే పదే రుణమాఫీ చేశారు. అది కాకుండా ఇందిరమ్మ ఇండ్లు చేపట్టినా ప్రజల్లో రుణమాఫీ మీదనే రైతుల ఆలోచన వుండేది. రైతు భరోసా రెండు సార్లు ఆపేశాడు. ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్లు మొదలు పెట్టారు. పల్లెల్లో కొత్త శోభను తెచ్చాడు. కేసిఆర్ నీళ్లు తెచ్చినా, కరంటు తెచ్చినా డబుల్ బెడ్ రూంలు ఇవ్వలేదన్న ఆగ్రహంతో ప్రజలున్నారు. అందులో రైతులు కూడా వున్నారు. ఈ రెండు వర్గాలను ఏక కాలంలో గెలవాలంటే ముందు ఇందిరమ్మ ఇండ్లు మెదలు పెడితే ప్రజలను ఆకర్షించొచ్చు అనుకున్నారు. ఇటీవల రైతు భరోసా ఇచ్చారు. ఆ వెంటనే ఇందిరమ్మ ఇండ్లు మొదలు పెట్టారు. దాంతో పల్లెల్లో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. రైతు రుణమాఫీపై చర్చ ఆగిపోయింది. రైతు భరోసా అందలేదన్న మాట ఆగిపోయింది. రైతుకు బ్యాంకుల రుణాలు ఎక్కడా ఆగలేదు. పదేళ్లుగా అదిగో, ఇదిగో డబుల్ బెడ్ రూంలు అంటూ ఊరించిన కేసిఆర్ ఇండ్లు ఇవ్వలేదు. దాన్ని ముందు పూరిస్తే కాంగ్రెస్ మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తుందని రేవంత్‌రెడ్డి బలంగా నిరూపించాలనుకున్నారు. తొలి విడతగా లక్ష ఇండ్లు మాత్రమే మొదలు పెట్టారు. ప్రజల్లో ఎలాంటి స్పందన వస్తుందో తెలుసుకున్నారు. ప్రజల్లో ఇండ్లపై వున్న ఆశలు తీర్చే నాయకుడుగా రేవంత్‌ను ప్రజలు కీర్తిస్తున్నారు. ఇలా వచ్చే ఐదేళ్లలో ఏడాదికి 5లక్షల ఇండ్లు మంజూరు చేసుకుంటూ పోతే వచ్చే ఎన్నికల నాటికి ఎంత లేదన్నా 15లక్షల మందికి ఇండ్లు అందుతాయి. కేసిఆర్ రైతు బంధు సకాలంలో ఇచ్చేవారన్న మాట పల్లెల్లో ఎలా వుందో..రేవంత్ రెడ్డి మిగిలి పోయిన వాళ్లు తప్పకుండా ఇండ్లు ఇస్తారన్న నమ్మకం మరింత బలపడుతుంది. అది వచ్చే పంచాయితీ ఎన్నికల్లో జనం బ్రహ్మరథం పెట్టేందుకు దోహపడుతుంది. ఎందుకంటే కేసిఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలకు, ఖనాలో సొమ్ముకు చాలా అగాదం వుందని తెలుసు కున్నాడు. అందుకే డబుల్ బెడ్ రూంలకోసం అప్పులు పుట్టవు. సాగునీటి ప్రాజెక్టుల కోసమంటూ అప్పులు పుడతాయ నుకున్నారు. కరంటు సమస్య తీరిస్తే ప్రజలు హామీల ఆలోచన మారుతుందనుకున్నాడు. అందుకే ఏక కాలంలో కేసిఆర్ చెరువుల పునరుద్దరణ అంటూ అప్పులు తెచ్చాడు. కరంటు ఉత్పాదన కోసం అప్పులు తెచ్చాడు. ప్రతి ఇంటికి సురక్షితమైన మంచినీరు అందించేందుకు మిషన్ భగీరథ పేరు చెప్పి అప్పులు చేశాడు. సంక్షేమ పథకాలపై ప్రజల ఆలోచన మళ్లకుండా కళ్యాణ లక్ష్మిని తెచ్చాడు. దాంతో రైతులు రుణమాఫీపై నిలదీయలేదు. డబుల్ బెడ్ రూంల గురించి మాట్లాడలేదు. రైతులకు మూడెకరాల భూమి గురించి మర్చిపోయారు. కళ్లముందు నీళ్లు, కరంటు కనిపిస్తే దళితుడిని ముఖ్యమంత్రి చేయలేదన్న మాట మర్చిపోతారనుకున్నాడు. కళ్యాణ లక్ష్మి తెచ్చి మేనమామ అనిపించుకుంటాననుకున్నాడు. ఇందిరమ్మ ఇండ్లను పట్టించుకోలేదు. ఇవ్వడం సాధ్యం కాదనుకున్నాడు. ఆసమయంలో ఏకంగా తెలంగాణ వ్యాప్తంగా వచ్చిన 30లక్షల అప్లికేషన్లు చూసి సాధ్యమయ్యేది కాదనుకున్నాడు. అలా అటకెక్కించిన పథకాలను రేవంత్ రెడ్డి ఎంచుకున్నారు. ఎంత పరుగెత్తినా కేసిఆర్ డబుల్ బెడ్ రూంలు ఇవ్వలేదు. దానికితోడు ప్రజలకు నాయకుడుగా కేసిఆర్ అందుబాటులో లేరు. ఇన్ని పథకాలు అందించిన తర్వాత తాను జనంలోవున్నా, లేకున్నా ఓట్లు ఎక్కడికి పోవనుకున్నాడు. కాని కేసిఆర్ ఎక్కడ పొరపాట్లు చేశాడో వాటినే ఎన్నికల ముందు రాజకీయంగా రేవంత్ పట్టుకున్నారు. సెక్రెటరియేట్‌కు రాని ముఖ్యమంత్రి ఎందుకన్నాడు. ప్రగతి భవన్‌లో దాటి కేసిఆర్ రాకపోవడాన్ని తప్పు పట్టాడు. ఫామ్ హౌజ్‌లో వుండడాన్ని దొరతనంగా చిత్రీకరించారు. ఇలా కేసిఆర్‌పై అడుగడుగునా వ్యతిరేకత పెరిగేలా చేశారు. కేసిఆర్ దృష్టి అంతా రేవంత్ రెడ్డి మీద ఫోకస్ అయ్యేలా రాజకీయం నెరిపాడు. రేవంత్ రెడ్డితో తన రాజకీయ పతనం కేసిఆర్‌కు కదిలేలా చేశాడు. అప్పటి నుంచి రేవంత్‌పై నిర్భందం పెరిగేలా చూసుకున్నాడు. రేవంత్ రెడ్డికి జనంలో సానుభూతి సంపాదించుకున్నారు. కేసిఆర్‌ను ఎదిరించే నాయకుడు కేవలం రేవంత్‌రెడ్డి మాత్రమే అనే భావన ప్రజల్లో కల్పించారు. మరో వైపు ఎన్నికల శంఖారావం తాను పిసిసి. అద్యక్షుడైనప్పటి నుంచి పూరించి, ఏడాది ముందు రేవంత్ రెడ్డి ఆడిన ఆటను కేసిఆర్ కూడా తట్టుకోలేకుండా చేశాడు. ఓటమిని ఎన్నికల రాక ముందే కేసిఆర్‌కు రుచి చూపించి, జనం మద్దతు కూడ గట్టుకున్నాడు. ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించి రేవంత్ సిఎం. అయ్యారు.





నిఖార్సయిన వార్తల నిజరూపం


21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

గురువారం 10-07-2025 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 89 రూ॥ 6.00






# భాషా రాజకీయాలను నమ్ముకున్న ప్రాంతీయ పార్టీలు

- ప్రాంతీయ రాజకీయాలకు రానున్న కాలం అనుకూలం కాకపోవచ్చు
- దేశంలోని వివిధ ప్రాంతాలనుంచి కొనసాగుతున్న వలసలే ఇందుకు కారణం
- భాష కంటే సుపరిపాలనకే ప్రాధాన్యం

ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive















- వలసలవల్ల ఎక్కువ భాషలపై పట్టు స్థానికులకు ఎంతో ప్రయోజనకరం
- దేశవ్యాప్తంగా ప్రజల అనుసంధానతకు దోహదం
- అవసరాల రీత్యా పంథాను మార్చుకుంటేనే పార్టీలకు మనుగడ




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


**డెస్క్,నేటిధాత్రి:**

మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో ఇటీవలి కాలంలో ప్రాంతీయ పార్టీలు రెచ్చగొడుతున్న ప్రాంతీయభాషాభిమానం రానురాను వికృతరూపం దాల్చి, తీవ్రస్థాయి భాషా ద్వేషాలకు దారితీసే ప్రమాదం ఏర్పడు తోంది. దేశ సమైక్యతను దెబ్బతీసేవిధంగా, ప్రాంతీయ దురభిమానాలను రెచ్చగొట్టి ఓట్ల రాజకీయం కోసం పాకులాడే ప్రాంతీయ పార్టీల వైఖరికి దేశ ప్రజలు మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడటం దారుణం. పాఠశాల స్థాయి విద్యలో త్రిభాషా సూత్రాన్ని పాటించాలని మహారాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మరాఠీ భాషాభిమానాన్ని నరనరానా నింపుకున్నప్పటికీ గత 18 సంవత్సరాలుగా ఉప్పు, నిప్పుగా వుంటున్న ఠాక్రే సోదరులు ఏకం కావడానికి దోహదం చేసింది. బీజేపీ నాయకత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం మరాఠీభాషకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకుంటోందంటూ వీరు విరుచుకుపడ్డారు. శివసేన అధినేత ఉద్ధవ్ ఠాక్రే, మహారాష్ట్ర నవనిర్మాణ్ సమితి నాయకుడు రాజ్ ఠాక్రేలు ఇప్పుడు మరాఠీభాషపై ఒకే రాగం వినిపిస్తున్నారు. అయితే తాను తీసుకున్న నిర్ణయం సరికొత్త సమస్యకు దారితీయడంతో, మహారాష్ట్ర ప్రభుత్వం దీని అమలులో వెనక్కి తగ్గింది. దీంతో ఈ విజయాన్ని తమ ఖాతాలో వేసుకోవడానికి ఠాక్రే సోదరులు జులై 5న 'విజయోత్సవాలు' నిర్వహించడం ఈ భాషా వివాద ఎపి సోడ్‌లో పరాకాష్ట. ఇతవరకు బాగానే వున్నప్పటికీ, ఠాక్రే సోదరులు కలిసి భాషా 'నినాదం' చే యడం కొత్త సమస్యలకు దారితీస్తుందేమోన్న భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా దేశ ఆర్థిక రాజధాని ముంబయిలో దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందినవారు ఉపాధి పొందుతున్నారు. 2000 సంవత్సరంలో రాష్ట్రంలో చెలరేగిన మరాఠీ భాషాభిమానంతో ఠాక్రే సోదరుల అనుచరులు గుజరాత్, ఉత్తరభారత్ నుంచి ముంబయిలో నివాస ముం టున్న వ్యాపారులతో పా టు వివిధ రంగాలకు చెందినవారిపై విపరీతంగా దాడులు చేయడం చరిత్ర. మళ్లీ అది పునరావృత్తమవుతుందా? అన్న ఆందోళన వ్యక్తమవుతోంది.




నిజానికి భాషా వివాదాం ఒక్క మహారాష్ట్రకే పరిమితం కాదు, ఇటీవల బెంగళూరులో ఒక బ్యాంక్ మేనేజర్ కన్నడంలో మాట్లాడటానికి అంగీకరించనందుకు, పెద్ద గొడవే జరిగింది. చివరకు సదరు బ్యాంకు యాజమాన్యం మేనేజర్‌ను బదిలీచేసి వివాదానికి తెరదించింది. ఇక తమిళనాడులో డీఎంకే రాజకీయాలు చెప్పాల్సిన అవసరమే లేదు. ప్రతి ఒక్క డీఎంకే నాయకుడికి హిందీ వస్తుంది. కానీ అంతా హిందీని తీవ్రంగా ద్వేషిస్తారు. ప్రాంతీయ పార్టీల మూర్ఖత్వం వల్ల దెబ్బతినిపోయేది ప్రజలు మాత్రమే. నాయకులు బాగానే వుంటారు. ఓట్ల రాజకీయం కోసం వీరి రెచ్చగొట్టే వ్యవహారశైలి దేశ సమగ్రతకు ఎంతమాత్రం ఉపయోగపడదు! స్థానిక భాష తల్లితో సమానం కనుక దాన్ని గౌరవించి తీరవలసిందే. మాతృభాషలో బోధన జరగాల్సిందే. అయితే దేశవ్యాప్తంగా అనుసంధానత ఏర్పడాలంటే జాతీయభాషను అనుసరించక తప్పదు. దీన్ని పక్కనబెట్టి తమ సంకుచిత రాజకీయ ప్రయోజనాలకోసం రాజకీయ పార్టీలు ప్రజలను రెచ్చగొట్టడంవల్ల అశాంతి తప్ప ఒరిగేదేమీ వుండదు.



నిజానికి దేశం సాంత్రంత్ర్యం పొందిన తర్వాత, క్రమంగా భాషావివాదాలు చోటుచేసుకోవడం మొదలైంది. దీనికి ఆద్యులుగా చెప్పుకోవలసింది ఆంధ్రరాష్ట్ర ఉద్యమం. తెలుగువారికి ఒక ప్రత్యేక రాష్ట్రం కోరుతూ పొట్టిశ్రీరాములు నిరాహారదీక్ష, ఆత్మార్పణం, 1952 ప్రాంతంలో ఆంధ్ర ప్రాంతాన్ని అగ్నిగుండంగా మార్చింది. భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటు అప్పటి ప్రధాని నెహ్రూకు ఎంతమాత్రం ఆమోదయోగం కాకపోయినా, ఆంధ్ర పరిణామాల నేపథ్యంలో ఆయనపై విపరీతమైన ఒత్తిడి పెరిగిన నేపథ్యం భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడటానికి దారితీసింది. ఆంధ్ర, తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాలు ఈవిధంగా ఏర్పడినవే. తర్వాత బంబాయి రాష్ట్ర వివాదం మరో ప్రకంపనలకు కారణమైంది. సంయుక్త మహారాష్ట్ర సమితి ఆధ్వర్యంలో బంబాయి రాజధానిగా మరాఠీ బాష మాట్లాడేవారికి ప్రత్యేక రాష్ట్రం కావాలన్న ఆందోళన మొదలైంది. 1955-56లో ఈ ఉద్యమంలో 106మంది ప్రాణాలు కోల్పోవడం చరిత్ర. చివరకు 1960 మే 1న బంబాయి పునర్విభజన చట్టం అమల్లోకి వచ్చింది. ఫలితంగా బంబాయి రాజధానిగా మహారాష్ట్ర ఏర్పడింది. నాటి బంబాయి రాష్ట్రం నుంచి గుజరాతీ మాట్లాడేవారితో గుజరాత్ రాష్ట్రం ఏర్పడింది. ఇప్పటికీ ఈ రెండు రాష్ట్రాల మధ్య బెలగావీ వంటి సరిహద్దు ప్రాంతాలపై వివాదం కొనసాగుతూనే వుండటం గమనార్హం.

ముఖ్యంగా వివిధ రాష్ట్రాల్లో భాషావివాదాలు చెలరేగడానికి ప్రధాన కారణం, ఉత్తర భారత రా ష్ట్రాలైన ఉత్తప్రదేశ్, ఝార్ఖండ్, బిహార్ మరియు మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాలనుంచి పెద్దఎత్తున జీవనోపాధికోసం ప్రజలు ఇతర రాష్ట్రాల్లోని టైర్-2 నగరాలకు వలసపోవడంతో, సాంస్కృతిక, భాషా పరమైన కొత్త సంప్రదాయాల ప్రవేశంతో పాటు జనాభాపరంగా కూడా మార్పులు చోటుచేసుకున్నాయి. హాస్పిటాలిటీ, నిర్మాణరంగం, భద్రత వంటి రంగాల్లో బ్లూకాలర్ ఉద్యోగాలకు, ఉత్తరాదినుంచి వచ్చిన హిందీభాష మాట్లాడేవారు వెన్నెముకగా మారారు. ఇదే సమయంలో ముంబయి, బెంగళూరు, పూణె, హైదరాబాద్, చెన్నై వంటి నగరాలకు ఇదే ఉత్తరభారత్ నుంచి వైట్ కాలర్ (ముఖ్యంగా ఐటీ) ఉద్యోగులు వలస రావడం బాగా పెరిగిపోయింది. వీరి జనాభా క్రమంగా పెరిగిపోవడంతో, స్థానికులు వీరితో సమాచారాన్ని పంచుకోవడానికి హిందీ లేదా ఇంగ్లీషు భాషలపై ఆధారపడాల్సి వస్తున్నది. ఈ నేపథ్యంలో దేశంలోని వివిధ ప్రాంతాల్లో ప్రతి పదివేల మందిలో హిందీ భాషను మాట్లాడేవారి సంఖ్య గణనీయంగా పెరిగింది. ఈవిధంగా వలసవచ్చిన వారి ప్రభావం క్రమంగా పెరగడంతో స్థానికుల్లో అభద్రతకు దారితీస్తోంది.



ఈ 'అభద్రత' భావాన్ని ఎప్పటికప్పుడు రెచ్చగొట్టడం ద్వారా ప్రజల ఓట్లు దండుకోవచ్చున్న సత్యాన్ని గ్రహించిన ప్రాంతీయ పార్టీలు ఎప్పటికప్పుడు, ప్రాంతీయ భాషా వివాదాలను రెచ్చగొడుతూ తమ పబ్బం గడుపుకుంటున్నాయి. తమిళనాడులోని డీఎంకే, పశ్చిమబెంగాల్‌లోని తృణమూల్ కాంగ్రెస్, మహారాష్ట్రలోని శివసేన వంటి పార్టీల మనుగడ ఈ ప్రాంతీయ భాషా వివాదాలపై ఆధారపడివుంటం గమనార్హం. ఇటీవలి కాలంలో నరేంద్రమోదీ, అమిత్‌షాలు జాతీయస్థాయిలో రాణిస్తున్న నేపథ్యంలో బీజేపీని గుజరాతీ పార్టీగా, వీరిద్దరినీ గుజరాత్‌కు మాత్రమే ప్రయోజనం కల్పించే నాయకులుగా ఈ ప్రాంతీయ పార్టీలు ప్రచారం చేస్తున్నాయి. ఆవిధంగా బీజేపీని గుజ రాత్‌కు చెందిన పార్టీగా ప్రజల్లో చూపించడానికి తీవ్రంగా యత్నిస్తున్నాయి.



1960 ప్రాంతంలో శివసేన అధినేత బాల్ థాకరే, ముంబయిలో తమిళ వ్యతిరేక ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. ముఖ్యంగా మరాఠీ యువత ఉద్యోగాలను తమిళులు ఆక్రమించేస్తున్నారంటూ రేపిన ఉద్యమంతో, అప్పట్లో ముంబయి మున్సిపల్ ఎన్నికల్లో శివసేన ఎక్కువ సీట్లు గెలుచుకోగలిగింది. అయితే తర్వాతి కాలంలో శివసేన ప్రగతి ఆగిపోయింది. ఒకదశలో పార్టీ భవిష్యత్తు అగమ్యగోచర స్థితికి చేరుకుంది. సరిగ్గా అదే సమయంలో నాటి మహారాష్ట్ర ముఖ్యమంత్రి వసంత్‌దాదా పాటిల్, బంబాయి ప్రాధాన్యతను తగ్గించే విధంగా కొన్ని ప్రకటనలు ఇవ్వడం, బాల్ థా కరేకు కలిసొచ్చింది. దీంతో మరాఠీ సెంటిమెంట్‌ను రెచ్చగొట్టి 1985లో జరిగిన బీఎంసీ ఎన్నిక ల్లో కొన్ని సీట్లు గెలుచుకోగలిగింది. అయితే భాషా రాజకీయాలవల్ల ప్రయోజనం చాలా పరిమితమేనన్న సత్యం థాకరేకు బాగా అర్థం కావడంతో ఒక్కసారిగా హిందూత్వకు అనుకూలంగా దూకుడుగా వ్యవహరించడం మొదలుపెట్టారు. ఆవిధంగా పార్టీ బేస్‌ను రాష్ట్రంలో మరింత విస్త రించు కోవడమే కాదు 1995నాటికి బీజేపీలో జట్టుకట్టే స్థాయికి పార్టీని తీసుకెళ్లారు.

ఇక మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన (ఎంఎన్ఎస్) అధినేత రాజ్ థాకరే కూడా హిందీ వ్యతిరేక ఉద్యమాన్ని చేపట్టి మరాఠీ సెంట్‌మెంట్‌ను రెచ్చగొట్టడంతో 2009లో లోక్‌సభ ఎన్నికల్లో గుర్తించదగిన స్థాయిలో ఓట్ల షేర్‌ను పొందగలిగింది. అయితే కేవలం భాషా రాజకీయాలు ఎంఎన్ఎస్ ఎ దుగుదలకు ఎంతమాత్రం దోహదం చేయలేదు. పలితంగా పార్టీ ఎదుగుబదుగులేని స్థితిలో ప్రస్తుతం కొట్టుమిట్టాడుతోంది. మహారాష్ట్ర ఏకీకరణ్ సమితి (ఎంఈఎస్) పరిస్థితి కూడా ఇంతకు మించి గొప్పగా ఏమీ లేదు. బెలగావి ప్రాంతంలో మరాఠీ ప్రజల హక్కులకోసం పోరాటం మొదలుపెట్టినా, ఇప్పుడు ఈ నగరంలోని కొన్ని ప్రాంతాలకే పరిమితమైంది.

పశ్చిమబెంగాల్ విషయానికి వస్తే 2021ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్, స్థానిక బెంగాలీ మరి యు ఇతర ప్రాంతాలవారు అన్న అంశాన్ని ముందుకు తెచ్చింది. ముఖ్యంగా బీజేపీ స్థానిక పార్టీ కాదని, వీరు ఉత్తరాదినుంచి వచ్చినవారుగా అంటే 'బోహిర్గటో'గా ప్రచారం చేసింది. ఆవిధంగాబెంగాలీ హిందువుల్లోకి బీజేపీ చొచ్చుకెళ్లకుండా అడ్డుకోవడానికి యత్నించింది. ఇదే సమయం లో బీజేపీ హిందూత్వను ప్రజల్లోకి తీసుకెళ్లింది. అయితే తృణమూల్ అమలు చేసే సంక్షేమ పథకాలు, ముస్లిం ఓట్లు గంపగుత్తగా పడటంతో అధికారంలోకి రాగలిగింది. అంతేకాదు 'బెంగాలీ అస్మిత'కు తానే ప్రతినిధిగా చూపుకోవడానికి మమతా బెనర్జీ తీవ్రంగా యత్నించారు. ఇక తమిళనాడు విషయానికి వస్తే డీఎంకే ఇప్పుడు హిందీ వ్యతిరేక భావజాలాన్ని బాగా ప్రచారం చేస్తోంది. రాష్ట్రంలో బీజేపీ ఉనికి నామమాత్రమే. ఈ నేపథ్యంలో గట్టి పోటీదారులైన డీఎంకే, ఏఐడీఎంకేల మధ్యనే అధికార మార్పిడి జరుగుతుంటున్న నేపథ్యంలో, ఏఐడీఎంకేతో పొత్తు పెట్టుకోవడం ద్వారా బీజేపీ ఎన్నికల బరిలోకి దిగుతోంది.

2024 మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో శివసేన, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీలు, బీజేపీని గుజరాతీల పార్టీగా ప్రచారం చేశాయి. ముఖ్యంగా గుజరాతీ వ్యాపారులు, మరాఠి అస్మితను దెబ్బతీస్తున్నా రంటూ ప్రజల్లో సెంటిమెంట్‌ను రెచ్చగొట్టడానికి యత్నించారు. ఇంతగా ప్రచారం చేసినా మహాయుతి (ఎన్‌డీఏ) మొత్తం 288 స్థానాల్లో 235సీట్లను గెలుచుకొంది. మొత్తంమీద ఈ విశ్లేషనలను పరిశీలిస్తే, ప్రాంతీయ భాషా వివాదాలు, ప్రాంతీయతలు భావోద్వేగాలను రెచ్చగొట్టడానికి, ఎన్నికల సమయంలో ఓట్లను రాబట్టుకోవడానికి మాత్రమే పనికి వస్తాయన్నది స్పష్టమవుతోంది. ఇదే సమయంలో ఒక్క భాషా వివాదాన్ని పట్టుకొని వేలాడటం వల్ల ఏ పార్టీకి భవిష్యత్తు వుండదనేది కూడా సుస్పష్టం. ఎంతవద్దనుకున్నా టైర్-2, టైర్-3 పట్టణాల్లోకి ఉపాధి అవకాశాల నిమిత్తం వివిధ ప్రాంతాలనుంచి వలసలు పెరుగుతున్న నేపథ్యంలో రాబోయే కాలంలో భాష కంటే, సౌకర్యాలు, సదుపాయాలు, సుపరిపాలనకే ప్రాధాన్యత ఇచ్చే అవకాశాలు ఎక్కువ. భాషా వివా దాలవల్ల ప్రయోజనం లేదని, కేవలం సుపరిపాలన వల్లనే సౌకర్యవంతమైన జీవితాన్ని అనుభ వించగలుగుతామన్న భావన పెరగడంవల్ల పార్టీలు కూడా భవిష్యత్తులో తమ స్టాండ్‌ను మార్చుకోక తప్పదు.



# నేటిధాత్రి
తెలుగు వార్త పత్రిక



గురువారం 10-07-2025 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 89 రూ॥ 6.00




## ఫలించిన సీఎం రేవంత్ అభ్యర్థన

### యూరియా సరఫరాకు నడ్డా ఆదేశం

**ఢిల్లీ,నేటిధాత్రి:**
ఖరీఫ్ సీజన్‌లో తమ రాష్ట్రంలో యూరియాకు గరిష్టంగా డిమాండ్ ఉంటుందంటూ కేంద్రమంత్రి జేపీ నడ్డాకి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఖరీఫ్ సీజన్‌లో సరిపడా యూరియా తెలంగాణకు కేంద్రప్రభుత్వం ఇవ్వాలని రేవంత్‌రెడ్డి కోరారు. అయితే సీఎం విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రైతుల డిమాండ్‌ను నెరవేర్చే దిశగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు కేంద్రమంత్రి జేపీ నడ్డా.
అవసరాలకు అనుగుణంగా యూరియా సరఫరా ఉండేలా చూసుకోవాలని ఎరువుల శాఖ అధికారులను ఆదేశించారు. ఇవాళ (బుధవారం) ఢిల్లీలో జేపీ నడ్డా మీడియాతో మాట్లాడారు. రసాయన ఎరువులు అధికంగా వాడటంతో భూమిలోని సారం తగ్గిపోతోందని ముఖ్యమంత్రికి కేంద్రమంత్రి జేపీ నడ్డా సూచించారు. 2023-24 రబీతో పోలిస్తే 2024- 25లో 21శాతం అదనంగా యూరియా అమ్మకాలు జరిగాయని కేంద్రమంత్రి వెల్లడించారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం ఇప్పటివరకు 12.4శాతం అదనపు వినియోగం జరిగిందని చెప్పుకొచ్చారు.
వ్యవసాయేతర అవసరాలకు యూరియాను దారి మళ్లించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. రసాయన ఎరువుల అధిక వినియోగాన్ని తగ్గించేందుకు ప్రత్యామ్నాయ ఎరువులు, సేంద్రీయ సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి పథకం గురించి తెలంగాణ అధికారులకు కేంద్ర ఎరువుల శాఖ కార్యదర్శి రంజిత్ కుమార్ మిశ్రా వివరించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల మధ్య ఎరువుల సమన్వయాన్ని చేస్తూ రైతులకు అందుబాటులో ఉండే విధంగా

## ఆ ఉద్యోగాలపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం



**హైదరాబాద్ , నేటిధాత్రి:**
కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో నియామకం చేసిన కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలపై సమీక్షించాలని ఈ మేరకు రేవంత్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ శాఖలు, కార్పొరేషన్లు, పీఎస్‌యూలు ,స్థానిక సంస్థలు, సొసైటీలు, విశ్వవిద్యాలయాలు, సంస్థల్లో కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ పోస్టుల నియామకాలపై సమీక్షకు ఓ కమిటీని ఏర్పాటు చేసింది తెలంగాణ ప్రభుత్వం.
ఈ కమిటీలో రిటైర్డ్ సీఎస్ ఏ.శాంతికుమారి, రిటైర్డ్ ఐఏఎస్ ఎన్.శివశంకర్, ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఐఏఎస్ అధికారి రఘునందన్ రావు ఉన్నారు. మంజూరు చేయబడిన పోస్టులు, వాటి కొనసాగింపు, కొత్త ఆంక్షలు, సవరణలపై ఈ కమిటీ అధ్యయనం చేయనుంది. శాఖా కార్యదర్శులు, విభాగాల అధిపతులతో సంప్రదించి సమగ్ర అధ్యయనం చేసి తెలంగాణ ప్రభుత్వానికి తుది నివేదికను ఈ కమిటీ ఇవ్వనుంది.

## నేను కష్టపడి చదవి పైకి వచ్చా



- మీరూ తల్లిదండ్రులకు పేరు తెండి
- పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ
- మోదీ గిఫ్ట్ అని పేర్కొన్న కేంద్రమంత్రి బండి సంజయ్






**కరీంనగర్, నేటిధాత్రి:**
తల దించుకుని చదవండి.. తలెత్తుకునే స్థాయికి చేరండి అని విద్యార్థులను ఉద్దేశించి కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. మీ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తు పెట్టుకోండి, మీరు చదువులో పైకి వెళ్లాలి. నేనంటే అభిమానించే పిల్లలే నా గెలుపుకు ప్రధాన కారణం. 50 శాతం ఓట్లు వారి వల్లే వచ్చాయి. పిల్లలపై మీరు చూపుతున్న ప్రేమకి నేను ఏం ఇచ్చినా రుణం తీరదని తెలిపారు.
కేంద్ర మంత్రి బండి సంజయ్ పుట్టినరోజు సందర్భంగా కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ స్ఫూర్తిని తెలుపుతూ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. ఈ సైకిళ్లు మోదీ ఇస్తున్న గిఫ్ట్ అన్నారు.విద్యారంగానికి ఎనలేని ప్రాధాన్యతనిస్తున్న మోదీ సర్కార్ కు ఇది చిన్న ఉదాహరణ అని తెలిపారు. అలాగే, నేను మీలాగే పేదరికం నుంచి వచ్చిన వాడినే.. తిండికి ఇబ్బందులు పడ్డ రోజులు నాకు ఉన్నాయి. కానీ, మా తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మమ్మల్ని ఈ స్థాయికి తీసుకువచ్చారని భావోద్వేగం చెందారు. బండి సంజయ్ తమ ఎంపీ పదవిలో ఉన్నంత కాలం ప్రతి ఏటా టెన్త్ పిల్లలకు సైకిళ్లు అందిస్తానని హామీ ఇచ్చారు. అంతేకాదు, త్వరలోనే ప్రతి విద్యార్థికి 'మోదీ కిట్'ను అందిస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ.సైకిల్ అనేదిల సెల్ఫ్ కాన్ఫిడెన్స్ కు ప్రతీక అని పేర్కొన్నారు. ఇక కార్యక్రమంలో కేంద్ర మంత్రిని ఎమ్మెల్సీ కొమరయ్య ఘనంగా సత్కరించారు. రాబోయే నెల రోజుల్లోనే కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ పూర్తి చేయనున్నట్లు- బండి సంజయ్ తెలిపారు.

## మంత్రుల తీరుపై సీఎం చంద్రబాబు అసహనం

- బాగా పనిచేయకుంటే మాజీల జాబితాలో చేరుతారు
- కేబినెట్ భేటీలో ఘాటుగానే హెచ్చరికలు



**అమరావతి,నేటిధాత్రి:**
మరోమారు మంత్రులకు సిఎం చంద్రబాబు ఘాటుహెచ్చరికలు చేశారు. ప్రజల్లోకి వెళ్లాలని, ప్రభుత్వ కార్యక్రమాల అమలను పరిశీలించాలన్నారు. లేకుంటే మాజీలు కాక తప్పదన్నరు. ఈ మేరకు కేబినెట్ భేటీలో సీఎం చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. కేబినెట్ మంత్రులు.. ఇక రోజులు లెక్కపెట్టుకోండి అని హెచ్చరించారు. ప్రజా సమస్యలపై సరిగ్గా స్పందించ కున్నా.. కార్యకర్త, నాయకులకు గౌరవం ఇవ్వకున్నా.. మీ ప్లేస్‌లో కొత్తవారు వస్తారని మంత్రులకు స్పష్టం చేశారు. ఇక నుంచి మీరు 1995 సీఎంను చూస్తారని సీఎం చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు. మంత్రివర్గ సమావేశంలో 12 అంశాలపై చర్చించారు. మంత్రులు ఎవరూ సంతృప్తికరంగా పనిచేయడం లేదని కేబినెట్ భేటీ-లో సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. మహిళా ఎమ్మెల్యేను వైసీపీ నేతలు కించపరిస్తే.. వెంటెనే ఎందుకు స్పందించలేదని సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. జరుగుతున్న పరిణామాలపై ప్రతి మంత్రీ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గతంలో కాంగ్రెస్ పార్టీతో రాజకీయాలు చేస్తే కేవలం సబ్జెక్టు మాత్రమే ఉండేదని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. ప్రస్తుతం దుష్ప్రచారం ఎక్కువైందని, మహిళలపై అనభ్య పదజాలం మాట్లాడుతున్నారని మంత్రులకు సీఎం వివరించారు. ఏడాది వ్యవధిలో నిత్యావసరాల ధరలు గణనీయంగా తగ్గించాం అని సీఎం చంద్రబాబు చెప్పారు. నిత్యావసర ధరలు తగ్గించి ప్రజలకు లబ్ధి చేకూర్చడంలో మంత్రివర్గ ఉపసంఘం బాగా కృషి చేసిందని ప్రశంసించారు. చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విఫలమయ్యారన్నారు. ఏపీలో ఏ నిత్యావసర వస్తువు ధర ఎంత మేర తగ్గిందో కేబినెట్‌లో సీఎం చంద్రబాబు స్వయంగా చదివి వినిపించారు. ఇండోసోల్‌కి భూములు వద్దని రైతులను రెచ్చగొట్టించిందే వైఎస్ జగన్ అని, అదే జగన్ పరిశ్రమలు తరలిపోతున్నాయ్ అంటూ తన మీడియాలో తప్పుడు రాతలు రాయిస్తున్నాడని మండిపడ్డారు. వైసీపీ కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని మంత్రులకు సీఎం చెప్పారు.

## బీజేపీ డబుల్ ఇంజిన్ మోడల్ మరోసారి బట్టబయలు : కేటీఆర్



**హైదరాబాద్ , నేటిధాత్రి:**
గుజరాత్‌లో కుప్పకూలిన వంతెన ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. గుజరాత్‌లోని మహిసాగర్ నదిపై నిర్మించిన గంభీర వంతెన కూలడంతో.. బీజేపీ డబుల్ ఇంజిన్ మోడల్ మరోసారి బట్టబయలు అయిందని కేటీఆర్ పేర్కొన్నారు.
మోర్బీ వంతెన కూలి 140 మందికి పైగా ప్రాణాలు కోల్పోయిన విషాదం మరువకముందే, డబుల్ ఇంజన్ బీజేపీ సర్కార్ ఉన్న గుజరాత్‌లో మరో వంతెన నదిలో కూలిపోయింది. గుజరాత్‌లో, డబుల్ ఇంజిన్ ఉన్న బీహార్, మధ్యప్రదేశ్‌లలో వంతెనలు వరుసగా ఎందుకు కూలుతున్నాయి? వీటిపై ఎన్‌డీఎస్‌ఏ లేదా ఇతర భద్రతా సంస్థలు విచారణ జరుపుతాయా? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఇదేనా మీరు గొప్పలు చెప్పుకునే గుజరాత్ 'మోడల్'? ప్రజల ప్రాణాలు తీసే నిర్లక్ష్యంపై బీజేపీ సమాధానం చెప్పాలి! అని డిమాండ్ చేశారు. గాయపడ్డ వారు త్వరగా కోలుకోవాలని కేటీఆర్ ఆకాంక్షించారు.



## మైనింగ్ ప్రాంతాల అభివృద్ధిలో కీలక పాత్ర కలెక్టర్లదే

**ఢిల్లీ ,నేటిధాత్రి:**
ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీసుకున్న చర్యల ద్వారా మైనింగ్ ప్రక్రియ మొత్తం పారదర్శకంగా జరుగుతోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మైనింగ్ ద్వారా వచ్చే ప్రతి పైసకు అకౌంటబిలిటీ ఉంటుందని ఉద్ఘాటించారు. గతంలో ఇల్లీగల్ మైనింగ్ జరిగేదని విమర్శించారు. ఇవాళ(బుధవారం) ఢిల్లీలో డిస్టిక్ మినరల్ ఫౌండేషన్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హాజరయ్యారు. ఈ వర్క్‌షాప్‌లో దేశవ్యాప్తంగా గనులు ఉన్న జిల్లాల కలెక్టర్లు, ఆయా రాష్ట్రాల గనుల శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. మైనింగ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదాయం పెరుగుతోందని చెప్పుకొచ్చారు. మైనింగ్ మంత్రిత్వ శాఖ ద్వారా డిస్టిక్ మినరల్ ఫౌండేషన్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. డిస్టిక్ మినరల్ ఫౌండేషన్‌కు వచ్చే ఫండ్ మైనింగ్ ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి కోసం ఉపయోగిస్తామని వివరించారు. డిస్టిక్ మైనింగ్ ఫౌండేషన్‌కు కలెక్టర్లు చైర్మన్లుగా వ్యవహారిస్తారని తెలిపారు కిషన్‌రెడ్డి.

## పాఠశాల్లలో మధ్యాహ్నబోజనానికే కరువు


- విద్యార్థుల కడుపునింపడం గురించి ఆలోచించాలి
- విజన్ 2047 గురించి మాట్లాడుతూ.. కాలక్షేపతం తగదు
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్,నేటిధాత్రి:**
రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పాఠశాలల్లో మధ్యాహ్నభోజనం పెట్టలేని దుస్థితిలో ఉందని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. విద్యార్థుల కడుపునింపని సీఎం.. విజన్ 2047 గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని మండిపడ్డారు. మధ్యాహ్న భోజనం బిల్లులు 3 నెలలుగా చెల్లించలేదు. మెనూ ప్రకారం పోషకాలతో కూడిన భోజనం అందించాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వ అలసత్వం వల్ల ఎక్కడా అమలు కావడం లేదు. విద్యార్థులకు ఒకపూట అన్నంపెట్టే పరిస్థితిలో కూడా లేరా? మంత్రి లేని అనాథగా విద్యాశాఖ ఇంకెన్నాళ్లు ఉండాలి? విద్యాశాఖ చూసేందుకు కాంగ్రెస్‌లో సమర్థమైన మంత్రి లేరా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. 20 నెలల పాలనలో విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని మండిపడ్డారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం కూడా అందించలేని దుస్థితికి ఈ ప్రభుత్వం చేరుకున్నది అని విమర్శించారు. మూడు నెలలుగా భోజన బిల్లులు చెల్లించకపోవడం వల్ల, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందక పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గొడ్డుకారం, నీళ్ల సాంబారే భావి భారత పౌరులకు భోజనం అయింది. మెనూ ప్రకారం పోషకాలతో కూడిన భోజనం అందించవలసి ఉన్నప్పటికీ ప్రభుత్వ అలసత్వం వల్ల ఎక్కడా అమలు కావడం లేదు. తనిఖీలు చేయవలసిన అధికారులు చోద్యం చూస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇదే దుస్థితి ఉన్నప్పటికీ పట్టించుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తానని కోతలు కోసే రేవంత్ రెడ్డీ.. కనీసం విద్యార్థులకు ఒకపూట అన్నం పెట్టే పరిస్థితిలో కూడా లేవా? అని ప్రశ్నించారు. ఇంటిగ్రేటెడ్ స్కూలు, స్కిల్ యూనివర్సిటీ- అని మాటలు కోటలు దాటుతాయి కానీ చేతలు మాత్రం గడప కూడా దాటని పరిస్థితి. నీ నిర్లక్ష్యంతో ఒకవైపు గురుకులాల ఖ్యాతిని దిగజార్చావు.. మరోవైపు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకాన్ని పోగొడుతున్నావు. విద్యాశాఖ నిర్వహించడానికి కాంగ్రెస్ పార్టీలో సమర్థవంతమైన మంత్రి లేడా అని అన్నారు. ఇంకెన్నాళ్లు మంత్రి లేని అనాథగా విద్యాశాఖ ఉండాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో స్కూల్ డ్రాప్ అవుట్స్ తగ్గించేందుకు ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకానికి తూట్లు- పొడిచి మళ్ళీ విద్యార్థులను చదువుకు దూరం చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి ఢిల్లీ ట్రిప్పులు, రాజకీయ కక్ష సాధింపు చర్యలు, పొలిటికల్ డైవర్షన్లు బందు పెట్టి విద్యార్థుల భవిష్యత్తు గురించి ఆలోచించండి. విద్యాశాఖపై సమీక్ష చేయండి. మధ్యాహ్న భోజన బిల్లులను వెంటనే విడుదల చేయండి అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల బంద్

- బంద్‌కు పది ట్రేడ్ యూనియన్ల మద్దతు
- దాదాపు 25కోట్ల మంది విధులు బహిష్కరించినట్లు సమాచారం



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
కేంద్ర ప్రభుత్వం కార్మికులు, రైతులకు వ్యతిరేకంగా అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా ట్రేడ్ యూనియన్ సంస్థలు బుధవారం దేశవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చాయి. దేశ వ్యాప్తంగా ఉన్న 10 సెంట్రల్ ట్రేడ్ యూనియన్లు బంద్‌లో పాల్గొన్నాయి. ట్రేడ్ యూనియన్లకు రైతు సంఘాలు సైతం మద్దతుగా నిలిచాయి. దేశ వ్యాప్తంగా దాదాపు 25 కోట్ల మంది ప్రభుత్వ ఉద్యోగులు తమ విధుల్ని బహిష్కరించినట్లు సమాచారం. ఇక, కేరళలో బంద్ ప్రభావం బాగా కనిపిస్తోంది. ప్రజా రవాణా వ్యవస్థ పూర్తిగా ఆగిపోయింది. ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థలు, షాపులు మూతపడ్డాయి. కోయికోడ్, మలప్పురం, కన్నూర్, కాసర్‌గడ్‌లలో బంద్ పూర్తి స్థాయిలో జరుగుతోంది. రోడ్లు మొత్తం నిర్మానుషంగా మారాయి. ఒడిశా రాష్ట్రంలో సీఐటీ-యూ శ్రేణులు రోడ్లపై నిరసనలు వ్యక్తం చేశాయి. ప్రభుత్వ ఉద్యోగుల కనీస పెన్షన్ 9 వేల రూపాయలు చేయాలని డిమాండ్ చేశాయి. పశ్చిమ బెంగాల్లో ట్రేడ్ యూనియన్ల నిరసలు ఉద్రిక్తతలకు దారి తీస్తున్నాయి. నిరసనకారులు ఓ చోట రోడ్డుపై దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. మిద్నాపూర్ బస్ట్ స్టేషన్‌ను సైతం ముట్టడించారు. బీహార్‌లో అయితే ఏకంగా రైల్వే ట్రాకులపైకి వచ్చి మరీ ఆందోళనకారులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఆర్జేడీ శ్రేణులు దర్భంగాలో నమో భారత్ రైలును ఆపేశాయి. ఇక, ముంబైలో భారత్ బంద్‌ను దృష్టిలో పెట్టుకుని పలు ప్రైవేట్ రంగ సంస్థలు ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇచ్చాయి. తమిళనాడు, కర్ణాటక, ఏపీ, తెలంగాణలలో ట్రేడ్ యూనియన్ల బంద్ ప్రభావం అంతగా కనిపించటం లేదు.

## కార్మిక చట్టాలను సవరించడం మానుకోవాలి

- కార్మిక వ్యతిరేక విధానాలకు బీజేపీ స్వస్తి చెప్పాలి
- భారత్ బంద్ కు మద్దతు ప్రకటించిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్ ,నేటిధాత్రి:**
కార్మిక చట్టాలను సవరించడాన్ని కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని, కార్మిక వ్యతిరేక విధానాలకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం స్వస్తి చెప్పాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 10 కేంద్ర కార్మిక సంఘాలు నిర్వహించిన భారత్ బంద్ కు మద్దతు ప్రకటించారు. బీఆర్ఎస్ పార్టీ కూడా భారత్ బంద్ కు మద్ధతిచ్చినట్లు గుర్తు చేశారు.
బుధవారం నాడు ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... 2014లో కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కార్మికుల హక్కులు హరిస్తోందని మండిపడ్డారు. ముఖ్యంగా కార్మికుల సామాజిక భద్రతను గాలికి వదిలేసిందని విమర్శించారు. కేవలం పెట్టుబడిదారులకు, పారిశ్రామికవేత్తలకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వత్తాసు పలుకుతోందని ఆరోపించారు. దురదృష్టవశాత్తు 2014 నుంచి కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం చాలా సార్లు సవరించి బ్యాక్ డోర్ విధానాలకు తెరలేపిందని ఎండగట్టారు. కార్మిక చట్టాలను సవరించిడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. పరిశ్రమల్లో ప్రమాదాలు జరిగినప్పుడు కార్మికులకు భద్రత లేకుండా పోతోందని, అందుకు ఇటీవల హైదరాబాద్ లో ఒక పరిశ్రమలో జరిగిన ప్రమాదమే ఒక ఉదాహరణ అని తెలిపారు. తెలంగాణ జాగృతి రైల్ రోకోకు యాదవ సంఘం, సోమవన్షి ఆర్య క్షత్రియ సంఘం మద్దతు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదముద్ర వేయాలన్న డిమాండ్ తో ఈ నెల 17వ తేదీన తెలంగాణ జాగృతి తలపెట్టిన రైల్ రోకో నిరసన కార్యక్రమానికి జాతీయ యాదవ హక్కులు పోరాట సమితి, సోమవన్షి ఆర్య క్షత్రియ సమాజ్ ఉన్నతి మండల్ సంఘాలు మద్దతు ప్రకటించాయి. ఈ మేరకు బుధవారం నాడు యాదవ సంఘం జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్, సోమవన్షి ఆర్య క్షత్రియ సంఘం అధ్యక్షుడు చంద్రకాంత్ చవాన్ నేతృత్వంలో నాయకులు, కార్యకర్తలు తెలంగాణ జాగృతి ..అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కలిసి మద్ధతు లేఖను అందజేశారు. రైల్ రోకోలో పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని ఆ సంఘాల నాయకులు ప్రకటించారు. ఎమ్మెల్సీ కవిత నాయకత్వంలో జరుగుతున్న బీసీ పోరాటంలో జరిగే అన్ని పోరాటాల్లో పాల్గొంటామని, ఎమ్మెల్సీ కవితకు అండగా నిలుస్తామని స్పష్టం చేశారు.



## వారిని ఉపేక్షించేది లేదు

### కల్తీ కల్లు వ్యవహారంపై మంత్రి జూపల్లి సీరియస్

**హైదరాబాద్ , నేటిధాత్రి:**
నగరంలో కల్తీ కల్లు వ్యవహారం కలకలం రేపుతున్న సంగతి తెలిసిందే. కలుషితమైన కల్లు తాగి 19 మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. కాగా బాధితుల్లో ముగ్గురు చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ నేపథ్యంలో చికిత్స పొందుతున్న కల్లు బాధితులని మంత్రి జూపల్లి పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించిందన్నారు. మెరుగైన చికిత్స కోసం బాధితులను నిమ్స్‌కు తరలించి వైద్యం అందిస్తున్నట్లు చెప్పారు. నిమ్స్ లో చికిత్స పొందుతున్న 15 మంది పరిస్థితి నిలకడగా ఉందన్నారు.
ఘటనకు కారణమైన కల్లు కాంపౌండ్‌లు సీజ్ చేశామని, కల్లు కాంపౌండ్ నిర్వాహకులను అరెస్టు చేశామని వెల్లడించారు. ఎట్టి పరిస్థితుల్లో దీనికి కారణమైన వారిని ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. కల్లు శాంపిల్‌ను కెమికల్ టెస్ట్ కోసం ల్యాబ్‌కి పంపినట్లు వ్యాఖ్యానించారు. ఎక్సైజ్ శాఖ పరంగా అన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం

# స్టేట్ లెవెల్ గర్ల్స్ జూనియర్ ఫుట్ బాల్ పోటీలు ప్రారంభం

**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:**
గర్ల్స్ జూనియర్ స్టేట్ లెవెల్ ఫుట్ బాల్ పోటీలు రామకృష్ణాపూర్ పట్టణంలోని ఠాగూర్ స్టేడియంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. నేటితరం విద్యార్థులు చదువుతో క్రీడల్లో రాణించాలని సూచించారు. అలాగే క్రీడలతో దేహ ధారుడ్యం పెంపొందుతుందని, అలాగే ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంలో క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి ప్రత్యేక కోటా ఉంటుందని పేర్కొన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ పోటీల్లో పలు జిల్లాల క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి, జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రఘునాథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, నాయకులు సాగర్ రెడ్డి, పనాస రాజు, పిఈటి బెల్లం శ్రీనివాస్, బోయినపల్లి శ్రీనివాస్, లు పాల్గొన్నారు.




# హెచ్చుమీరుతున్న రుణ యాప్‌ల ఆగడాలు బలైతున్న జీవితాలు

జహీరాబాద్, నేటిధాత్రి:రుణ యాప్‌ల ఆగడాలు రోజు రోజుకు మితిమీరిపోతున్నాయి. యాప్ నిర్వహకులు వివరాలు నమోదు చేసుకుని లోన్ తీసుకునే వరకు.. ప్రజలతో సానుకూలంగా వ్యవహరిస్తున్నారు. వారి తీరు నమ్మి మోసపు ఊబిలో చిక్కుకున్న బాధితులకు అందులోంచి రావటం కష్టంగా మారుతోంది. లోన్‌గా ఇచ్చిన నగదు కంటే రెట్టింపు సొమ్ము వసూలు చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారు. రుణ యాప్‌ల ఆగడాలు రాష్ట్రంలో పెరిగిపోతున్న రుణ వేధింపులు డిజిటల్ రుణ యాప్‌ల ఆగడాలు ఇటీవల కాలంలో హెచ్చుమీరుతున్నాయి. అప్పు తీసుకుని తిరిగి చెల్లించలేని వారిని యాప్ నిర్వాహకులు.. మానసికంగా వేధిస్తున్నారు. రుణాలు తీసుకుని చెల్లించలేని వారు.. రుణ యాప్‌ల బ్లాక్ మెయిలింగ్‌ను భరించలేక ప్రాణాలు తీసుకుంటున్నారు. యాప్ డౌన్‌లోడ్ చేసి వివరాలు పొందుపరిస్తే చాలు.. క్షణాల్లో లోన్ ఇస్తామంటూ రుణ యాప్ నిర్వాహకులు మొదట్లో ఆకర్షిస్తున్నారు. వారి మాటలు నమ్మి వివరాలు నమోదు చేసి లోన్ తీసుకున్న తర్వాత.. వారి ఆగడాలను బయట పెడుతున్నారు. ఇచ్చిన డబ్బు కంటే రెట్టింపు వసూలు చేస్తు ఇబ్బందులకు గురి చేస్తున్నారు. డబ్బు కట్టలేని వారిని మానసికంగా వేధిస్తున్నారు. ఫొటోలు మార్ఫింగ్ చేసి సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేస్తున్నారు. ఇటీవల గొల్ల పూడికి చెందిన ఓ యువకుడు రుణయాప్ నిర్వాహకుల వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నారు. తూర్పుగోదావరి జిల్లా కడియంకు చెందిన ఓ మహిళ సైబర్ నేరగాళ్ల వేధింపులపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. "పదో తేదీన మా ఖాతాలో నగదు జమా చేశారు. మళ్లీ 23 వ తేదీన తిరిగి చెల్లించమని ఫోన్ చేశారు. అప్పుడు అడిగిన మొత్తం వారికి తిరిగి చెల్లించాము. మళ్లీ రెండు రోజుల తర్వాత ఫోన్ చేసి ఇంకా కొన్ని డబ్బులు చెల్లించమని ఫోన్ చేశారు. నగదు లేవని చెప్పటంతో అసభ్యకరమైన ఫోటోలు పంపిస్తున్నారు." –దేవి, బాధితురాలు ఆన్‌లైన్ రుణాల పేరుతో పేద మధ్య తరగతి ప్రజలకు ఎర వేస్తున్న నిర్వాహకులు వాటిని తిరిగి చెల్లించకపోతే నరకం చూపిస్తున్నారు. కీలక నిందితులు చైనా, మలేషియా దేశాలకు చెందిన వారిగా పోలీసులు చెబుతున్నారు. నాన్ బ్యాంకింగ్ యాప్‌లను వినియోగించేటప్పుడు ఆర్‌బీఐ నిబంధనల ప్రకారం ఉన్నాయా లేదా తెలుసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. రుణ యాప్‌ల నిర్వాహకుల వేధింపులపై.. 14440 నంబర్‌కు ఫోన్ చేయవచ్చని సైబర్ నిపుణులు సూచిస్తున్నారు. "గత నాలుగు సంవత్సరాలు లోన్ యాప్స్ బాధితులు పెరిగిపోతున్నారు. కొత్త కొత్త కంపెనీలు ప్లే స్టోర్‌లో యాప్ తీసుకువచ్చి.. వాటిని ప్రాచుర్యంలోకి తీసుకువచ్చి వల వేస్తున్నాయి. చాలా వరకు సైబర్? మోసాలకు పాల్పడే వారు తప్పుడు బ్యాంకు ఖాతాలను వినియోగిస్తున్నారు. వారిని అంత సులభంగా ట్రాక్ చేయటం కష్టంగా ఉంటోంది."




# నారాయణగిరి వాసి "వక్కల వెంకటస్వామి"కి డాక్టరేట్ అవార్డు

- చెన్నైలో అవార్డు ప్రధాన.
- జర్నలిజంలో, సేవా కార్యక్రమంలో ముందు వరసలో "వెంకటస్వామి".
- వైస్ ఛాన్సలర్ కే.వెంకటేష్ చేతుల మీదుగా డాక్టరేట్ ప్రధానం.
- వెంకటస్వామి" కి అభినందనలు తెలిపిన "వక్కల" శ్రేయోభిలాషులు.




**"నేటిధాత్రి", హనుమకొండ:**
హనుమకొండ జిల్లాలోని నారాయణగిరి గ్రామానికి చెందిన వక్కల వెంకటస్వామికి విశిష్ట గౌరవంగా డాక్టరేట్ అవార్డు లభించింది. గత రెండు దశాబ్దాలకు పైగా ప్రజల సమస్యలను సమర్థవంతంగా వెలికి తీసే నిబద్ధతతో జర్నలిస్టుగా, సంపాదకునిగా పనిచేస్తూ సామాజిక హితాన్ని లక్ష్యంగా చేసుకొని సేవలందిస్తున్నారు. వెంకటస్వామి అనేక సంవత్సరాలుగా తనకు అందిన సమాచారాన్ని, నిజాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తూ, అవినీతి, అక్రమాలపై స్పష్టమైన వైఖరితో శబ్దం లేని వేదనకు స్వరం లాంటి పాత్ర పోషిస్తున్నారు. ఆయన నిర్వహిస్తున్న పత్రిక, వార్తా వ్యవస్థలు నిస్వార్థంగా ప్రజల తరపున నిలబడి ధైర్యంగా సమస్యలను వెలికి తీయడంలో ముందుండుతున్నాయి. కేవలం జర్నలిజంతోనే కాక, "నా వివేకం" అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి అనాథలు, వృద్ధులు, వికలాంగులు, నిరుపేదలకు తనవంతుగా సేవలందిస్తూ, తన సామర్థ్యాన్ని మానవత్వ సేవకే అంకితం చేశారు. విద్యా సామగ్రి, దుస్తులు, ఆహార సరఫరా సహా ఇతర అవసరాల విషయాల్లో సహకారం అందిస్తూ నిస్వార్థ సేవా మార్గంలో పయనిస్తున్నారు. యువతలో సామాజిక చైతన్యం కలిగించేందుకు ఆయన నిరంతరం కృషి చేస్తున్నారు. వారి మాటలు, ఆచరణలు ఎంతో మందికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. ఈ సేవలను గుర్తించి, అమెరికాలోని డెలివేర్ రాష్ట్రానికి చెందిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వారు వక్కల వెంకటస్వామికి గౌరవ డాక్టరేట్ ప్రకటించారు. చెన్నైలోని భారతీయ విద్యా భవన్ వేదికగా జరిగిన కార్యక్రమంలో వివిధ రాష్ట్రాలు, దేశాల నుండి వచ్చిన అతిథుల సమక్షంలో వైస్ ఛాన్సలర్ కే.వెంకటేష్ చేతుల మీదుగా డాక్టరేట్ అవార్డును అందించారు. వెంకటస్వామి చేసిన సేవలు గ్రామీణ ప్రాంతాలలో ఆదర్శంగా నిలుస్తున్నాయి. ఒక పక్షపాత రహిత ప్రజాప్రతినిధిగా, సామాజిక సేవా పథంలో అగ్రగామిగా ఆయన చేసిన కృషికి గౌరవంగా లభించిన ఈ పురస్కారం ఆయన నిబద్ధతకు నిదర్శనంగా నిలిచిందని పలువురు అభినందించారు.

# ఘనంగా జాతీయ విద్యార్థి దినోత్సవ వేడుకలు

**రామాయంపేట, నేటిధాత్రి**
అఖిల్ భారతీయ విద్యార్థి పరిషత్ రామాయంపేట శాఖ ఆధ్వర్యంలో ఏబీవీపీ 77 వ ఆవిర్భావ దినోత్సవ మరియు జాతీయ విద్యార్థి దినోత్సవ వేడుకలు ర్యాలీతో ఘనంగా నిర్వహించారు అనంతరం స్వామి వివేకానంద విగ్రహం వద్ద జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర నాయకుడు బండారి ప్రశాంత్ మాట్లాడుతూ" కేవలం 5 మందితో మొదలై జాతీయవాద భావాలతో విద్యార్థుల సమస్యలపైన నిరంతరం పోరాటం చేస్తూ ఈ రోజు ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా ఆవిర్భవించిన "అఖిల భారతీయ విద్యార్థి పరిషత్" 77వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు. జ్ఞానం!శీలం!! ఏకత!!!. పరిషత్ ప్రత్యేక..అంటూ క్షణం క్షణం మా కణం కణం భారతమాతకే సమర్పణం. జనంలోని జ్యోతు లం....జాతి



కొరకు వెలుగుదాం... అంటూ దేశంలో విద్యార్థి సమస్యలే కాకుండా, విపత్తులు సంబవించినప్పుడు కూడా ముందుంటూ దేశ పునరనిర్మాణంలో భాగస్వామ్యం అవుతున్న ఏకైక విద్యార్థి సంస్థ "అఖిల భారతీయ విద్యార్థి పరిషత్".అలాగే విద్యార్థి పరిషత్ ఆవిర్భావం రోజునే జాతీయ విద్యార్థి దినోత్సవం గా జరుపుకుంటాం. పూర్వ, ప్రస్తుత విద్యార్థి పరిషత్ సభ్యులకు జాతీయవాద విద్యార్థి కుటుంబసభ్యులకు 77వ "అఖిల భారతీయ విద్యార్థి పరిషత్" ఆవిర్భావ దినోత్సవం మరియు "జాతీయ విద్యార్థి దినోత్సవ" శుభాకాంక్షలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర సంయుక్త కార్యదర్శి అర్జున్ అయోధ్య ఎస్ ఎఫ్ డి కన్వీనర్ దీక్షిత్ కన్వీనర్ ఎస్ ఎఫ్ ఎస్ కన్వీనర్ ఆదర్శ్ కార్యకర్తలు చందు కుమార్ ఫయాజ్ సాయి కృష్ణ అనిల్ విష్ణు పూర్వ కార్యకర్తలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఏహెచ్ఆర్సీ ఉపాధ్యక్షుడిగా సురేష్ స్వామి



**జహీరాబాద్ నేటిధాత్రి:**
సంగారెడ్డి జాతీయ మానవ హక్కుల కమిటీ జహీరాబాద్ ఉపాధ్యక్షుడిగా పట్టణానికి చెందిన మఠం సురేష్ స్వామి నియమితులయ్యారు. ఈసందర్భంగా ఆయనకు జిల్లా కమిటీ ఛైర్మన్ వినయ్ కుమార్ ఉత్తర్వులు అందజేశారు. అనంతరం సురేష్ స్వామి మాట్లాడుతూ.. తనకు ఈ అవకాశం కల్పించిన వారందరికి ధన్యవాదాలు తెలిపారు. అక్రమాలను బహిర్గతం చేయడానికి నిస్వార్థంగా పని చేస్తానన్నారు.

# తహశీల్దార్ కార్యాలయం వద్ద వ్యక్తి ఆత్మహత్యాయత్నం

**జహీరాబాద్, నేటిధాత్రి:**
సంగారెడ్డి జహీరాబాద్ తహశీల్దార్ కార్యాలయం దగ్గర ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నం చేసుకున్న ఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఒంటిపై పెట్రోల్ పోసుకుని శేఖర్ అనే వ్యక్తి ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. తన కుమారుడి బర్త్ సర్టిఫికెట్ కోసం నెల రోజుల నుంచి తహశీల్దార్ కార్యాలయం చుట్టూ శేఖర్ తిరుగుతున్న ప్రయోజనం లేకుండా పోయింది. దీంతో బర్త్ సర్టిఫికెట్ ఇవ్వడం లేదంటూ ఆత్మహత్యాయత్నం చేశాడు. శేఖర్ ను సిబ్బంది అడ్డుకున్నారు.



# భద్రాచలం సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఈవో రమాదేవి పై జరిగిన దాడి హేయమైన చర్య



**నేటిదాత్రి, చర్ల**
చర్ల భారతీయ జనతా పార్టీ జిల్లా కౌన్సిలర్ నెంబర్ బాబా పాహి మ్ అధ్యక్షతన మండల కార్యాలయం నందు జరిగిన సమావేశంలో మండల అధ్యక్షులు నూప రమేష్ మాట్లాడుతూ భద్రాచలం సీతారామచంద్ర స్వామి వారి దేవాలయం కార్యనిర్వహణాధికారి రమాదేవి పై పురుషోత్త పట్టణంలో దేవస్థానం భూమిలో కొంతమంది ఆక్రమణదారులు మరియు అరాచకవాదులు కలిసి చేసిన భౌతిక దాడి హేయమైన చర్యఅని ఆయన అన్నారు ఈ దాడిని ఖండిస్తూ ఎవరైతే ఈ దాడికి పాల్పడ్డారో వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని ఓ ప్రకటనలో కోరారు గతంలో కూడా ఒకసారి ఈవో రమాదేవి పై మరియు ఆలయ సిబ్బందిపై దాడికి పాల్పడ్డారని ఇలాంటి దాడిని తీవ్రంగా ఖండిస్తోంది కావున వెంటనే ఈ చర్యలు పాల్పడిన అరాచకవాదులను శిక్షించాలని ఈఓ రమాదేవి ఆరోగ్యంపై తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఇర్పా సుబ్బారావు కార్యదర్శిలు ముత్తవరపు శ్రీనివాసు చారి విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు

# కార్మికులు,గ్రామీణ పేదల శ్రమను కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెడుతున్న పాలకులు



**నేటి ధాత్రి –మహబూబాబాద్, గార్ల**
వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదల శ్రమను కార్పొరేట్ శక్తుల లాభాల కోసం పాలకులు తాకట్టు పెడుతున్నారని కార్మిక సంఘాల నాయకులు అన్నారు.కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక, ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసే విధానాలను వ్యతిరేకిస్తూ జాతీయ కార్మిక సంఘాల దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం గార్ల మండల కేంద్రంలో సిఐటియు, ఏఐటీయూసీ,ఐ ఎఫ్ టి యు, ఐ ఎన్ టి యు సి,బిఆర్ఎస్, విశ్వ సమాజం కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మె నిర్వహిస్తూ,పట్టణ పురవీధుల్లో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల రాష్ట్ర నాయకులు కందునూరి శ్రీనివాస్,కట్టెబోయిన శ్రీనివాస్, గుగులోతు సక్రు, విశ్వ జంపాల,గంగావత్ లక్ష్మణ్ నాయక్ ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వం పరిశ్రమలు,వ్యవసాయ రంగంలో ప్రతికూలమైన విధానాలను అమలు చేస్తుందని అన్నారు.ప్రభుత్వం ఉపాధి మరియు సామాజిక భద్రతా నిబంధనలపై తప్పుడు వాదనలు చేస్తుందన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను 29 కుదిస్తూ నాలుగు లేబర్ కోడ్ లు తీసుకువచ్చి కార్మిక వర్గాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పనంగా వారి శ్రమను అమ్మ చూస్తుందన్నారు.కార్మిక వ్యతిరేక,యజమాని అనుకూల నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా,ట్రేడ్ యూనియన్ ఉద్యమాన్ని అణిచివేయడానికి సమిష్టి బేరసారాలకు వారి హక్కును లాక్కోవడానికి,సమ్మె చేసే హక్కును,యజమానులు కార్మిక చట్టాలను ఉల్లంఘించడాన్ని,నేర రహితంగా చేయడానికి, ట్రేడ్ యూనియన్ల కార్యకలాపాలను నేరంగా పరిగణించడానికి వ్యతిరేకంగా కార్మిక సంఘాలు పోరాడుతున్నాయని అన్నారు.కనీస వేతన చట్టం చేయని ప్రభుత్వం ప్రస్తుతం ఎనిమిది గంటల పని సమయాన్ని 12 గంటలుగా పెంచేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తుందని వారు విమర్శించారు.ఈ సమ్మె కార్యక్రమంలో అంగన్వాడి, హమాలీ కార్మికులు, ఆశా కార్యకర్తలు,మధ్యాహ్న భోజన కార్మికులు,ఐకెపి, గ్రామపంచాయతీ కార్మికులు, గ్రామ సేవకులు, అసంఘటిత రంగ కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు అలవాల సత్యవతి,జంపాల వెంకన్న,మాలోత్ మాన్య, రామకృష్ణ,ఎం సురేష్,భారతి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

**సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీజిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్**

**భూపాలపల్లి, నేటిధాత్రి**
టేకుమట్ల.మండల కేంద్రంలో వామపక్ష కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా ఈ సమ్మెలో ఆశా కార్యకర్తలు ఆటో కార్మికులు అమాలి కార్మికులు పాల్గొని సంపూర్ణంగా సమ్మెకు మద్దతు తెలియజేయడం జరిగిందని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ అన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని





ఎనిమిది గంటల పని దినాన్ని ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం 10 గంటల పనిదినాన్ని ప్రవేశపెట్టడం దుర్మార్గమైన చర్య అని ఈ డిమాండ్స్ పరిష్కారం అయ్యేవరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలు కొనసాగుతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఐసిసిటియు జిల్లా కార్యదర్శి కన్నూరు దానియల్ ఐరెడ్డి తిరుమల కట్ల సునీత సుజాత శాంత సరిత రాజేశ్వరి మానస రాజయ్య కుమారస్వామి కన్నూరి రమేష్ రాజయ్య తిరుపతి రాజేందర్ దేవరాజు షాపు యజమాని మచ్చసారయ్య పాల్గొన్నారు

12 గంటల పని దినాన్నితక్షణమే ఉపసంహరించుకోవాలని భవన నిర్మాణ కార్మికులకు ఆటో కార్మికులకు అమాలి కార్మికులకు అసంఘటితరంగా కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ స్కీం వర్కర్స్ ను రెగ్యులర్ చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని నూతన విద్యా విధానం రద్దుచేసి అందరికీ ఉచిత విద్యను అందించాలని 12 గంటల పని దినాన్ని తక్షణమే ఉపసంహరించుకొని పాత పద్ధతిలో

# దేశవ్యాప్తంగా కార్మికుల సమ్మె విజయవంతం

**భూపాలపల్లి, నేటిధాత్రి**
జిల్లా కేంద్రంలో కార్మికుల సమ్మె విజయ వంతం అయిందని ఏఐఎఫ్టీయూ జిల్లా నాయకుడు కామ్రేడ్ చంద్రగిరి శంకర్ అన్నారు అ సందర్భంగా వారు మాట్లాడు తూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు నల్ల చట్టాలను రద్దు చేయాలి కార్మికులకు 12 గంటల పని దినాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలి కార్మికులను కాంట్రా క్ట్ కార్మికులకు కనీస వేతనం రూ.26,000/-లుగాని నిర్ణయించాలి. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయరాదు. ప్రభుత్వరంగ సంస్థల్లో కాంట్రాక్ట్, ఔట్సోర్సి ంగ్ విధానాన్ని రద్దు చెయ్యాలి. అసంఘటితరంగ కార్మికులను యూనివర్సల్ సోషల్ సెక్యూరిటీ స్కీమ్'ను ప్రవేశపెట్టాలి అంగ న్వాడీ, ఆశ, మధ్యాహ్న భోజనం లాంటి స్కీమ్ వర్కర్లకు చట్టపరమైన కనీస వేతనాలు చెల్లించాలి. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు



# విద్యార్థులకు ఉచితంగా షూ పంపిణీ

**మరిపెడ, నేటిధాత్రి**మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పరకజాల తండా పూర్వ విద్యార్థి భానోత్ అనిల్ కుమార్, ప్రస్తుతం వారి స్వంత తండ పాఠశాల లోని విద్యార్థులకు షూ పంపిణీ చేశారు. అదేవిధంగా పాఠశాలకు ప్రహరీ గోడ లేక ఇబ్బంది పడుతున్న దృష్ట్యా ప్రహరీగా గ్రీన్ మ్యాట్ ను సైతము బహుకరణ చేసి పెద్ద మనసును చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ బానోత్ వినోద, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ . హఫీజర్, సహోపాధ్యాయురాలు గీతా దేవి



మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశాంత్, గౌస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ ని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ మరియు ఉపాధ్యాయ బృందం సత్కరించడం జరిగింది.

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ

## సార్వత్రిక సమ్మెకు టీడబ్ల్యూజేఎఫ్ సంఘీభావం




**వరంగల్ జిల్లా, నేటిధాత్రి:** కార్మికుల హక్కుల కోసం చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు. బుధవారం వరంగల్ రైల్వే స్టేషన్ నుంచి ప్రారంభమైన వామపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన మహా ర్యాలీలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మచ్చిక వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా అధ్యక్షులు పొడేటి అశోక్, ఉపాధ్యక్షులు ఈర్ల సురేందర్, కోశాధికారి గాయపు రాజురెడ్డి, చిలువేరు శ్రీకాంత్,గుర్రాల శ్రీనివాస్, సదిరం కుమార్,ఎండీ. అక్మల్ పాషా, మోడం హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెకు మద్దతుగా నర్సంపేటలో ప్రదర్శన



▶▶4లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి
▶▶ఎంసిపిఐ (యు),ఏఐసిటియు నాయకులు

**నర్సంపేట, నేటిధాత్రి:**
కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ ల ను వెంటనే రద్దు చేయాలని దేశవ్యాప్తంగా కార్మికవర్గం చేపట్టిన సార్వత్రిక సమ్మెకు ఎం సిపిఐ (యు),ఏఐసిటియు సంపూర్ణ మద్దతు తెలిపింది.దీంతో నర్సంపేట పట్టణంలోని ప్రధాన రహదారులపై ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంసిపిఐయు రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధా , డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి,జిల్లా అధ్యక్షులు ఎండి మా షూక్ మాట్లాడుతూ కార్మికులను బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోట్లను వెంటనే రద్దు చేయాలని,పాత కార్మిక చట్టాలనుపునరుద్ధరించాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ తక్షణమే ఆపాలని,స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలన్నారు.భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని,రవాణా రంగ కార్మికులకు శాపంగా మారిన జీవో నెంబర్ 21ని వెంటనే రద్దు చేయాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.మున్సిపల్ కార్మికుల జీవిత భద్రతకు ప్రశ్నార్థకంగా మారే ఆప్కాస్ రద్దు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని అలాగే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాలను వెంటనే విడనాడాలన్నారు.ఈ కార్యక్రమంలో జన్ను అజయ్,గణిపాక బిందు మైదం పద్మ ,గజ్జి అరుణ,దొమ్మటి మల్లయ్య , లక్ష్మి ,సాంబ,కోమల,పిట్టల పద్మ తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

### ➤సార్వత్రిక సమ్మెకు మద్దతుగా పరకాలలో కార్మికుల ర్యాలీ






**పరకాల నేటిధాత్రి**
కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని సిపిఎం హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు డి.తిరుపతి డిమాండ్ చేశారు.గురువారం పరకాల పట్టణంలోని దేశవ్యాప్త కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మికులతో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని,కనీస వేతనం నెలకు 26,000 చెల్లించాలనీ,కాంట్రాక్ట్ కార్మికులను,స్కీమ్ వర్కర్లను రెగ్యులర్ చేయాలని అన్ని రకాల కాంట్రాక్టు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలనీ,ఇ.పి.ఎఫ్ పెన్షన్ కనీసం 9000 చెల్లించాలని,వ్యవసాయ కార్మికులతో సహా అన్ని వర్గాల కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలన్నారు.గిగ్ వర్కర్లు,మత్స్యకారులు,గృహ కార్మికులు,అతిథి కార్మికులు,స్కీమ్ వర్కర్లు, పోర్టర్లు,దుకాణదారులు, మోటారు కార్మికులు,నిర్మాణ కార్మికులు,భద్రతా కార్మికులు, హౌస్ కీపింగ్ కార్మికులు మొదలైన వారికి వైద్య సహాయం,క్రమబద్ధమైన ఆదాయం,పెన్షన్ ఉండేలా చూడాలని డిమాండ్ చేశారు. బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ఎన్నో సంవత్సరాల క్రితం పోరాటం చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను తొలగించే కోసం కుట్ర చేస్తుందని లేబర్ కోడ్ లను అమలు చేయాలని చూస్తుందని,వాటిని వెంటనే రద్దు చేయాలని లేకుంటే దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి బొచ్చు కళ్యాణ్,కార్మిక సంఘాల నాయకులు ఐఎన్టియుసి మున్సిపాలిటీ పరకాల పట్టణ అధ్యక్షులు బొచ్చు ఐలయ్య, ఉపాధ్యక్షులు మంద మహేష్,కార్యదర్శి పసుల సారయ్య, గుర్రం సరోజన,హమాలి సంఘం అధ్యక్షులు ఆదాం, బొచ్చు సంపత్,రమేష్, మధ్యాహ్న భోజన కార్మిక సంఘ నాయకులు పోతిరెడ్డి సమ్మక్క,మేకల రాధ,జి. లింగా స్వామి,రాజయ్య డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరంజీవి,ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు మడికొండ ప్రశాంత్ లు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెకు మద్దతుగా నర్సంపేటలో ప్రదర్శన




✹4లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి
✹ఎంసిపిఐ (యు),ఏఐసిటియు నాయకులు

**నర్సంపేట, నేటిధాత్రి:**
కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ ల ను వెంటనే రద్దు చేయాలని దేశవ్యాప్తంగా కార్మికవర్గం చేపట్టిన సార్వత్రిక సమ్మెకు ఎం సిపిఐ (యు),ఏఐసిటియు సంపూర్ణ మద్దతు తెలిపింది.దీంతో నర్సంపేట పట్టణంలోని ప్రధాన రహదారులపై ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంసిపిఐయు రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధా ,డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి,జిల్లా అధ్యక్షులు ఎండి మా షూక్ మాట్లాడుతూ కార్మికులను బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోట్లను వెంటనే రద్దు చేయాలని,పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ తక్షణమే ఆపాలని,స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలన్నారు.భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, రవాణా రంగ కార్మికులకు శాపంగా మారిన జీవో నెంబర్ 21ని వెంటనే రద్దు చేయాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.మున్సిపల్ కార్మికుల జీవిత భద్రతకు ప్రశ్నార్థకంగా మారే ఆప్కాస్ రద్దు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని అలాగే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాలను వెంటనే విడనాడాలన్నారు.ఈ కార్యక్రమంలో జన్ను అజయ్,గణిపాక బిందు మైదం పద్మ ,గజ్జి అరుణ,దొమ్మటి మల్లయ్య ,లక్ష్మి ,సాంబ,కోమల,పిట్టల పద్మ తదితరులు పాల్గొన్నారు.


## కాంట్రాక్ట్ ఉద్యోగులందరిని పర్మినెంట్ చేయాలి



✹రేడియో గ్రాఫర్ రాసమళ్ళ కృష్ణ
✹సూపరింటెండెంట్ కి వినతి పత్రం అందజేసిన కాంట్రాక్ట్ ఉద్యోగులు

**పరకాల నేటిధాత్రి** కాంట్రాక్ట్ ఉద్యోగులందరిని పర్మినెంట్ చేయాలని ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులందరూ బుధవారం ప్రభుత్వ ఆసుపత్రిలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు.అనంతరం సూపరింటెండెంట్ డాక్టర్ గౌతమ్ చౌహన్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా రేడియో గ్రాఫర్ రాచమల్ల కృష్ణ మాట్లాడుతూ ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగస్తులందరినీ పర్మినెంట్ చేయాలని అవుట్సోర్సింగ్ ఉద్యోగస్తులకు కనీస వేతనం 26000 తక్షణమే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గతంలో ప్రభుత్వం ఔట్సోర్సింగ్,కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దుచేసి ప్రభుత్వమే ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి జీతాలు చెల్లిస్తామని చెప్పి ఇప్పుడు ఆ హామీపై ప్రభుత్వం ఏమీ స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.వెంటనే ఔట్సోర్సింగ్ ఏజెన్సీలను తొలగించి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి నేరుగా ప్రభుత్వమే జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఔట్సోర్సింగ్ ఏజెన్సీల ద్వారా 5 నెలలకు ఒకసారి జీతాలు పడుతున్నాయని పూట గడవటమే గండం గా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.5 నెలలకు ఒక నెల జీతం మాత్రమే వేస్తూ మిగితా నెలల జీతం ఆపుతున్నారని కొన్ని ఆసుపత్రులలో పీఎఫ్ లు కూడా సరిగా వేయడం లేదన్నారు.కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ సిబ్బందికి ఇప్పటివరకు పిఎఫ్ నంబర్ లు కూడా ఇవ్వకుండా కాంట్రాక్టర్ ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు.ఈ కార్యక్రమంలో విష్ణుమూర్తి, సునంద,విజయలక్ష్మి, కరుణాకర్,రమేష్,నాగమణి, పద్మ, కవిత,సంధ్యారాణి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## శుభకార్యాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి** భూపాలపల్లి జిల్లామొగుళ్ళపల్లి మండల వాస్తవ్యులు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బండారి రామస్వామి విజయ గార్ల కుమారుడు చిఎవినయ్ –చిఎలఎఎసౌ శ్రీజ గార్ల వివాహ వేడుకల్లో పాల్గొన్ని వధూ వరులను ఆశీర్వధించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి సి ఎస్ ఐ సెయింట్ థామస్ చర్చ్ ఫాదర్స్ అనంతరం మొగుళ్ళపల్లి మండలం, పర్లపల్లి గ్రామ వాస్తవ్యులు కాల్వ రాములు –రజిత గార్ల కుమార్తె అక్షిత నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారి వెంట ప్రజా ప్రతినిధులుమండలకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేటలో భారీఎత్తున కార్మిక సంఘాల ర్యాలీ





✹నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి
✹కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలి
✹అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం చేయాలి

**నర్సంపేట, నేటిధాత్రి:** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా నర్సంపేట పట్టణంలో ఆల్ ట్రేడ్ యూనియన్, సిఐటియు, బిఆర్టియు ఎఐటియుసి, ఏఐఎఫ్టియున్యూ, ఐఎఫ్టియు, టియుసిఐ సంఘాల ఆధ్వర్యంలో వరంగల్ రోడ్డు కూడలి నుండి జయలక్ష్మి సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్ అధ్యక్షతన సభ జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎఫ్టీయూ న్యూ రాష్ట్ర అధ్యక్షుడు మోడం మల్లేశం, బిఆర్టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఇసంపెల్లి బాబు, ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ కార్యదర్శి గుంపెల్లి మునీశ్వర్,సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పంజాల రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్నో త్యాగాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను కార్పొరేట్ శక్తులకు బడా పెట్టుబడిదారులకు ఉపయోగపడే విధంగా కార్మిక చట్టాల సవరణ చేయడం సరికాదన్నారు.రోజుకు ఎనిమిది గంటల పని విధానానికి స్వస్తి పలికి 10 గంటలు పని చేయాలని చెప్పడం కార్మిక వర్గాన్ని శ్రమదోపిడికి గురి చేయడమని ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని రైతులపై బలవంతంగా రుద్దుతున్న నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.సమ్మెకు మద్దతుగా సిపిఎం, సిపిఐ పార్టీలు మద్దతు తెలిపి ప్రదర్శనలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్ ,ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు లలిత, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు గడ్డం సమ్మయ్య, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు హనుమకొండ శ్రీధర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి బాలకృష్ణ,సిఐటియు పట్టణ కార్యదర్శి రాజు, మున్సిపల్ యూనియన్ యశోద,ఆశా యూనియన్ సుజాత, ఏఎఫ్టీయు నాయకులు జనార్ధన్ రవేష్,ఏఐటీయూసీ నాయకులు గోవర్ధన చారి, ఎడ్ల నాగులు, కొత్తగట్టు నరసింహం, కిషోర్, కనకమల్లు, సిపిఐ కార్యవర్గ సభ్యుడు అక్క పెల్లి రమేష్, ఐ ఎఫ్ టి యు నాయకులు సుమన్ మొగిలి బాలు కృష్ణ మల్లయ్య స్వరూప పివైఎల్ జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి,టియుసిఐ జిల్లా కార్యదర్శి అడ్డురి రాజు,జిల్లా నాయకులు కట్టన్న తదితరులు పాల్గొన్నారు.

## 11 కేవీ తెగిపడి గొర్రెల దొడ్డి దగ్ధం

▶▶18గొర్రెలు మృతి 20 గొర్రెలు అస్వస్థత
▶▶కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న లక్ష్మి కుటుంబ సభ్యులు





**నెక్కొండ, నేటిధాత్రి:**
మండలంలోని పెద్ద కోర్పోల్ గ్రామంలో బుధవారం తెల్లవారుజామున తీవ్ర విషాదం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే పెద్ద కొర్పోల్ గ్రామంలోని 11 కె.వి విద్యుత్ వైర్ ఇన్సులేటర్ ఫెయిల్ కావడంతో నూకల లక్ష్మి గొర్రెల షెడ్డు పై పడడంతో షార్ట్ సర్క్యూట్ తో 18 గొర్రెలు మృతి చెందగా 20 గొర్రెలు అస్తవ్యస్తతకు గురైనట్లు గొర్రెల యజమాని నూకల లక్ష్మి తెలిపారు. ఈ ప్రమాదం విద్యుత్ శాఖ వారి నిర్లక్ష్యం ద్వారానే సంభవించినట్లు పలువురు గ్రామస్తులు తెలిపారు. విద్యుత్ శాఖకు సంబంధించిన అధికారులకు పలుమార్లు లెవెన్ కె.వి లైన్ తొలగించాలని కోరిన ఎలాంటి ప్రయోజనం లేకపోవడంతో ఈ ప్రమాదం సంభవించిందని లక్ష్మి కుటుంబ సభ్యులు బోరును విలపించారు. చనిపోయిన గొర్రెల విలువ సుమారు నాలుగు లక్షల వరకు ఉంటుందని తమను ప్రభుత్వం ఆదుకోవాలని లక్ష్మి అన్నారు.

## టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ గా పోషిని రవీందర్ నియామకం




**హన్మకొండ/వరంగల్, నేటిధాత్రి**
టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ గా పోషిని రవీందర్ ను నియమిస్తూ టిపిసిసి రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ గా నియమించిన పొన్నం అశోక్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలిపా రు, ఈ పదవి రావడానికి సహకరించిన కాంగ్రెస్ లీగల్ సెల్ మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ మరియు కాంగ్రెస్ లీగల్ సెల్ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.రవీందర్ నియామకం పై పలువురు సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు శుభాకాంక్షలు తెలిపారు.



## నిరంతరం పేదల పక్షాన నిలబడే మహానేత రేవూరి ప్రకాష్ రెడ్డి



✹కొయ్యడ శ్రీనివాస్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

**పరకాల, నేటిధాత్రి**
పట్టణ కేంద్రంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు మొట్టమొదటి బిల్ రావడం జరిగిందని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పేదల పక్షాన నిలబడే మహానేత అని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పక్షాన ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిర మహిళలను నిరుపేదలకు చేరే విధంగా వారందరూ పూర్తిగా కట్టుకోవాలని ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్ష చేసుకుంటూ నిరంతరం లబ్ధిదారుల నిర్మాణంలో కార్యకర్తలను భాగస్వామ్యం చేసుకుంటూ ఇల్లు నిర్మించే విధంగా ఇలాంటి లోటుపాట్లు రాకుండా చర్యలు తీసుకుంటున్నారని అన్నారు.గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం కెసిఆర్ పాలనలో నిరుపేద ప్రజలను కులగొట్టుకోమని చెప్పి ఎడారిలో ఉంచి వాళ్లను రోడ్డున పాలు చేసిన కేసీఆర్ ప్రభుత్వం కానీ నాటి ఇందిరమైనులైన నేటి ఇందిరమ్మ ఇళ్లయిన అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అనేది పేదలందరూ కూడా కాంగ్రెస్ ప్రభుత్వం తోటే న్యాయం జరుగుతుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు.ఈ యొక్క ఇందిరమ్మ లబ్ధిదారులకు మొదటి బేస్మెంట్ బిల్లు 21,3,14 వార్డులలో బండారి లక్ష్మి, గడ్డం శైలజ,జోరు విజయలలిత,ఎండి అక్బరుద్దీన్,అలీ లకు మొదటి బిల్లు లక్ష రూపాయలు రావడం జరిగిందన్నారు. ఈరోజున వారంతా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని ఇది కేవలం పేదవాడి ఇంటి కల నెరవేర్చడం అది కాంగ్రెస్ పార్టీ తోటే సాధ్యం ఇది రేవూరి ప్రకాష్ రెడ్డి కృషి అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యులు ఎర్రబెల్లి భాస్కర్, బండి సదానందం గౌడ్,సుధమల్ల రమేష్,మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# రాజధాని అమరావతి నిర్మాణ స్ఫూర్తితో తుడా ను అభివృద్ధి చేస్తున్నాము

- తుడా పరిధిలో ప్రతి గ్రామానికి రోడ్లు, త్రాగునీరు, డ్రైన్స్ అందిస్తాం.
- గత పాలకులు తుడాను భ్రష్టుపట్టించారు.
- లేవుట్స్ అనుమతులు సరళతరం చేస్తున్నాము.
- అక్రమ లేవుట్ లు, అనుమతులు లేని భవన నిర్మాణాలు పంచాయితీ కార్యదర్శులు గుర్తించాలి.
- సమాజ అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులది కీలకపాత్ర..
- తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి.





**తిరుపతి (నేటిధాత్రి):** రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి లోకేష్ బాబులు అహర్నిశలు శ్రమిస్తున్నారని వారి శ్రమలో భాగం పంచుకోవాలన్న సంకల్పంతో తాను తుడా చైర్మన్ గా బాధ్యతలు చేపట్టి తుడా పరిధిలో ప్రజలకు కావలసిన మౌలిక వసతుల కల్పనకు తన వంతు కృషి చేస్తూ రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతున్నానని తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి అన్నారు. తుడా చైర్మన్ గా డాలర్స్ దివాకర్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత తుడా పరిధిలో లేవుట్ అప్రూవల్, భవన నిర్మాణాల అనుమతులు, అమలు తదితర అంశాల పై గతంలో ఎన్నడు లేని విధంగా రాష్ట్ర చరిత్రలో మొదటిసారి 4 మున్సిపాలిటీలు,9 నియోజకవర్గాలు,39 మండలాల ఎంపిడిఓ లు, 1100 పైగా గ్రామపంచాయతీల కార్యదర్సులకు అవగాహన సదస్సు బుధవారం తిరుపతిలోని కచ్చపి ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమానికి తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, తుడా వైస్ చైర్మన్ జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారుజిల్లా ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువంశి, డివిజనల్ పంచాయతీ ఆఫీసర్ సురేష్ నాయుడు, తుడా సెక్రటరీ శ్రీకాంత్, తదితరులు హాజరయ్యారుఈ సందర్భంగా తుడా సిటీ ప్లానింగ్ ఆఫీసర్ దేవీ కుమారి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పంచాయతీ పరిధిలో కార్యదర్శులు అక్రమ లేఅవుట్లు ఎలా గుర్తించాలి, ఎలా అనుమతులు ఇవ్వాలి. భవన నిర్మాణాల అనుమతులు తదితర అంశాలను కులం కుశంగా వివరించారు. అదేవిధంగా పంచాయితీ కార్యదర్సుల అనుమానలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా తుడా ఛైర్మెన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిరుపతి నగరానికి శ్రీవారి దర్శనర్థం ప్రతిరోజూ లక్షలాదిమంది ప్రజలు వస్తున్నారని వారు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా ప్రశాంతంగా దైవదర్శనం చేసుకొని సంతోషంగా తిరిగి వెళ్ళేవిధంగా అన్ని సౌకర్యాలు తుడా కల్పిస్తుందని స్పష్టం చేశారు. సి ఆర్ డి ఏ, పరిధిలో రాజధాని అమరావతి నిర్మాణం సరవెగంగా జరుగుతోంది దానిని స్ఫూర్తిగా తీసుకోని తుడా పరిధిలో అభివృద్ధి చేస్తున్నామన్నారు.రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్, కట్టపడుతున్నారని వారి కష్టంలో భాగం కావాలన్న సంకల్పంతో తుడా అభివృద్ధికి కష్టపడుతున్నామన్నారు. గత పాలకులు తుడాను భ్రష్టుపట్టించారాని మండిపడ్డారు. తాను తుడా ఛైర్మెన్ అయ్యాక తుడా ను గాడిలో పెడుతున్నామని పేర్కొన్నారు. తుడా పరిధిలోని అన్ని గ్రామపంచాయతీలలో ప్రజలకు అవసరమైన త్రాగునీరు,రోడ్లు, డ్రైన్లు, కరెంటు సౌకర్యం ఏర్పాటు చేయడానికి తుడా కృషి చేస్తుందని చెప్పారు. అక్రమ లేవుట్స్ వలన క్రైమ్ రేటు పెరుగుతోందనిప్రజలు అక్రమ లేఔట్స్ లో స్థలాలు కొని ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయితీ కార్యదర్శులు లేవుట్,భవన నిర్మాణాల అనుమతులు వాటి అమలు, తుడా నియమ నిబంధనలు తెలుసుకొని తుడా అభివృద్ధికి కృషి చేయాలనీ కోరారు. గ్రామపంచాయతీలు, మండలాలు,జిల్లాల అభివృద్ధిలో గ్రామపంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకమైనదని వారి హోదాకు ఎలాంటి భంగం కలగకుండా చూసుకుంటామన్నారు. తుడా వైస్ చైర్మన్ శుభం బన్సల్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకమైనదని ప్రభుత్వ జీవోలను క్షుణ్ణంగా తెలుసుకుని వాటిని అమలు చేయాలని కోరారు. తుడా కు అదే విధంగా పంచాయతీ కార్యదర్శుల మధ్య ఉన్న కమ్యూనికేషన్ గ్యాప్ ను పూరిస్తామని చెప్పారు. తుడా భివృద్ధికి పంచాయతీ కార్యదర్శులు కృషి చేయాలని కోరారు.

# ఘనంగా మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు



**కొత్తగూడ, నేటిధాత్రి: మహబూబాబాద్ జిల్లా** కొత్తగూడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మన ప్రియతమ నాయకురాలు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మన్యంపులి అడవి తల్లి ముద్దుబిడ్డ ఆదివాసుల ఆడబిడ్డ మన అందరి అక్క సీతక్క.. జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భారీ కేకులు కట్ చేసి సీతక్క కు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య మాట్లాడుతూ... మన అక్క ఆనాడు ఉద్యమంలో ఉన్న ...నిన్న ప్రతిపక్షంలో ఉన్న.. నేడు అధికారంలో ఉన్న.. బడుగు బలహీన అణగారిన వర్గాల ప్రజలకు సంక్షేమ కోసమే పరితపించి పనిచేస్తున్న నాయకురాలు .. కరోనా మహమ్మారి వైరస్ ప్రపంచ దేశాల్లో ప్రాణాలు తీస్తుంటే ఒక ములుగు నియోజకవర్గంలో ఆనాటి ఎమ్మెల్యే సీతక్క ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ప్రజలకు నిత్యవసర వస్తువుల సరుకులు మెడిసిన్ కిట్ల పంపిణీ చేశారు... ప్రజలకు ధైర్యంగా ఉండమని భరోసా ఇచ్చారు అక్క అని పిలిస్తే చాలు ఆప్యాయంగా మాట్లాడుతుంది అందరూ ఉంటుంది భగవంతుని అనుగ్రహం తో ..నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని వారి సేవలు ప్రజలకు ఆశీసులతో ఉండాలని మనసారా.. కోరుకుంటూ... సమ్మక్క సారక్క మన అక్క సీతక్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి. సుంకరబోయిన మొగిలి కొత్తగూడ బ్లాక్ అధ్యక్షులు .లావణ్య వెంకన్న జిల్లా నాయకులు. బానోత్ విజయ రూప్సింగ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి. బిట్ల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి. పులుసం పుష్పలత శ్రీనివాస్ మాజీ జెడ్పిటిసి. కాడబోయిన జంపయ్య మాజీ వైస్ఎంపీపీ. ఇర్ప రాజేశ్వర్ కాంగ్రెస్ పార్టీ మండలఅధికార ప్రతినిధి . బొల్లు రమేష్ సర్పంచ్ మార్కెట్కమిటీ డైరెక్టర్. పాలడి సాయికె సురేష్ ఎక్స్ ఎంపిటిసి కొత్తగూడ. బుర్క పుష్పలత నరేందర్ ఎక్స్ ఎంపిటిసి కొత్తగూడ 2. వెలుదండి వేణు కొత్తగూడ టౌన్ ఉ పాధ్యక్షులు.బోడ ఈరయ్య నాయక్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు.బోయినేని ప్రశాంత్ రెడ్డి యూత్ మండల అధ్యక్షులు.నోముల ప్రశాంత్ యాదవ్ జిల్లా యూత్ నాయకులు.వల్లపు రంజిత్ జిల్లా ఓబీసీ నాయకులు.కాయితోజు ఉపేంద్ర చారి బ్లాక్ ప్రధాన కార్యదర్శి. బొప్పని కుమార్, అనిల్ సాయి, బీరెల్లి సతీష్, మెకానిక్ కృష్ణ సారంగపాణి , వెంకన్న దేవర శ్యాంసుందర్, సిరిగిరి సురేష్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు ముసలమ్మ తల్లి ఆలయం లో ప్రత్యేక పూజలు మంత్రి సీతక్క జన్మదిన వేడుకలను శ్రీ గుంజేడు ముసలమ్మ తల్లి ఆలయం లో సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ సిరిగిరి సురేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమం లో మండల నాయకులు బుర్కా నరేందర్, సిరబోయిన కళ్యాణ్,కాను మల్లేష్,యువకులు తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా ఐకెపి ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు



**చిట్యాల, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని చల్లగరిగే గ్రామపంచాయతీ ఆవరణలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐకెపిసిసి రమణాదేవి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి సంబరాలలో భాగంగా బుధవారం రోజున చల్లగరిగ గ్రామంలోని సింధు మహిళా సంఘంలోని మొదటి లీడర్ అయిన సంత పూరి భాగ్యను ఆదర్శ మహిళగా ఎంపిక చేసి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో భాగంగా బుధ వారం రోజున ఘనంగా సన్మానం చేయడం జరిగిందని అన్నారు ,ఈమె మహిళా సంఘం ద్వారా తీసుకున్న రుణాల ద్వారా అభివృద్ధి చెంది గ్రామంలోని మహిళలందరికీ అందరికీ ఆదర్శంగా నిలిచిందని అన్నారు, ఈమెను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్క మహిళ అభివృద్ధి చెందాలని అన్నారు, అలాగే 60 సంవత్సరాలు నిండిన మహిళలను, సంఘంలో చేర్పించాలని అలాగే 15 నుండి 18 సంవత్సరాల లోపు అమ్మాయిలను కుడా సంఘాలోకి ఆహ్వానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఐకెపిసిసి రమణాదేవి , గ్రామైక్య సంఘం ప్రతినిధులు మరియు వివో ఏ తడక శ్వేత మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**చిట్యాల, నేటిధాత్రి:**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 77వ ఆవిర్భవ దినోత్సవం జాతీయ విద్యార్థి దినోత్సవం సందర్భంగా చిట్యాల మండల కేంద్రంలో చిట్యాల పట్టణ అధ్యక్షుడు బుర్ర అభిజ్ఞ గౌడ్ ఆధ్వర్యంలో ఎబివిపి జెండా ఎగరవేయడం జరిగింది అనంతరం అభిజ్ఞ మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అని 1949లో నలుగురి విద్యార్థులతో ప్రారంభమైన ఏబీవీపీ ఈరోజు అన్ని యూనివర్సిటీలలో కళాశాలలో అత్యధికంగా సభ్యత్వం ఉన్నటువంటి ఏకైక విద్యార్థి సంఘం ఏబీవీ పని దేశం ధర్మం కోసం పనిచేసే విద్యార్థి సంఘం జాతీయ భావాలు కలిగినటువంటి విద్యార్థి సంఘం ఎబివిపి అని వారు అన్నారు..

# సమ్మెలో పాల్గొన్న సింగరేణి కార్మిక వర్గానికి విప్లవ జేజేలు



**భూపాలపల్లి నేటిధాత్రి**
భూపాలపల్లి పట్టణంలోని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశాన్ని ఉద్దేశించి తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ సర్కార్ తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోట్స్ కు వ్యతిరేకంగా దేశవ్యాప్త సమ్మెలో సింగరేణి కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొన్నారనీ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం బడా పెట్టుబడిదారి వర్గమైన కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను దోచుకునేందుకు వీలుగా ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటుపరం చేస్తూనే దేశంలో అమలవుతున్నటువంటి 44 కార్మిక చట్టాలను 29 కార్మిక చట్టాలుగా మార్చి 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోట్స్ గా తీసుకొచ్చి ఈ నాలుగు లేబర్ కోడ్స్ లో పని భద్రత లేకపోవడం ట్రేడ్ యూనియన్లు పెట్టుకునేటువంటి స్వేచ్ఛ లేకపోవడం వారానికి 70 గంటల పని విధానం తీసుకురావడం కార్మికుల కోరికలు డిమాండ్లు లేబర్ డిపార్ట్మెంట్ ద్వారా ద్వైపాక్షిక ఒప్పందాల ద్వారా అమలుపరచుకునే విధానానికి స్వస్తి పలికి నాలుగు లేబర్ కోడ్స్ కు కేంద్ర ప్రభుత్వం బడా పెట్టుబడిదారి వర్గానికి పూర్తి స్వేచ్ఛనిచ్చి కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా చేసే విధానానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా అన్ని పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మిక వర్గం మోడీ ఓ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈ సమ్మెను చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు దాసరి జనార్ధన్ నామల శ్రీనివాస్ కాసర్ల ప్రసాద్ రెడ్డి రాళ్ల బండి బాబు జయశంకర్ 'ఎండి సాజిద్ కే మధుకర్ యుగేందర్ తదితరులు పాల్గొన్నారు

# కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన



**భూపాలపల్లి, నేటిధాత్రి** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో సిఐటియు బందు సాయిలు ఏఐటియుసి కొరిమి రాజ్ కుమార్ టిబిజికెఎస్ సమ్మయ్య, ఐఎన్టియుసి మధుకర్ రెడ్డి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రోజున ఒక బిఎంఎస్ తప్ప అన్ని రకాల కార్మిక సంఘాలు ఈ సమ్మెలో పాల్గొనడం ఆనందించదగ్గ విషయమని, ఈ సమ్మె కార్యక్రమంలో అన్ని రంగాల కార్మికులు పాల్గొన్నారని,సార్వత్రిక సమ్మె కార్మిక సంఘం అని చెప్పుకునే బి ఎం ఎస్ కార్మిక సమ్మెలో పాల్గొనకుండా ఇది రాజకీయ సమ్మె అంటూ కుంటి సాకులు చెప్పడం కార్మికులకు ద్రోహం చేయడమేనని పనిగంటలు 8 నుండి 10 గంటలకు అవసరమైతే 12 గంటలకు పెంచుకోవచ్చని కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడులలో, రాష్ట్ర ప్రభుత్వం జీవో 282 ద్వారా చెబితే వారానికి 48గంటలు దాటదని బిఎంఎస్ చెప్పడం వారి దివాలా కోరుతనానికి నిదర్శనం.. వారానికి 48 గంటలు దాటితే ఓవర్ టైం పేమెంట్ వస్తుందని చెప్పారే తప్ప వారానికి 48 గంటలు మాత్రమే పనిచేయాలని కానీ, వారానికి మూడు రోజులు సెలవులు ఇస్తారని కానీ లేబర్ కోడ్ లలో ఎక్కడా చెప్పలేదని సత్యం కండ్లున్న ఈ కబోధులకు కనబడటం లేదా అని సిఐటియు ప్రశ్నిస్తుంది.. రోజుకు 10 నుండి 12 గంటలు పని చేయాలని 6 గంటల తర్వాతే బ్రేక్ ఉంటుందని ప్రభుత్వం రాతపూర్వకంగానే చెబుతుంటే కార్మికుల తరఫున మాట్లాడాల్సిన ఈ దివాలాకోరులు ప్రభుత్వానికి, కార్పొరేట్లకు మద్దతు పలకడం కార్మికుల పట్ల వీరికున్న చిత్తశుద్ధిని తెలియజేస్తుంది.. ఫ్లోర్ లెవెల్ మినిమం వేజ్ రోజుకు రూ. 178/-(నెలకు 4628/-) ఉంటే చాలని చెప్పిన మోడీ ప్రభుత్వం వీరికి ఆదర్శమట%ొ%వేతనాల కోడ్ కు సామాజిక భద్రత కొడుకు తేడా తెలవని ఈ తేడా గాళ్ళకు వేతనాలకోడు రూల్స్ లో కనీస వేతనాల నిర్ణయంలో డాక్టర్ ఆక్రాయిడ్ ఫార్ములాను కానీ, సుప్రీంకోర్టు రాప్తా కోస్ %ఁ% బ్రెట్ కేసులో ఇచ్చిన తీర్పును గాని పరిగణలోకి తీసుకోకపోగా ఫ్లోర్ లెవెల్ కనీస వేతనం గురించి చెప్పి ఎన్ని సంవత్సరాలకు ఒకసారి వేతనాలు పెరగాలని పేర్కొనకపోవడం కార్మికులను మోసం చేయడమే%ొ%ఇటువంటి కోడ్ ను బిఎంఎస్ సమర్థించడం సిగ్గుచేటు.. వాస్తవాన్ని కప్పిపుచ్చి ఐదు సంవత్సరాలకోసారి కేంద్ర ప్రభుత్వమే కనీసం పెంచుతుందని బిఎంఎస్ వారు చెప్పడం వారి దివాలా కోరుతనానికి నిదర్శనం..సామాజిక భద్రత కోడ్ బాగుందని చెప్పే వీరికి ఈ కోడ్ లో 12 శాతంగా ఉన్న పీఎఫ్ ను 10 శాతానికి తగ్గిస్తామని సెక్షన్ 16(1)ప్రకారం ఈ 10 శాతం కూడా తగ్గించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఇచ్చింది కనబడలేదా? సెక్షన్ 15(1)(%వ%) ప్రకారం ఈపీఎఫ్, ఈపీఎస్, ఈ డి ఎల్ ఐ లను తనకు అవసరమైన విధంగా మార్చేందుకు, ఈఎస్ఐ కాంట్రిబ్యూషన్ రేటును నిర్ణయించేందుకు కేంద్ర ప్రభుత్వానికే అధికారం కట్టబెట్టిన విషయం వీరు చదవలేదా? అని సిఐటియు ప్రశ్నిస్తున్నది%ొ% దీంతో ఈపీఎఫ్ ట్రస్ట్ బోర్డును, ఈఎస్ఐ గవర్నింగ్ బాడీని నామమాత్రం చేస్తున్న విషయం వీరికి అర్థం కాలేదా? గిగ్ వర్కర్స్ కు, కొంతమంది అసంఘటితరంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పిస్తున్నట్లు ఫోజు పెట్టి మొత్తం కార్మికుల సామాజిక భద్రతని నాశనం చేసే ప్రభుత్వ విధానం వీరికి నచ్చడం వీరి దివాలా కోరుతనానికి నిదర్శనం.. ఈ కోడ్ ల వల్ల యాజమాన్యాలు పర్మనెంట్ ప్లేస్ లలో ఫిక్స్ టర్మ్ కార్మికులను పెట్టుకొని యదేచ్ఛగా దోపిడీ చేసుకోవడానికి వీలు కల్పిస్తున్నారు.. 300 మంది లోపు కార్మికులు ఉన్న కంపెనీలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండానే కార్మికులను తొలగించడానికి, లే ఆఫ్, మూసివేతలకు యాజమాన్యాలకు లైసెన్స్ ఇచ్చింది పారిశ్రామిక సంబంధాల కోడ్. అంతేకాక మెడికల్ కారణాలతో కార్మికుని తొలగిస్తే అది రిట్రెంచ్మెంట్ క్రిందికి రాదని సెక్షన్ 2 (3)లో పేర్కొన్నారు. మెడికల్ అన్ ఫిట్ సర్టిఫికెట్ తో సంబంధం లేకుండానే చిన్న చిన్న ఆరోగ్య సమస్యలతో కార్మికులను తొలగించే అవకాశం యాజమాన్యాలకు ఇస్తే అది బిఎంఎస్ కు నచ్చుతుంది ఈ కోడ్ యూనియన్ల ఏర్పాటును, రిజిస్ట్రేషన్ ను, రిజిస్ట్రేషన్ కొనసాగింపును కఠిన తరం చేస్తుంది. ఇంతటి ప్రమాదకరమైన అంశాలు పొందుపరిచిన ఈ కోడ్ లకు వ్యతిరేకంగా కార్మికులు సమ్మెకు పిలుపునిస్తే అది బి ఎం ఎస్ వారికి రాజకీయ సమ్మెగా కనబడుతుంది అంటే వీరిని ఏమనాలో కార్మికులే నిర్ణయించాలి%ొ%బిజెపికి అంటగాగే బిఎంఎస్ వారి నుండి ఇంతకంటే ఏమి కొత్తది ఆశించగలం.. అందుకే కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కార్మికుల కనీస వేతనం రూ. 26,000 కు పెంచాలని, ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటు చేయొద్దని తదితర ప్రజోపయోగ డిమాండ్లపై జూలై 9న కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చిన సమ్మెలో కార్మికులంతా పాల్గొని సమ్మెను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు రమేష్ కంప్యూటర్ రాజయ్య రామచంద్రయ్య సోతుకు ప్రవీణ్ సతీష్ ఆకుదారి రమేష్, నాయకులు వెలిశెట్టి రాజయ్య రవికుమార్, రాజేందర్, శేఖర్, మహేందర్

# ప్రజారోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**భూపాలపల్లి, నేటిధాత్రి**
ప్రజారోగ్యంపై సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ ఉందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం భూపాలపల్లి నియోజకవర్గం భూపాలపల్లి మండలం ఆజంనగర్ గ్రామంలో ఎమ్మెల్యే పర్యటించారు. గ్రామంలో జాతీయ ఆరోగ్య మిషన్ నిధులు రూ. 16 లక్షలతో నూతనంగా నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్ర భవనాన్ని ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఆర్టికల్ - 275(%×%) నిధులు రూ. 14 లక్షలతో ప్రైమరీ హెల్త్ సెంటర్లో నూతనంగా నిర్మించిన బర్త్ వెయిటింగ్ గదిని కూడా ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే జి ఎస్ ఆర్ మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి సీఎం గా బాధ్యతలు చేపట్టిన తరువాత మునుపెన్నడూ లేనివిధంగా ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. అదేవిధంగా, ఆసుపత్రులకు నిధుల కేటాయింపులు, నియామకాలపై దృష్టి సారిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం ఆసుపత్రిలో రికార్డులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఆసుపత్రిలో అన్ని వివరాలను సక్రమంగా రికార్డులో రోజు వారిగా నమోదు చేయాలని డాక్టర్లకు, సిబ్బందికి సూచించారు.పంబాపూర్ భీమ్ ఘనపూర్ చెరువు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే. జి ఎస్ ఆర్ భూపాలపల్లి మండలం పంబాపూర్ గ్రామంలోని భీమ్ ఘనపూర్ చెరువు నీటిని దిగువన ఉన్న పంట పొలాలకు నీటిపారుదల శాఖ ఈఈ ప్రసాద్ ఇతర అధికారులు, కాంగ్రెస్ నేతలతో కలిసి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై విడుదల చేశారు. ముందుగా అక్కడ తూము వద్ద ఎమ్మెల్యే టెంకాయ కొట్టి, చెరువులోకి పూలు చల్లారు. అనంతరం తూము గేట్ వాల్వ్ ను తిప్పి కిందికి నీటిని వదిలారు. అనంతరం పలువురు ఎమ్మెల్యేకు శాలువాలు కప్పి సన్మానం చేశారు.యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కొత్తూరి ప్రవీణ్ కు బర్త్ డే విషెస్ తెలిపిన ఎమ్మెల్యే.ఆజంనగర్ గ్రామ యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కొత్తూరి ప్రవీణ్ జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో ప్రవీణ్ ఇంటి వద్ద ఎమ్మెల్యే శాలువా కప్పి, కేకు కోసి విషెస్ తెలిపారు. ప్రవీణ్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సుంకర రామచంద్రయ్య చల్లూరు మధు బుర్ర కొమురయ్య తాటి వెంకన్న అంబాల శీను తోట రంజిత్ దుర్గం అశోక్ తదితరులు పాల్గొన్నారు

# దివాంగులకు మోటార్ సైకిళ్లను పంపిణీ చేసిన మంత్రి సీతక్క

**ములుగు జిల్లా , నేటిధాత్రి**
బుదవారం కలెక్టరేట్ కార్యాలయ ఆవరణంలో జిల్లా సంక్షేమ శాఖ, మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా లోని అర్హులైన దివ్యాంగులు రెండు మోటారు వెహికల్స్ ను గ్రామం. కోడిసెలకుంట






లోని బనోతు యాకూబ్, గ్రామం నర్సాపూర్ గుర్రం శ్రీహరి లకు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ లతో కలసి పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి టి.రవి, సి.డి.పి.ఓ. శిరీష, ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని తహసిల్దార్ కు వినతి పత్రం అందజేత



**చిట్యాల, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో బుధవారం రోజున బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 20 వేలకు పైగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో దాదాపు 22 లక్షల మంది పైగా విద్యార్థులు చదువుకుంటున్నారు. వీరులో 90% విద్యార్థులు తాము చదువుకుంటున్న పాఠశాలకు దూరంగా నివాసం ఉంటున్నవారు. కాబట్టి ప్రతి ప్రభుత్వ ప్రాథమిక మరియు ప్రతి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ప్రతి 30 మంది విద్యార్థులకు ఒక బస్సు చొప్పున ఏర్పాటు చేసి విద్యార్థులను స్కూల్స్ కు తీసుకెళ్లాలి. దీని ద్వారా వారి సమయం, శక్తి వృధా కాకుండా ఉంటుంది. చదువుపై మరింత శ్రద్ధ పెడతారు. ప్రభుత్వం ఆశించిన ఫలితాలు వస్తాయి.కొంత మేరకు సెమీ రెసిడెన్షియల్ స్కూల్ గా ఏర్పాటు చేసుకునే అవకాశం కలుగుతుంది.. తప్పకుండా ఈ డిమాండ్ ను నెరవేర్చాలని మీ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్ లకు బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ తరఫున డిమాండ్ చేస్తున్నాము. లేనియెడల ధర్నాలు రాస్తారోకాలు చేస్తామని అన్నారు ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన విధంగానే విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని అన్నారు, కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ చిట్యాల మండల సభ్యులు శీలపాక నాగరాజ్, పుల్ల అశోక్, నేరెళ్ల రమేష్, మట్టే వాడ కుమార్ సాదా రాకేష్ ముదిరాజ్, క్యాతం నాగరాజ్ పద్మశాలి తదితరులు పాల్గొన్నారు.

# 4 లేబర్ కోడ్ లు అంటేనే
# కార్మికవర్గానికి బానిస ఉరికంబాలు

- లేబర్ కోడ్ లను రద్దు చేయాలని నినాదాలతో హోరెత్తిన నిరసనలు
- బిజెపి మోడీ ప్రభుత్వానికి మీమేమి తక్కువ కాదని పనిగంటలు పెంచిన కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం.
- బడా పెట్టుబడిదారులకు కార్మిక వర్గాన్ని బానిసలను చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దొందు దొందే.
- దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేసిన కార్మిక వర్గం
- సిఐటియు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, మానవహారం.
- దూలం శ్రీనివాస్ సిఐటియు రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు.





**మందమర్రి నేటిధాత్రి**

కార్మిక వర్గాన్ని బడా పెట్టుబడిదారులకు, కార్పొరేటర్లకు కట్టు బానిసలు చేయడానికి బిజెపి మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా జరిగిన దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మంచిర్యాల జిల్లా మందమర్రిలో అన్ని విభాగాలకు చెందిన కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీసు ముందు నుండి బస్టాండ్ సెంటర్ వరకు భారీ ర్యాలీని నిర్వహించి, బస్టాండ్ సెంటర్లో మానవహారంగా లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా, పని గంటలు పెంచుతు రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 282 ను రద్దు చేయాలని పెద్ద ఎత్తున నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా నాయకులు దూలం శ్రీనివాస్ సిఐటియు రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు, కాసర్ల రాజలింగు తెలంగాణ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ... దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం మొదటి నుండే కార్మిక వర్గంపై అనేక విధాల కర్కషత్వాన్ని పరిదర్శిస్తూ చివరకు విదేశీ, స్వదేశీ బడ పెట్టుబడిదారులకు కట్టు బానిసలుగా, పనిచేసే యంత్రాలుగా అప్పజెప్పడానికే ఈ నాలుగు లేబర్ కోడ్ లను తీసుకురావడం జరిగింది. లేబర్ కోడ్ ల అమలు కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తూ బడా పెట్టుబడిదారుల ఖజానా నింపాలని మోడీ ప్రభుత్వం ఉవ్విళ్లు ఊరుతుంది. బిజెపి మోడీ ప్రభుత్వానికి మేమేం తీసిపోమన్నే విధంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈనెల 5వ తేదీన 10 నుంచి 12 గంటల పని గంటలు పెంచుతూ 282 జీవోను విడుదల చేసింది. కాంగ్రెస్,బిజెపి ప్రభుత్వాల జెండాలు వేరు కావచ్చు, కానీ వారి ఎజెండా మాత్రం ఒక్కటే అనేది ఆచరణలో నిరూపించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను మార్చుకోకుంటే, 4 లేబర్ కోడ్ లను రద్దు చేయకుంటే రైతాంగ పోరాట స్ఫూర్తితో పోరాటాలను తీవ్ర స్థాయిలోకి తీసుకుపోతామని హెచ్చరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ & వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు వి. నిర్మల, సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం సిఐటియు డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు గందం రవి, రమేష్, మందమర్రి మున్సిపల్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు యం. నర్సయ్య, జి. ఐలయ్య, మున్సిపల్ నాయకులు సంగి పోషం, ప్రసాద్, లింగంపల్లి రవి, పోసు, లత, రజిత, ఎస్సీ కేవిఎస్ సిఐటియు నాయకులు తిరుపతి, రాయమల్లు, కళ, లక్ష్మి, పద్మ, రాజేశ్వరి, రవీందర్, వెంకటేష్, తిరుపతి, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.



## సమాజ సేవలో స్వచ్ఛంద సేవా సంస్థల పాత్ర కీలకం

- పేదల అభ్యున్నతి కోసం కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది..
- అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేస్తోంది..
- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు..



**బంగారు పాళెం, (చిత్తూరు(నేటి ధాత్రి):**

సమాజ సేవలో స్వచ్ఛంద సేవా సంస్థల పాత్ర చాలా కీలకమని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు. ఈ నేపథ్యంలో జాతీయ, అంతర్జాతీయ సంస్థలైన రోప్స్, సాయిల్ గ్రీన్, ఎన్.వై.కే.సంస్థలు గిరిజనులకు అండగా నిలవడం అభినందనీయ మాని ఆయన అన్నారు, బుధవారం పూతలపట్టు నియోజకవర్గంబంగారు పాళెం మండలం, మొగిలి వారి పల్లి గ్రామం, జయంతి ఎస్.టి కాలనీలో నిర్వహించిన సామాజిక సేవా కార్యక్రమానికి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారుఅంతకు ముందు జయంతి యస్.టి.కాలనీకి చేరుకున్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళకు బంగారు పాళెం మండలం టీడీపీ సీనియర్ నేత జయప్రకాష్, తెలుగు దేశం పార్టీ చిత్తూరు పార్లమెంటు జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, బంగారు పాళెం మండలాధ్యక్షుడు ధరణి, రోప్స్ ప్రోగ్రాం డైరెక్టర్ డాక్టర్ శ్రీలత, జపాన్ కు చెందిన ఎన్.వై.కే సంస్థ సభ్యులు, స్థానిక టిడిపి శ్రేణులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. అతిథుల జ్యోతి ప్రజ్వలనతో సేవా కార్యక్రమాన్ని ప్రారంభించారుముందుగా ఎన్నో ఏళ్లుగా వెట్టిచాకిరిలో మగ్గి విముక్తి పొందిన ఎస్టీ కార్మికులకు చిత్తూరు పార్లమెంటు సభ్యులు విముక్తి పత్రాలను అందజేశారు. అలాగే స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులతో కలిసి వారికి బియ్యాన్ని, నిత్యవసరాలను పంపిణీ చేశారు. వారితోపాటు గిరిజన విద్యార్థులు, ప్రజలకు బియ్యం, దుస్తులు, పుస్తకాలు, దుప్పట్లును అందజేశారు. గిరిజనుల దుస్థితిని గుర్తించి,వారికి బాసటగా నిలిచిన జాతీయ, అంతర్జాతీయ సంస్థలైన రోప్స్, సాయిల్ గ్రీన్, ఎన్.వై. కే.సంస్థల సేవా నిరతిని ఈ సందర్భంగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ప్రశంసించారు. సామాజిక సేవే పరమావధిగా పనిచేస్తున్న ఇలాంటి స్వచ్ఛంద సేవా సంస్థలు సమాజానికి అవసరమన్నారు.కూటమి ప్రభుత్వం కూడా ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తుందని ఆయన తెలిపారు. మరి ముఖ్యంగా గిరిజన ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలను చేరువ చేసి వారి జీవితాలలో వెలుగులు నింపుతోందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సునీల్ చౌదరి, స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు పాటిభట్ల శేఖర్ బాబు,రోప్స్ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా జరుపుకున్న ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**జహీరాబాద్, నేటిధాత్రి:**

జన హృదయ నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బి ఆర్ ఎస్ పార్టీ జహీరాబాద్ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు స్థానిక ముద్దు బిడ్డ, శాసనసభ్యులు కొనింటి మానిక్ రావు గారి జన్మదిన పురస్కరించుకొని ఈరోజు స్థానిక ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో కేక్ కటింగ్ నిర్వహించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే మాణిక్ రావు ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, సంపూర్ణ ఆయురారోగ్యాలతో జహీరాబాద్ నియోజకవర్గ ప్రజలకు మరిన్ని సేవలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేషం, న్యాల్కల్ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ తాంజిమ్, సీనియర్ నాయకులు నామ రావికిరణ్, ఎస్సి సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్, మాజీ పట్టణ అధ్యక్షులు యాకుబ్, మోహిద్దీన్,మాజీ కౌన్సిల్లర్ అబ్దుల్లా, మాజీ కేతకీ సంగమేశ్వర ఆలయ చైర్మన్ నర్సింహా గౌడ్, బిఆర్ఎస్వి అధ్యక్షులు రాకేష్,ఎస్సి సెల్ పట్టణ అధ్యక్షులు శివప్ప, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు కమిటీ సభ్యులు తాజా మాజీ సర్పంచ్ లు, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు గ్రామ పార్టీ అధ్యక్షులు కమిటీ సభ్యులు ఉప సర్పంచులు ఉద్యమకారులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, సోషల్ మీడియా వారియర్స్ ,బిఆర్ఎస్వి నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గుట్టుచప్పుడు కాకుండా చెరువు ఆక్రమణ?



- ప్రభుత్వ ఆస్తుల రక్షణ పట్టని అధికారులు..

**పలమనేరు, (నేటిధాత్రి):** పలమనేరు నియోజకవర్గ పరిధిలోని పెద్దపంజాణి మండలం రాయలపేట సమీపం,గంకొండ రెవెన్యూ గ్రామం తురకవాని కుంట చెరువు సర్వేనెం 18-2 నందు 7ఎకరాల 50 సెంట్ల ప్రక్కనే ఉన్న ఓ అక్రమార్కుడు రాత్రికి రాత్రే చెరువు భూమిని అర్ధానికి పైగా ఆక్రమించడమే కాకుండా భారీవాహనాలను ఉపయోగించి బండలను సైతం చెరువులోకి తోసి పూడ్చివేశారు.

### కోట్లాది రూపాయల విలువైన భూములపై అక్రమార్కుల కన్ను

ప్రస్తుతం నియోజకవర్గ పరిధిలోని భూముల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. పైగా అధికారపార్టీ పెద్దలతో బాటు అధికారుల ఆశీస్సులు కూడా మెండుగా ఉండడంతో ప్రభుత్వ భూములు కనిపిస్తేచాలు ఇలా ఆక్రమించి తమ ఆధీనంలో పెట్టుబడులు, వాటికి నకిలీ రికార్డులు సృష్టించి,ఏమీ తెలియని అమాయకులకు లక్షలాది రూపాయలు తీసుకుని కట్టబెట్టే ప్రయత్నం చేయడం జరుగుతోంది..

### రెవెన్యూ, ఇరిగేషన్ అధికారుల మొద్దునిద్ర

ప్రభుత్వ భూములు,చెరువు భూములు ఇలా అన్యాక్రాంతం అవుతున్నా సంబంధిత రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులు మొద్దునిద్ర వహిస్తున్నట్లు స్థానికులు ఆరోపించారు. ఇంతజరుగుతున్నా ఈ అక్రమణలపై నోరు విప్పిన అధికారులపట్ల పలు అనుమానాలు కలుగుతున్నట్లు పలువురు గుసగుసలు ఆడుతున్నారు.ఇప్పటికైనా ఇటువంటి ఆక్రమణలపై ఉక్కుపాదం మోపి,కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ఆశ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ర్యాలీ



**చిట్యాల, నేటి ధాత్రి:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో బుధవారం రోజున ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూకాంటాక్ట్ కార్మికుల కనీస వేతనం 26,000గా నిర్ణయించాలి అని,కార్మికులను బానిస తత్వంలోకి నెట్టే 4 లేబర్ రద్దు చేయాలిఅని,కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయరాదు అని ప్రభుత్వ రంగ సంస్థల్లో కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ విధానం రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు, ఈ ర్యాలీలో ఆశ వర్కర్లు రైతు కూలీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వర్కింగ్ జర్నలిస్ట్ లకు ఇంటి స్థలాలు కేటాయించి ఇందిరమ్మ పథకంలో ఇండ్లు ఇవ్వండి

- ఎమ్మెల్యే కు వినతిపత్రం అందజేసిన టి డబ్ల్యూ జె ఎఫ్ నాయకులు



**మంచిర్యాల, నేటిధాత్రి**

జర్నలిస్టులు ఏలాంటి ప్రతిఫలం ఆశించకుండా సమాజ జాగృతికి నిరంతరం కృషి చేస్తున్నారని, వర్కింగ్ జర్నలిస్ట్ లందరికీ షరతులు లేకుండా ఇంటి స్థలాలు కేటాయించి ఇందిరమ్మ పథకంలో ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుకు బుధవారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ పెడరేషన్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టి డబ్ల్యూ జె ఎఫ్ సంఘం జిల్లా అధ్యక్షులు మిట్టపల్లి మధు, కార్యదర్శి గడ్డం సత్యా గౌడ్ లు మాట్లాడుతూ భూముల ధరలు ఆకాశాన్ని అంటగా, వైద్యం చాలా పిరమైపోయిందని, ఈ నేపథ్యంలో వర్కింగ్ జర్నలిస్టులు ఇంటి స్థలం కొనలేని పరిస్థితిలో అద్దె ఇండ్లలో ఉండి చాలా ఇబ్బంది ఎదుర్కొంటున్నారని తెలిపారు. నేటికీ పాత్రికేయుల సొంతింటి కల కలగానే మిగిలి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కొందరికి ఇండ్ల స్థలాలు ఇచ్చారని గుర్తు చేశారు. గత పదేళ్ల కాలంలో కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలిపారు. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తమకు ( జర్నలిస్టులకు) ఆశలు చిగురించాయని అన్నారు. అవినీతి అక్రమాలను వెలికితీసి ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటు పడుతున్న జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని తెలిపారు. గత ప్రభుత్వం మాట్లాడే హక్కును హరించినా.. మీడియా ఎంతో ధైర్యంగా ప్రజా సమస్యలను ఎత్తి చూపిందని తెలిపారు. ప్రజలకు పూర్తి పారదర్శక పాలన అందించడంలో పాత్రికేయుల సహకారం ఎంతో అవసరమని, వారికి మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ అక్రిడిటేషన్లు మంజూరు చేయాలని కోరారు. ఏ ప్రభుత్వానికైనా చెవులు, కళ్లు మీడియానే కాబట్టి, మీడియాలో పనిచేసే విలేకరుల సంక్షేమాన్ని ప్రభుత్వం బాధ్యతగా తీసుకోవడం వల్ల పారదర్శకమైన ప్రజాస్వామ్యం ఏర్పడుతుందని వివరించారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలిచి, సమాజహితం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసినట్లైతే వారి కుటుంబాల స్వంతింటి కళను సహకారం చేసినట్లు అవుతుందని తెలిపారు. శాసనసభ్యులుగా తమ పరిధిలో ఉన్న సమస్యను పరిష్కరించి, ఈ జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ పథకంలో ఇల్లు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర స్థాయిలో పరిష్కారమయ్యే సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కామెర వెంకటస్వామి, జే సతీష్, కోశాధికారి సబ్బని భాస్కర్, జాయింట్ సెక్రెటరీ బి సుమన్, జి సురేందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈ సురేష్, ఈసీ మెంబర్స్ ఎం వేణుగోపాల్ గౌడ్, ఏ శ్రీనివాస్, వీరస్వామి, యూనియన్ సభ్యులు దేవరపల్లి ప్రభాకర్, మహమ్మద్ అమీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మణిక్ రావు జన్మదిన వేడుకలు



**జహీరాబాద్, నేటిధాత్రి:**

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాణిక్ రావు జన్మదినం సందర్భంగా జహీరాబాద్ నాయకులు కేక్ కటింగ్ నిర్వహించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాణిక్ రావు ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని, సంపూర్ణ ఆయురారోగ్యాలతో, ప్రజలకు మరిన్ని సేవలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు రోగులను పళ్ళు పంపిణీ



**జహీరాబాద్, నేటిధాత్రి:**

మొగుడంపల్లి పార్టీ ప్రెసిడెంట్ సంజీవ్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ బంజారా నాయకులు గోపాల్ బానోత్ మరియు సంజయ్ పవార్ గారి ఆధ్వర్యంలో లో ఎమ్మెల్యే మాణిక్ రావు గారి జన్మదిన సందర్బంగా జహీరాబాద్ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో రోగులకు పండ్లు బ్రేడ్ లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో నాయకులు మండల ముఖ్య నాయకులు దేవిదాస్ జాదవ్, పార్టీ నాయకులు జితేందర్ మాజీ సర్పంచ్, శంకర్ చౌహన్, జ్ఞానందర్ బానోత్, చందర్ సామి, బిక్కు, ఖిరుసింగ్, రాజు చౌహన్,యువ నాయకులు సంతోష్ జాదవ్, విన్నీ పవార్, రవికిరణ్ సంతు చౌహన్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సమ్మె విజయవంతం




**గుండాల(భద్రాద్రికొత్తగూడెం జిల్లా), నేటిధాత్రి:**

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మిక ఉద్యోగ రైతాంగ సంఘాలు ఇచ్చిన సమ్మె బుధవారం గుండాల మండలంలో విజయవంతం అయిందని ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు తోడేటి నాగేశ్వరరావు,సిఐటియు జిల్లా నాయకులు ఈసం వెంకటమ్మ,ఏఐయుకేఎస్ జిల్లా నాయకులు మాచర్ల సత్యం, ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం( ఏఐటిఎఫ్) జాతీయ కన్వీనర్ ముక్తిసత్యం అన్నారు. సమ్మె సందర్భంగా గుండాలలో గ్రామపంచాయతీ కార్యాలయం నుండి బొడ్రాయి సెంటర్ వరకు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమాని ఐఎఫ్టియు జిల్లా నాయకులు యాసారపు వెంకన్నఅధ్యక్షత వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ నరేంద్ర మోడీ తీసుకువచ్చిన నాలుగు కోడులకు వ్యతిరేకంగా కార్మిక వర్గం సమరశీల పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. రైతాంగం తమ రైతాంగ వ్యతిరేక నల్ల చట్టాలను వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించి చట్టాలను వెనక్కి కొట్ట గలిగారని అదే స్ఫూర్తితో కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా కార్మిక వ్యతిరేక నాలుగు కోడులను వెనక్కి కొట్టగలమని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలో కార్మిక వర్గం సంగటితం కావలసిన అవశ్యకతను గుర్తు చేశారు. బుధవారం దేశవ్యాప్త సమ్మెలో సుమారు 25 కోట్ల మంది సంఘటిత అసంఘటిత కార్మిక వర్గం సమ్మెలో పాల్గొన్నారని వారు అన్నారు. గుండాల మండలంలో అంగన్వాడి,ఆశ,హమాలి, భవన నిర్మాణం గ్రామపంచాయతీ,మోటార్ వర్కర్స్ తదితర అసంఘటిత సంఘటిత కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు గడ్డం నగేష్, వానపాకుల లాలయ్య,చింత నరసయ్య,బానోత్ చంద్యా, తాటి కృష్ణ,మెంతిని నాగేష్, ఏఐకేఎంఎస్ నాయకులు గడ్డం లాలయ్య,కొమరం సీతారాములు,బానోతు లాలు, పాయం ఎల్లన్న,టియుసిఐ నాయకులు కొమరం శాంతయ్య,కోడూరి జగన్, మొక్క నరి, సిఐటియు నాయకులు పాయం సారమ్మ, వట్టం పూలమ్మ,వాగబోయిన కౌసల్య,ఎస్.కె నజీమా తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసిటీని సందర్శించిన కేంద్ర గృహనిర్మాణ శాఖ కార్యదర్శి శ్రీనివాస్ బృందం

▶▶ కార్మికుల గృహ నిర్మాణాలు..
▶▶ సుస్థిర పట్టణాభివృద్ధికి హామీ..



**తిరుపతి, (నేటిధాత్రి):**
కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఆర్.శ్రీనివాస్ కటికితల, ఆ శాఖ సంయుక్త కార్యదర్శి (అమృత్ పథకం)ఇషా కాలియా, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ ఎన్.మౌర్య, సాంకేతిక సలహాదారు రోహిత్ కక్కర్ తో కలిసి బుధవారం శ్రీసిటీని సందర్శించారు.శ్రీసిటీ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) సతీష్ కామత్ ఆయనకు సాదర స్వాగతం పలికి,శ్రీసిటీ ప్రణాళిక, ప్రస్థానం, పారిశ్రామిక ప్రగతి గురించి వివరించారు. చర్చల సందర్భంగా, శ్రీసిటీలో అభివృద్ధి చెందుతున్న సామాజిక వసతులపై ప్రత్యేక ప్రదర్శన ఇచ్చారు. గృహ సముదాయాలు, విద్యా వసతులు, షాపింగ్ కేంద్రాలు, ఇతర కీలక సౌకర్యాల గురించి హైలైట్ చేశారు. అలాగే ఇక్కడ అమలు చేస్తున్న సమర్థవంతమైన నీటి వనరుల నిర్వహణ, మురుగునీటి రీసైక్లింగ్,ఘన వ్యర్థాల నిర్వహణ, హరితహిత చర్యలు,ఇతర సుస్థిరత కార్యక్రమాలను వివరించారు. టౌన్‌షిప్ ల అభివృద్ధి ద్వారా "వాక్ టు వర్క్" ఆవశ్యకతను ప్రస్తావిస్తూ, ఇందుకోసం అవసరమైన సహకారం అందించాలని కార్యదర్శికి విన్నవించారు. ప్రస్తుత పారిశ్రామిక కార్యకలాపాలు,భవిష్యత్తు విస్తరణ వ్యూహాలు, మౌళిక సదుపాయాలు,నివాస గృహాల డిమాండ్ ముఖ్యంగా డార్మిటరీలు మరియు తక్కువ ఆదాయ వర్గాలకు సరసమైన అద్దె గృహాలపై శ్రీనివాస్ లోతైన చర్చల్లో పాల్గొన్నారు. ఇతర పారిశ్రామిక ప్రాంతాలలో విజయవంతమైన గృహ ప్రణాళికల నమూనాలను అధ్యయనం చేయాలని, కేంద్ర గృహ నిర్మాణశాఖ మార్గదర్శకాలకు అనుగుణంగా వినూత్న ప్రతిపాదనలతో ముందుకు రావాలని ఆయన శ్రీసిటీ బృందానికి సూచించారు. అనంతరం, పారిశ్రామిక ప్రతినిధులతో చర్చల్లో పాల్గొన్న ఆయన, ప్రధానంగా మహిళా ఉద్యోగులకు చౌకధర అద్దె గృహాలను అందుబాటులోకి తేవడంలో ప్రభుత్వ సహకారం, ఇతర అంశాలపై చర్చించారు. సమగ్ర పట్టణాభివృద్ధి మరియు గృహ నిర్మాణాల విషయంలో మంత్రిత్వ శాఖ నుండి పూర్తి సహకారం అందిస్తామని ఈ సందర్భంగా శ్రీనివాస్ హామీ ఇచ్చారు. కేంద్ర గృహనిర్మాణశాఖ ఉన్నతాధికారులు శ్రీసిటీ పర్యటనకు రావడం తాము గౌరవప్రదంగా భావిస్తున్నామని శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తెలిపారు. వారి విలువైన సూచనలు శ్రీసిటీ అభివృద్ధికి మరింత దోహదపడతాయని, ముఖ్యంగా సామాజిక మౌళిక సదుపాయాలుగృహ వసతులను మెరుగుపరచడంలో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. పారిశ్రామిక ప్రతినిధులతో చర్చల ద్వారా మౌళిక సదుపాయాలు మరియు కార్మిక నివాసాలకు సంబంధించి వారు తమ అభిప్రాయాలను పంచుకునే అవకాశం దక్కిందన్నారు. పర్యటనలో భాగంగా కేంద్ర కార్యదర్శి శ్రీనివాస్ శ్రీసిటీ పరిసరాలతో పాటు ఆల్‌స్టోమ్ పరిశ్రమలో తయారు అవుతున్న మెట్రో కోచ్ ల తయారీ విధానాన్ని పరిశీలించారు. అక్కడ పరిశ్రమ పనితీరు, ఇతర పారిశ్రామిక మౌళిక వసతులను పరిశీలించారు. అద్భుత ప్రణాళిక, కార్యాచరణతో రూపుదిద్దుకున్న శ్రీసిటీ పారిశ్రామిక మరియు ఆర్థిక కేంద్రాన్ని సందర్శించడం ఆనందంగా ఉందంటూ శ్రీనివాస్ వ్యాఖ్యానించారు.ఇక్కడి ప్రజలు,ఈ ప్రాంతం,దేశ శ్రేయస్సుకు ఇది ఎంతగానో దోహదపడుతుందన్నారు. శ్రీసిటీ మరింత వృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తూ, అవసరమైన సహాయ సహకారాలను తమ మంత్రిత్వ శాఖ ద్వారా అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యదర్శితో పాటు ఇతర సీనియర్ అధికారులు, సూళ్లూరుపేట ఆర్ డి ఓ,కిరణ్మయి పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇచ్చిన పీఎంపి వెల్ఫేర్ అసోసియేషన్



**భూపాలపల్లి, నేటిధాత్రి**
భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ ని కలిసి తెలంగాణ ఆర్ఎంపి %డ% పీఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కమిటీ నాయకులు గ్రామీణ ఆర్.ఎం.పి వైద్యుల పైన జరుగుతున్న డిఎం అండ్ హెచ్ ఓ తెలంగాణ మెడికల్ కౌన్సిల్ తెలంగాణ మెడికల్ అసోసియేషన్ సంయుక్తంగా ప్రథమ చికిత్స కేంద్రాల పైన దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నటువంటి విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగింది దీనిపైన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి అట్టి దాడులను నివారించవలసిందిగా కోరడం జరిగినది అదేవిధంగా ఆర్ఎంపి%డ% పిఎంపీల గ్రామీణ ప్రాంతంలో పేద ప్రజలకు అందుబాటులో ఉండే ఆర్ఎంపి సమస్యల పైన లోతుగా విశ్లేషణ చేసి అన్ని విధాల ప్రభుత్వం మీకు అండదండలుగా ఉన్నది అని చెప్తూ ఆగిపోయిన శిక్షణ పూర్తి చేసి మీకు తగు న్యాయం చేస్తామని చెప్పి మాట ఇవ్వడం జరిగినది, అదేవిధంగా కమ్యూనిటీ హాల్ కోసం అతి త్వరలో భూమి పూజ కార్యక్రమం చేసి కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని చెప్పి మాట ఇవ్వడం జరిగినది ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు కత్తి సంపత్ గౌడ్ జనరల్ సెక్రెటరీ బాలరాజు వర్కింగ్ ప్రెసిడెంట్ మిడిదొడ్ల రాజు జిల్లా చైర్మన్ లక్ష్మీనారాయణ జిల్లా ఉపాధ్యక్షులు కిషన్, రఘు, అశోక్ , ఎథిక్స్ కమిటీ చైర్మన్ రమణ,భూపాలపల్లి అర్బన్ అధ్యక్షులు రమేష్ కార్యదర్శి చారి, జిల్లా సీనియర్ నాయకులు చారి, సీనియర్ వైద్యులు మోహన్ రెడ్డి రూరల్ అధ్యక్షులు అశోక్ రెడ్డి టేకుమట్ల అధ్యక్షుడు భాస్కర్ , కార్యదర్శి రంజిత్, జిల్లా నాయకులు రవీందర్,రేగొండ అధ్యక్షులు శ్రీధర్, జిల్లా సీనియర్ కుమార్ చిట్యాల అధ్యక్ష కార్యదర్శులు దేవేందర్, రాజు, సీనియర్ నాయకులు నాగేందర్, స్వామి, గోరికొత్తపల్లి అధ్యక్షుడు శ్యామ్, మొగుళ్లపల్లి అధ్యక్షులు భద్రయ్య, సీనియర్ వైద్య మిత్రులు పాల్గొన్నారు

# రైతు బజార్ ను వినియోగించుకోవాలి





◆ జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం
◆ కలెక్టర్ ఆదేశాలతో కూరగాయల వ్యాపారులకు షెడ్ల నిర్మాణం
◆ కూరగాయలు, మాంసం, చేపల షాపులు తరలింపు

**సిరిసిల్ల, (నేటిధాత్రి)**
సిరిసిల్ల పట్టణంలోని బతుకమ్మ ఘాట్ రైతు బజార్ ను కూరగాయలు, మాంసం, చేపల విక్రయదారులు వినియోగించు కోవాలని బుధవారం జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కూరగాయల వ్యాపారులను బతుకమ్మ ఘాట్ రైతు బజార్ లోకి తరలించేందుకు అవసరమైన షెడ్ల నిర్మాణం చేస్తున్నామని, అదేవిధంగా ఈ రైతు బజార్ లోకి మటన్ షాపులు, మాంసం షాప్ లు, చేపల విక్రయం షాపులు సైతం తరలించాలని, ఎవరు కూడా రోడ్డు పక్కన అమ్మకూడదని అన్నారు.బతుకమ్మ ఘాట్ రైతు బజార్ ను జిల్లాలోని వినియోగ దారులు, ప్రజలు ఈ విషయాన్ని గమనించి వాడుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

# లేబర్ కోడ్ లను రద్దు చేయాలని మెడికల్ అండ్ హెల్త్ ఉద్యోగుల నిరసన



**చిట్యాల, నేటిధాత్రి:**
దేశ వ్యాప్తగా వామపక్షాల సమ్మెపిలుపు కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయడంతో పాటు, ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగస్తులందరినీ పర్మినెంట్ చేయాలి, ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులకు కనీస వేతనం 26,000 తక్షణమే చెల్లించాలని, ఏజెన్సీ వ్యవస్థను రద్దు పరచాలి కార్పొరేష ఏర్పాటు చెయ్యాలని పలు డిమాండ్లతో ఆల్ రికగ్నైజ్డ్ యూనియన్సు సమ్మెకు పిలుపునివ్వడం జరిగింది. అందులో భాగముగా చిట్యాల హాస్పిటల్ ల్లో మద్దతు తెలుపుతూ నిరసన కార్యక్రమం చెయ్యడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ %డ%హెల్త్ ఔట్సోరింగ్ కాంట్రాక్టు రాష్ట్ర ఆర్గనైసింగ్ సెక్రటరీ కట్కూరి నరేందర్ రాష్ట్ర నాయకులు కిషోర్. ఉద్యోగస్థులు రమణ. స్వామి. రఘు. సంధ్య. శ్రీకాంత్. మహేందర్. కళ్యాణ్. రాజేష్ .కుమార్. భిక్షపతి. శంకర్. శశి కుమార్. శారదా. కోమల.తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేసిన శ్రామిక వర్గానికి అభినందనలు




✸ పాలకులు ఇప్పటికైనా శ్రమ దోపిడి విధానాలను మానుకోవాలి
✸ ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

**వరంగల్ జిల్లా ప్రతినిధి, నేటిధాత్రి:** వినాశనకర దోపిడీ విధానాలను నిరసిస్తూ చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేసిన కార్మిక కర్షక ఉద్యోగులకు అభినందనలు తెలియజేస్తూ ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దోపిడీ విధానాలకు చరమగీతం పాడి శ్రామికులకు అనుకూలంగా పాలన కొనసాగించాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు.దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం అయిన సందర్భంగా స్థానిక వరంగల్ పట్టణ ఓంకార్ భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో పెద్దారపు రమేష్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం సహజ సంపదను, ఆర్థిక వ్యవస్థను, మానవ శ్రమను పెట్టుబడుదారులకు కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టే విధంగా విధానాల రూపకల్పన చేస్తూ అందుకు అనుకూలంగా చట్టాలను రూపొందించి ఊడిగం చేస్తున్నదని అన్నారు.మరోవైపు నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇలాంటి పరిస్థితుల్లో కార్మిక కర్షక ఐక్య పోరాటాలు రాజకీయాలకతీతంగా ఉధృతం అవుతున్నాయని ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని రైతు కార్మిక వ్యతిరేక విధానాలను మానుకొని రైతులు పండించిన పంటకు స్వామినాథన్ కమిషన్ సిఫార్సులకు అనుగుణంగా మద్దతు ధర చట్టాన్ని రూపొందించాలని తెలిపారు. కార్మికులకు పాత చట్టాలను పునరుద్ధరించి కనీస వేతనం అమలు 26వేల రూపాయలు చేయాలని అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 10 గంటల పని దినం పెంపును ఉపసంహరించుకొని ఎనిమిది గంటల పని విధానాన్ని యధావిధిగా అమలు చేయాలని కోరారు.ఈ సమావేశంలో ఎంసిపిఐ యు జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్, నాయకులు ఎగ్గని మల్లికార్జున్, నలివెల రవి, రాయినేని ఐలయ్య, జటబోయిన నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాల లో వైద్య శిబిరం

**ఏటూరునాగారం, నేటిధాత్రి**
కన్నాయిగూడెం మండల పరిధిలోని చిట్యాల గ్రామంలో ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ అభినవ్ గారి ఆధ్వర్యంలో బుధవారం వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది రక్త పరీక్షలను నిర్వహించి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది 52 మందిని డాక్టర్ గారు పరీక్షించగా 12 మందికి రక్త పరీక్షలు చేయగా వారికి మలేరియా నెగిటివ్ గానే ఉంది ఇద్దరినీ బీపీతో బాధపడే వారిని మరియు థైరాయిడ్ తో బాధపడే వారిని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి రిఫర్ చేయడం జరిగిందిఇందులో ఇంటింటికి సర్వే చేయడం ఫ్రైడే కార్యక్రమం లో పాల్గొనడం, పాఠశాలను సందర్శించడం జరిగింది ఇందులో విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పోషకాహార విలువలను గురించి వివరించడం జరిగింది ఇందులో నీతి అయోగ్ రవీష్, హెల్త్ ఎడ్యుకేటర్ సుజాత ఫార్మసిస్ట్ ఆఫీసర్ శారద , ఎన్ సి డి నర్సింగ్ ఆఫీసర్ అజ్మీరీ, హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్ పాల్గొన్నారు

# మహాముత్తారంలో సమ్మె విజయవంతం




**భూపాలపల్లి నేటిధాత్రి**
మహాముత్తారం మండల కేంద్రంలో కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కార్డులను రద్దు చేయాలని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పోలం రాజేందర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె చేయాలని ఈ సార్వత్రిక సమ్మెకు సంయుక్త కిసాన్ మోర్చా సంపూర్ణ మద్దతును ప్రకటించిందని వారు అన్నారు సమ్మె రోజున గ్రామీణ బందుకు పిలుపునిచ్చింది కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తన కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను కార్పొరేట్ అనుకూల మతోన్మాద చర్యలను మరింత దూకుడు అమలు చేస్తుందన్నారు కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా 100 సంవత్సరాలలో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడులను ముందుకు తెచ్చింది అన్నారు

# ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ ను అందించిన పూర్వ విద్యార్థులు



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:**
రామకృష్ణాపూర్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాయ్స్ హై స్కూల్ 1990-91 పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు రూ .30 వేల విలువైన ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ ను అందజేశారు. బుధవారం పాఠశాలలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భాగంగా క్యా తనపల్లి మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు మందమర్రి మండల విద్యాధికారి దత్తు మూర్తి చేతుల మీదుగా ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్, మండల విద్యాధికారి మాట్లాడుతూ... పాఠశాల విద్యార్థులకు శుద్ధమైన తాగునీటిని అందించేందుకు 1990- 91 పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ ను అందజేయడం అభినందనీయమన్నారు. ఈ పూర్వ విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని పాఠశాల చదివిన ఇతర విద్యార్థులు కూడా పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల విద్యాభివృద్ధికి అన్ని సౌకర్యాలను కల్పిస్తుందని ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఎంతోమంది ఉన్నత స్థాయికి చేరుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్ .శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కోమల, పూర్వ విద్యార్థుల కమిటీ కన్వీనర్ లక్షెట్టి లక్ష్మణ్ మూర్తి, కో కన్వీనర్లు బావండ్ల పెల్లి శ్రీనివాస్, ఈదునూరి సారంగరావు, పి. రమాదేవి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మె కేంద్రంలో విజయవంతం




**మహాదేవపూర్, (నేటి దాత్రి)**
ఈరోజు మహదేవపూర్ మండలకేంద్రము లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారీ ఎత్తున ర్యాలీ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి సీఐటీయూ మండల కమిటీ మహదేవపూర్... కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కోరుతూ ఈ రోజు మహాదేవపూర్ మండల కేంద్రంలో సార్వత్రిక సమ్మె జయప్రదం చేయడం జరిగింది దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెకు సిఐటియు పిలుపునిచ్చింది కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని జాతీయ రాష్ట్ర కార్మిక సంఘాల స్వతంత్ర ఫెడరేషన్లు ప్రజాసంఘాల పిలుపుమేరకు ఈరోజు మహదేవపూర్ మండలంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సమ్మె చేయడం జరిగింది ఈ సందర్భంగా మహదేవపూర్ మండల్ ప్రజాసంఘాల నాయకులు పోలం రాజేందర్ కుమ్మరి రాజు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె చేయాలని ఈ సార్వత్రిక సమ్మెకు సంయుక్త కిసాన్ మోర్చా సంపూర్ణ మద్దతును ప్రకటించిందని వారు అన్నారు సమ్మె రోజున గ్రామీణ బందుకు పిలుపునిచ్చిందన్నారు ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక వర్గం 9న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మె విజయవంతంగా జరిగిందని వారు తెలియజేశారు కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తన కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను మరియు కార్పొరేట్ అనుకూల మతోన్మాద చర్యలను మరింత దూకుడు అమలు చేస్తుందన్నారు కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా 100 సంవత్సరాలలో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడులను ముందుకు తెచ్చింది అన్నారు వీటికి వ్యతిరేకంగా గత ఐదేళ్లుగా కార్మిక వర్గం చేస్తున్న ఆందోళన పోరాటాలతో లేబర్ కోడ్ లను అమలు 5 సంవత్సరాలు ఆలస్యమైన ఇప్పుడు వాటిని అమలు చేసి కార్మికుల హక్కులను పూర్తిగా హరించే ప్రయత్నం చేస్తుందన్నారు భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన 78 సంవత్సరాల తర్వాత కూడా రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను నేడు ఈ చట్టాల ద్వారా ముప్పు వాటిల్లుతున్న అన్నారు కార్పొరేట్ల ప్రయోజనాల కోసం నాలుగు లేబర్ కోడులను అమలులోకి తెస్తుందన్నారు దీనికి సంబంధించి 12 గంటల పనినీ చట్టబద్ధం చేస్తున్నారని సామాజిక భద్రత పథకాలకు నిధులు తగ్గిస్తున్నారు కార్మిక సంఘాలు రిజిస్ట్రేషన్ కార్మిక సంఘాలను రద్దు చేసేందుకు కూడా అన్నారు ఉమ్మడి వీర సారాల హక్కులను తొలగించి వాటిని బిఎన్ఎస్ చట్టం ద్వారా నాన్ బెయిలబుల్ కేసులుగా మార్చడం పని స్థలాల వద్ద గేటు మీటింగ్లు కరపత్రాలు పంపిణీ వంటి వాటిని సైతం నిషేధించడం ద్వారా రాజ్యాంగం కల్పించిన హక్కులన్నింటిని తుంగలోకి తొక్కుతుందన్నారు చట్టాలను అమలు చేయని యాజమాన్యాలకు శిక్షలు తగ్గించడం కార్మిక శాఖలు పూర్తిగా ఫెసిలిటీస్ విభాగంగా మార్చడం స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించకుండా వెట్టిచాకిరి చేసే విధంగా లేబర్ కోడులను రూపొందించింది అన్నారు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో కార్మికుల సమ్మె హక్కు నిర్వీర్యం చేస్తూ సమ్మె చేయలేని కార్మికులకు తిరిగి బానిసత్వంలోకి నెట్ ఎందుకు ప్రయత్నిస్తుందన్నారు అందుకే నాలుగు రెబల్ కోడ్ లను తిప్పి కొట్టి కార్మిక చట్టాలను కాపాడుకోవడం కార్మిక వర్గానికి చాలా అవసరమని అన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు ఆశా వర్కర్లు మధ్యాహ్నం భోజన కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# కార్మికుల చట్టాలకు వ్యతిరేకంగా రాస్తారోకో




**కొత్తగూడ, నేటిధాత్రి:**
మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రం లో అఖిలపక్షం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలకు అమలు చేసిన విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు రాస్తారోకో నిర్వహించారు భారతదేశంలో కార్మికులందరూ జూలై 9న సార్వత్రిక సమ్మెను పిలుపులో భాగంగా కొత్తగూడ లో నిర్వహించారు పలువురు నాయకులు మాట్లాడుతూ కార్మికులపై పాలక -పెట్టు బడి దారి వర్గాలు మోపుతున్న వేతన బానిసత్వం పని గంటల పెంచిందని . కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన కార్మిక చట్టాలను వెంటనే విరమించుకోవాలని కార్మికులకు కనీస వేతనాలు కేటాయించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్టీయూ(న్యూ) బిఆర్ఎస్. నాయకులు అంగన్వాడి కార్యకర్తలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు,,

# ఖనిజ వనరుల తవ్వకాల ప్రతిపాదన చట్టాన్ని సవరించాలి



**నేటిధాత్రి, బయ్యారం:** ఖనిజ వనరుల తవ్వకాలకు సంబంధించిన చట్టాన్ని సవరించి, బొగ్గు మరియు ఇతర గనుల నుంచి వచ్చే లాభాలలో 50% వాటాను కార్మికుల సంక్షేమం కోసం, రైతులు మరియు గిరిజన వర్గాల సంక్షేమం కోసం కేటాయించాలని టి యు సి ఐ జిల్లా కార్యదర్శి బిళ్ళ కంతి సూర్యం, సిఐటియు జిల్లా నాయకులు వల్లాల వెంకన్న, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు సారిక శ్రీను, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు ఏపూరి వీరభద్రం, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఎస్.కె మదార్ డిమాండ్ చేశారు. జాతీయ కార్మిక సంఘాల దేశవ్యాప్త సమ్మె పిలుపులో భాగంగా బయ్యారంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ప్రభుత్వం అన్ని ఆహార ధాన్యాలను స్వామినాథన్ సిఫారసు ప్రకారం మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.విత్తనాలు, ఎరువులు,విద్యుత్ పై రైతులకు ఇచ్చే రాయితీలను పెంచాలని, పంటల బీమాను ప్రవేశపెట్టాలని కోరారు.విద్యుత్ సవరణ చట్టం 2022 ను రద్దు చేయాలని,విద్యుత్తు రంగంలో ప్రైవేటీకరణను విరమించుకోవాలని డిమాండ్ చేశారు.ఉపాధిని ప్రాథమిక హక్కుగా చేయాలని,ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, నిరుద్యోగ సమస్యలను పరిష్కరించాలని, సంవత్సరానికి 200 రోజులు ఉపాధి హామీ పనులు కల్పించి రోజుకు రు.600 వేతనాలు ఇవ్వాలని అన్నారు.అందరికీ ఉచిత విద్యా,వైద్యం అందించాలని,ఆరోగ్య సంరక్షణకు తాగునీరు, పారిశుధ్య,గృహ నిర్మాణం అంశాలపై ప్రభుత్వం హామీలు ఇవ్వాలన్నారు.2020 నూతన విద్యా విధానాన్ని ఉపసంహరించుకోవాలని,అటవీ హక్కుల చట్టం ఎఫ్ ఆర్ ఏ కఠినంగా అమలు చేయాలని కోరారు.జీవ వైవిధ్య చట్టం 2023 అటవీ వినియోగ చట్టాన్ని చేసిన సవరణలు ఉపసంహరించుకోవాలన్నారు.భవన నిర్మాణ కార్మికులకు, స్కీం వర్కర్లకు ఈఎస్ఐ పరిధిలోకి తీసుకురావాలని అన్నారు.ఈ సమ్మె కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మంద రాజయ్య,ఏఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు బండారు ఐలయ్య,ఏఐయుకేఎస్ జిల్లా నాయకులు జగ్గన్న,టియుసిఐ బయ్యారం ఏరియా కార్యదర్శి పూజల లచ్చయ్య,రైతు సంఘం నాయకులు నంబూరి మధు, సిఐటియు నాయకులు మోహన్, పి వై ఎల్ నాయకులు తుడుం వీరభద్రం, తోకల వెంకన్న,భక్తుల ధనుంజయ,గుర్రం పూర్ణ, ఎస్.కె లతీఫ్,అంగన్వాడి కార్యకర్తలు,ఆశ వర్కర్లు,భవన నిర్మాణ కార్మికులు,హమాలీ కార్మికులు,ట్రాక్టర్ వర్కర్స్, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నిష్పక్షపాత వార్తల నిలయం

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం



గురువారం 10-07-2025 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 89 రూ॥ 6.00



# గుజరాత్ నిజంగా దేశానికే నమూనా రాష్ట్రమా

- మొత్తంమీద సామాజిక ప్రగతిలో తమిళనాడు భేష్
- గుజరాత్ అభివృద్ధి నిజమే: కొద్దిమంది చేతుల్లోనే సంపద
- గుజరాత్‌లో ఆర్థిక అసమానతలు ఎక్కువ
- తమిళనాడులో ఆర్థిక అసమానతలు తక్కువ
- గుజరాత్‌లో సామాజికాభివృద్ధిపై దృష్టి తక్కువ
- సామాజికాభివృద్ధి తమిళనాడులో అధికం
- ఉన్నత విద్య ప్రవేశాల్లో తమిళనాడు ముందంజ
- అభివృద్ధిలో పోటీపడుతున్న ఐదు రాష్ట్రాలు





చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

హైదరాబాద్,నేటిధాత్రి:

మోడల్ స్టేట్ అనే భావన సాధారణంగా విధాన కర్తలను ఎంతగానో ఆకర్షించే అంశం. మోడల్ స్టేట్ అంటే సాధారణంగా పాలన, ఆర్థిక ప్రగతి మరియు సామాజిక సంక్షేమం రంగాల్లో ఒక రాష్ట్రం సాధించిన అద్భుతమైన ప్రగతిని తెలియజేస్తుంది. మోడల్ స్టేట్ (నమూనా రాష్ట్రం)ను విస్తృతంగా మూడు కీలక అంశాల ప్రాతిపదికన నిర్ణయిస్తారు. అవి వరుసగా ఆర్థిక స్పందనశీలత, సామాజిక సంక్షేమం, పాలనా సామర్థ్యం. ఆర్థిక స్పందనశీలత అంటే అత్యధిక వృద్ధిరేటు, అద్భుతమైన పారిశ్రామిక ప్రగతి, ఈజ్ డూ యింగ్ బిజినెస్‌కు అనువైన వాతావరణం కలిగివుండటం. ఇక సామాజిక సంక్షేమం విషయానికి వస్తే ఆరోగ్యం, విద్య మరియు పేదరిక నిర్మూలన అత్యంత ముఖ్యం. పరిపాలనా సామర్థ్యం అంటే ప్రభావశీలక ప్రజాసేవలు మరియు మంచి సంస్థాగత సామర్థ్యం. దేశంలో వివిధ రాష్ట్రాలు తమను నమూనా రాష్ట్రాలుగా పేర్కొంటుంటాయి. కేరళ, గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాలు ఇందుకు ఉదాహరణ. అయితే మీడియా వ్యాఖ్యాతలు, రాజకీయ నాయకులు ప్రాంతీయ గౌరవం పేరుతో ఈ మోడల్ స్టేట్‌గా తమ తమ రాష్ట్రాలను వ్యవహరించడం ఒక అలవా టుగా మారిపోయింది. ఈ నేపథ్యంలో నమూనా రాష్ట్రం అంటే ఏంటో విశ్లేషించడం అవసరం.

## మానవాభివృద్ధి సూచిక (హెచ్‌డీఐ)

కార్యక్రమాల అమలు, కార్యక్రమాల మంత్రిత్వశాఖ (ఎంఓఎస్‌పీ) ఆధీనంలో పనిచేసే నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీసు 2021లో ఒక పత్రాన్ని ప్రచురించింది. దీనిపేరు 'జండరింగ్ హ్యూమన్ డెవలప్‌మెంట్: ఎ వర్కింగ్ పేపర్ ఫర్ కంప్యూటింగ్ హెచ్‌డీఐ, జీడీఐ మరియు జీఐఐ స్టేట్స్ ఇన్ ఇండియా'. ఐక్యరాజ్య సమితి నిర్దేశించిన పద్ధతి ప్రకారం, మానవాభివృద్ధి సూచిక (హెచ్‌డీఐ), లింగ అభివృద్ధి సూచిక (జీడీఐ), లింగ అసమానత సూచిక (జీఐఐ)ల ఆధారంగా దేశంలోని రా ష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు సంబంధించిన వివరాలను కంప్యూటర్‌లో నిక్షిప్తం చేసింది. ఈ వివరాలు 2011-12 నుంచి 2017-18 సంవత్సరాలకు సంబంధించి వుండటం గమనా ర్హం. హెచ్‌డీఐని ప్రధానంగా మూడు సూచికల ఆధారంగా గణిస్తారు. మొదటిది ఆరోగ్యం (ఆ యుః ప్రమాణం), రెండవది విద్య (జనాభా నియత విద్య సంవత్సరాలు), మూడవది ఆదాయం (తలసరి రాష్ట్ర జాతీయ ఉత్పత్తి). ఈ నివేదికలోని హెచ్‌డీఐ, 2011-12 నుంచి 2017-18 వరకు దేశంలో సాధించిన సుస్థిరాభివృద్ధిని నమోదు చేసింది. దీని ప్రకారం జాతీయ స్థాయి హెచ్‌డీఐ 64 నుంచి 67కు (మొత్తం సూచిక విలువ 100) పెరిగింది. ఈ మధ్యకాలంలో ముఖ్యంగా ఆయుఃప్రమాణం, విద్య, తలసరి ఆదాయం ఆధారంగా ఈ సూచికను వివరించారు. ఈ సూచిక ఆధారంగా 2023-24 సంవత్సరానికి సంబంధించి కొన్ని పెద్ద రాష్ట్రాల తాజా సమాచారం ఆధారంగా హెచ్‌డీఐని సరిచేయగా 71కి పెరిగింది (దీనికి యుఎన్‌డీపీ విడుదల చేసిన హెచ్‌డీఐతో సంబంధం లేదు). దీని ప్రకారం కేరళ హెచ్‌డీఐ 81తో అగ్రస్థానంలో వుండగా తమిళనాడు, మహారాష్ట్రలు 79తో తర్వాతి స్థానాన్ని ఆక్రమించాయి. ఇక 54 స్కోరుతో బిహార్ పనితీరు చా లా దారుణంగా వుంది.

## నితి ఆయోగ్ విడుదల చేసిన ఎస్.డి.జి.

నితి ఆయోగ్ 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధిచిన ఎస్.డి.జి.ని విడుదల చేసింది. ఐక్యరాజ్య సమితి నిర్దేశించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను (ఎస్‌డిజీలు) చేరుకోవడానికి జాతీయ మరియు రాష్ట్రాల స్థాయిలో ఏవిధంగా కృషి జరుగుతున్నదీ ఇది వెల్లడిస్తుంది. నితి ఆయోగ్ ఎస్‌డీజీ విడుదల చేయడం 2018నుంచి ప్రారంభమైంది. మొత్తం 118 సూచికల ఆధారంగా 16 ఎస్‌డీజీలను రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలకు వివరిస్తుంది. దీన్ని ఎంఓఎస్‌పీఐకి చెందిన నేషనల్ ఇండికేటర్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్‌ఐఎఫ్)తో అనుసంధానిస్తారు. ముఖ్యంగా పేదరికం, జీరో హంగర్, నాణ్యమైన విద్య, లింగ సమానత్వం మరియు పర్యావరణ పరిరక్షణ చర్యలు వంటి అంశాలపై ఆధారపడి వీటిని నిర్ణయిస్తారు. ఇందుకోసం పరిగణలోకి తీసుకునే ముఖ్యమైన సూచికలు వరుసగా వివిధ కోణాల్లో పేదరిక సూచిక, పోషకాహారలోపం, తల్లుల మరణాలు మరియు ఐదేళ్ల లోపు పిల్లల మరణాలు, సగటు నమోదు నిష్పత్తి, భార్యలపై భర్తల హింస, మరుగుదొడ్ల అందుబాటు, తాగునీరు మొదలైనవి. ఎస్‌జీడీల్లో కేరళ, ఉత్తరాఖండ్‌లు 79 పాయింట్లతో అగ్రస్థానంలో వుండగా, తమిళనాడు (78), గోవా (77), గుజరాత్ (74) తర్వాతి స్థానాలను ఆక్రమించాయి. ఈ రాష్ట్రాల ఎస్‌జీడీల సగటు జాతీయ స్థాయి ఎస్‌జీడీ సగటు (71) కంటే అధికం కావడం గమనార్హం. అదే బిహార్ (57), ఝార్ఖండ్ (62)లు ఈ విషయంలో వెనుకబడి వుండటం గమనార్హం.

## కేర్ ఎడ్జ్ స్టేట్ ర్యాంకింగ్స్-2025

కేర్ ఎడ్జ్ రేటింగ్ సంస్థ, కేర్ ఎడ్జ్ స్టేట్ ర్యాంకింగ్స్‌2025 పేరుతో ర్యాంకింగ్‌లను విడుదల చేసింది. భారత ఆర్థిక వ్యవస్థకు ఏడు మూల స్తంభాలనదగ్గ ఆర్థిక, విత్త, మౌలిక రంగం, ఆర్థిక వనరుల అభివృద్ధి, సామాజిక, ప్రభుత్వ పాలన మరియు పర్యావరణ అంశాలకు సంబంధించిన 50 సూచికల ఆధారంగా రాష్ట్రాలకు ర్యాంకింగ్‌లను ఇచ్చింది. ఇందులో కేంద్రపాలిత ప్రాంతాలను మినహాయించడం విశేషం. రాష్ట్రాలను రెండు గ్రూపులుగా విడగొట్టింది. గ్రూప్‌ఎ కింద పెద్ద రాష్ట్రాలు, గ్రూప్‌బి కింద ఈశాన్య పర్వత ప్రాంత మరియు చిన్న రాష్ట్రాలను చేర్చింది. ఈ సంస్థ నివేదిక ప్రకారం 56.5 పాయింట్లతో మహారాష్ట్ర అగ్రస్థానంలో నిలిచింది. ఆర్థిక, విత్త, ఆర్థిక వనరులు, సామాజిక రంగాల్లో ఈ రాష్ట్రం అద్భుతమైన పనితీరు ప్రదర్శించిందని ఈ రే టింగ్ సంస్థ పేర్కొంది. ఇక 52.4 పాయింట్ల రేటింగ్‌తో గుజరాత్ రెండో స్థానాన్ని ఆక్రమించింది. ముఖ్యంగా ఆర్థికపరంగా అద్భుతమైన పనితీరు (అధిక తలసరి జీఎస్‌డీపీ, ఎఫ్‌డీఐ మరియు పారిశ్రామిక పెట్టుబడులు) ప్రదర్శించింది. 51.9 పాయింట్లతో కర్ణాటక మూడోస్థానంలో నిలించింది. ఆర్థిక మరియు పర్యావరణ పరమైన అంశాల్లో రాష్ట్రం పనితీరు ప్రశంసమైన రీతిలో వు న్నది.

దేశ పశ్చిమ ప్రాంతం (మహారాష్ట్ర, గుజరాత్), దక్షిణ ప్రాంతం (కర్ణాటక,తెలంగాణ, తమిళనాడు) రాష్ట్రాలు మొదటి ఐదు స్థానాలు ఆక్రమించి ఉత్తమ పనితీరును ప్రదర్శించాయి. అత్యధిక ర్యాంకులు సాధించిన రాష్ట్రాల విషయంలో తేడా వున్నప్పటికీ ఈ నివేదిక నితి ఆయోగ్ నివేదికను సరిపోలి వుండటం గమనార్హం. ఈరంగాల్లో అత్యంత నిరాశాజనక పనితీరు ప్రదర్శించిన రాష్ట్రాలు బిహార్ మరియు ఝార్ఖండ్. ఇవి కిందిస్థాయిలో తొలి రెండు స్థానాలు ఆక్రమించడం గ మనార్హం. నితి అయోగ్ ఎస్‌డీజీ సూచిక, హెచ్‌డీఐలకు పూర్తి భిన్నంగా ఈ సంస్థ ఇచ్చిన ర్యాం కింగ్‌లు ఆర్థిక మరియు విత్త రంగాల్లో ఆయా రాష్ట్రాల పనితీరుపై ఆధారపడివుండటం గమనార్హం.

మానవాభివృద్ధి సూచిక (హెచ్‌డీఐ), నితి ఆయోగ్ విడుదల చేసిన భారత ఎస్‌డీజీలు మానవాభివృద్ధి మరియు సామాజిక సూచికలకు అధిక ప్రాధాన్యతనిచ్చాయి. ఆర్థిక కారకాలకు తక్కువ, విత్త కారకాలకు మరింత తక్కువ ప్రాధాన్యతనివ్వడం గమనార్హం. వీటికి భిన్నంగా కేర్ ఎడ్జ్ సంస్థ ఆర్థిక మరియు విత్త కారకాలకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చింది. ఈ మూడు సంస్థలు ఇచ్చిన ర్యాంకింగ్‌లను సమన్వయం చేస్తే మొత్తంమీద అభివృద్ధికి సంబంధించిన సమతుల్య ఫలితం వస్తుంది.

మొత్తంమీద పరిశీలిస్తే దక్షిణాది రాష్ట్రాలు (ఆంధ్రప్రదేశ్‌ను మినహాయించి), పశ్చిమ రాష్ట్రాలైన మహారాష్ట్ర, గుజరాత్‌లు సగటున మంచి పనితీరు ప్రదర్శించాయని చెప్పాలి. వీటి పనితీరు 67 నుంచి 69 పాయింట్ల మధ్య నమోదు కావడం గమనార్హం. ఇక కేరళ విషయానికి వస్తే మానవాభివృద్ధి సూచికల్లో అగ్రస్థానంలో వుంది. సాపేక్షంగా పారిశ్రామిక ప్రగతి ఎంతమాత్రం లేకపోవడం, విదేశాల్లో వున్న వారు పంపే మొత్తాల రూపంలో వచ్చే ఆదాయంపై అత్యధికంగా ఆధారపడటం (దేశంలో కేరళ జనాభా కేవలం 3% వున్నప్పటికీ, విదేశాల్లో నివసించేవారు ఇక్కడికి పం పే మొత్తాలు దేశం మొత్తంలో 20% నమోదు కావడం విశేషం) వల్ల, రాష్ట్రాన్ని సమగ్ర నమూనా రాష్ట్రంగా పేర్కొనడానికి వీలుకాదు.

ఇక మహారాష్ట్ర, గుజరాత్, కర్నాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలు అన్ని ప్రధాన కారకాల విషయంలో సమగ్ర అభివృద్ధిని నమోదు చేయడం విశేషం. ప్రముఖ విమర్శకుడు డా॥క్రిస్టఫీ జెఫెర్లోట్ తమిళనాడు ఆర్థిక నమూనాతో గుజరాత్‌ను పోలుస్తూ రాసిన వ్యాసాలు అత్యంత ప్రా చుర్యం పొందాయి. ఆయన తన వ్యాసాల్లో గుజరాత్‌కు సంబంధించిన కొన్ని కీలక పాయింట్లను లేవనెత్తి వీటిని బిహార్, తమిళనాడు రాష్ట్రాలతో పోలుస్తూ తన విశ్లేషణ కొనసాగించారు. దశాబ్దం క్రితం గుజరాత్‌ను దేశానికే ఒక పవర్‌హౌజ్ అని, అద్భుతమైన మౌలిక సదుపాయాలతో, ఆర్థిక ప్రగతిలో దూసుకుపోతున్నదన్న అభిప్రాయం బలంగా వుండేది. ఇదే సమయంలో దేశం లోని చాలా ప్రాంతాలు మౌలిక మరియు విత్త రంగాల్లో చాలా వెనుకబడివున్నాయని భావించేవారు. ఆవిధంగా గుజరాత్‌ను 'నమూనా రాష్ట్రం'గా తీర్చిదిద్దినవాడుగా నరేంద్రమోదీ ఒక గుర్తింపును పొందారు. ఈ నేపథ్యంలో డా॥క్రిస్టఫీ జెఫెర్లోట్ గుజరాత్, తమిళనాడులను పోలుస్తూ చేసిన విశ్లేషణను పరిశీలించవచ్చు. గుజరాత్‌తో పోల్చినప్పుడు తమిళనాడులో మొత్తంమీద సమస మాజం అద్భుతమైన రీతిలో పరిఢవిల్లుతున్నదని ఆయన తేల్చారు. తన వాదనను సమర్థిస్తూ ఆయన పేర్కొన్న కొన్ని అంశాలీవిధంగా వున్నాయి.

2023‌-24 ఆర్థిక సంవత్సరంలో ఈ రెండు రాష్ట్రాలు ఒకేవిధమైన జీఎస్‌డీపీని నమోదు చేశా యి. వీటి తలసరి ఆదాయ వ్యత్యాసం చాలా తక్కువ. అయితే 2011-12 నుంచి 2023‌-24 మధ్యకాలంలో గుజరాత్ తలసరి జీఎస్‌డీపీ వా ర్షిక ప్రగతి 6.9% నమోదు చేయగా, తమిళనాడు 5.6% మాత్రమే. ఇదే కాలంలో జాతీయ సగటు వృద్ధిరేటు 4.7%తో పోలిస్తే ఎంతో ముందున్నాయి. ఒడిషా, కర్ణాటక మరియు తెలంగాణ రాష్ట్రాలు తమిళనాడుకంటే అధిక వృద్ధిని న మోదు చేశాయి.

ప్రపంచబ్యాంకు నివేదిక ప్రకారం దారిద్రరేఖకు దిగువన వున్నవారి సంఖ్య (రోజుకు 3.02 యూరోలు) తమిళనాడులో 5.8%, గుజరాత్‌లో 21.8%, బిహార్‌లో 23.3%గా న మోదయ్యాయి. వినియోగ ఆధారిత బహుళ పరిమాణాత్మక పేదరిక రేటు (ఎంపీఐ) జాతీయ స్థాయితో పోల్చినప్పుడు ఈ మూడు రాష్ట్రాల్లో ఏవిధంగా వున్నదో పరిశీలించవచ్చు. పేదికానికి సంబంధించిన సూచికల పరంగా తమిళనాడు అద్భుతమైన పనితీరు ప్రదర్శించింది. జాతీయస్థాయితో పోల్చినప్పుడు గుజరాత్, బిహార్‌ల పనితీరుకూడా బాగానేవుంది. అయితే గుజరాత్ మరింత మెరుగైన పనితీరు ప్రదర్శించాల్సివుంది. 2022‌-23 ఆర్థిక సంవత్సరంలో తమిళనాడులో వ్యవసాయేతల కూలీలకు రోజు వారీగా చెల్లించింది రూ.481.50 కాగా, గుజరాత్‌లో రూ.273.10 మాత్రమే. గుజరాత్‌లో చెల్లించిన రోజువారీ కూలీ దేశంలోనే అతితక్కువ. కాగా గుజరాత్‌లో వేతన జీవులతో పోలిస్తే దినసరి కూలీలు 16%. మరి వీరి సంఖ్య తమిళనాడులో 1/3వంతు, దేశవ్యాప్తంగా 1/4వ వంతు వున్నారని పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (పీఎల్‌ఎఫ్ఎస్) తెలిపింది. 2015‌-16లో తమిళనాడులో ఎన్ఎంఈలు 4.95 మిలియన్లుండగా, గుజరాత్‌లో 3.32 మిలియన్లు మాత్రమే. యాన్యువల్ సర్వే ఆఫ్ అన్‌ఇన్‌కార్పొరేటెడ్ సెక్టార్ ఎంటర్‌ప్రైజెస్ (ఏఎస్‌యూఎస్ఈ) 2023‌-24 సంవత్సరానికి సంబంధించి ఎంఎస్‌ఎంఈలపై ఒక నివేదికను విడుదల చేసింది. దీని ప్రకారం గుజరాత్‌లో ఎంఎస్‌ఎంఈల్లో పనిచేసే కార్మికుల సంఖ్య 92 లక్షలు కాగా తమిళనాడులో 87 లక్షలు. ఈ విషయంలో గుజరాత్ కొద్దిగా తమిళనాడుకంటే పైచేయిలో వుంది. గుజరాత్‌లో ప్రతి కార్మికుడి చేర్చిన విలువ (వ్యాల్యూ యాడెడ్) రూ.1.92లక్షలు కాగా తమిళనాడులో రూ.1.67లక్షలు. అదేవిధంగా సంఖ్యాపరంగా ఎంఎస్‌ఎంఈలు తమిళనాడుతో (4.5మిలియన్లు) పోలిస్తే గుజరాత్‌లో (4.6మిలియన్లు) ఎక్కువ. తమిళనాడుతో పోలిస్తే, గుజరాత్ లో రోజువారీ శ్రామికులకు చెల్లించే మొత్తం తక్కువ. ఇక అసంఘటితరంగానికి వస్తే కార్మికుల నెలసరి వేతనాలు తమిళనాడుతో పోలిస్తే గుజరాత్‌లో 20% ఎక్కువ. అంటే వీరికి గుజరాత్‌లో ఏడాదికి రూ.1.73లక్షలు చెల్లిస్తుండగా, తమిళనాడులో రూ.1.45లక్షలు వార్షికంగా పొందుతున్నారు. ఇక దేశంలోని మిగిలిన పెద్ద రాష్ట్రాల్లో తెలంగాణ, కేరళల్లో కార్మికులకు వార్షికంగా రూ.1.76లక్షల చెల్లింపుతో ముందంజలో వున్నాయి. అభివృద్ధి పరంగా గుజరాత్‌ది నిజంగా ఒక విజయగాథేనని చెప్పక తప్పదు. కానీ రాష్ట్రంలో సంపద కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతమైవుంది. ఫలితంగా ఇంకా ఆర్థిక అసమానతలు, పేదరికం ఇంకా కొనసాగుతూనే వున్నాయి. ఇదే తమిళనాడులో ఈ అసమానతలు తక్కువ. అభివృద్ధి ఫలాలు ప్రజలకు సమానంగా అందుతు న్నాయి. హౌజ్‌హోల్డ్ ఎక్స్‌పెండిచర్ సర్వే (హెచ్‌సీఈఎస్) 2023‌-24 ప్రకారం పరిశీలిస్తే 'గినిగుణకాన్ని' పరిశీలించడం ద్వారా ఈ రెండు రాష్ట్రాల్లో అసమానతలను అర్థం చేసుకోవచ్చు. ఈ గిని గుణకం (జనాభాకు సంబంధించి ఆదాయం లేదా సంపదలోని అంతరాలు) రెండు రాష్ట్రా లోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో కొంచెం అటుఇటుగా సమానంగా వున్నట్టు తేలింది.

పరిశీలిస్తే గుజరాత్‌లో సామాజిక రంగాల్లో చాలా తక్కువ పెట్టుబడులు పెట్టారని డా॥క్రిస్టఫీ జెఫెర్లోట్ పేర్కొన్న అంశాన్ని అంగీకరించక తప్పదు. ఈ రంగాలకు సంబంధించి కనీసం రెండుపరామితుల్లో గుజరాత్ మరింత మెరుగుపడాల్సిన అవసరం వుంది. ఇదే తమిళనాడులో సామాజికరంగంలో పెట్టుబడులు అద్భుతంగా వుండటమే కాదు ఈ పరామితుల్లో దేశానికే మార్గదర్శ కంగా వున్నదనేది అక్షరసత్యం.

ఇక జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం పోషకాహారలోపంతో బాధపడుతూ ఎదుగుదల లోపించిన పిల్లలు గుజరాత్‌లో 39% మంది వుండగా, తమిళనాడులో 25% శాతం మాత్రమే! విచిత్రమేమంటే ఈ విషయంలో జాతీయ సగటు 35%. అంటే దీనికంటే కూడా గుజరాత్‌లో అధికంగా నమోదు కావడం గమనార్హం. పోషకాహారలోపంలో బిహార్ (42%)కు దగ్గరగా గుజరాత్ వుండటం గమనార్హం. ఇక ఉన్నతవిద్యలో ప్రవేశాల విషయానికి వస్తే తమిళనాడు (దాదాపు47%)కంటే గుజరాత్ (24%)చాలా వెనుకబడి వున్నదని అఖిలభారత ఉన్నత విద్యా సర్వే (ఏఐఎస్‌హెచ్‌ఈ)2021-22 స్పష్టం చేసింది. ఇక విత్త నిర్వహణ విషయానికి వస్తే 2006-07 సంవత్సరంలో గుజరాత్‌కు రుణాలు అధికంగా వుండేవి. అయితే 2022-23 నాటికి ఈ విత్త నిర్వ హణలో రాష్ట్రం అద్భుతమైన ప్రగతి సాధించి, దేశానికే ఆదర్శంగా నిలిచింది. అదే తమిళనాడులో 2006-07 సంవత్సరంలో విత్త నిర్వహణ అద్భుతంగా వుండేది. కానీ తర్వాతికాలంలో క్ర మంగా ఈ నిర్వహణ గాడితప్పి ప్రస్తుతం ఈ విషయంలో బలహీన స్థితిలో వుండటం గమనార్హం.

మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలను పరిశీలించినప్పుడు దేనికదే సవాళ్లను ఎదుర్కొం టుండటాన్ని గమనించవచ్చు. 2011-12 నుంచి 2023-24 మధ్యకాలంలో జాతీయ సగటుతో పోలిస్తే మహారాష్ట్ర ఆర్థిక ప్రగతి వెనుకబడి వుండటం గమనార్హం. ఇక కర్నాటక, తెలంగాణ రాష్ట్రాలు ఆర్థిక ప్రగతితో పాటు, అధిక తలసరి ఆదాయాన్ని, పోషకాహార సూచికలను నమోదు చేసినప్పటికీ జాతీయ సగటుకు కాస్త అటూఇటుగా కొనసాగడం గమనార్హం. మొత్తంమీద చెప్పాలంటే ఆర్థిక ప్రగతి, విత్త నిర్వహణ, సామాజికాభివృద్ధి, ప్రజల్లో విశ్వసనీయతవిషయంలో మహారాష్ట్ర, గుజరాత్, కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాలు గట్టిగా పోటీప డుతున్నాయనే చెప్పాలి.



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ, నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

"నేటిధాత్రి" 21వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా, ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "20 మైలు రాళ్లు" దాటుకొని ముందుకు సాగుతూ, తెలంగాణ గుండెను నింపుకొని, తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ

పత్రికా ప్రయాణం సాగిస్తూ "21 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన, అందిస్తున్న సహాయ, సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ, నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999



నిష్పక్షపాత వార్తల నిజరూపం
# నేటిధాత్రి®
తెలుగు వార్త పత్రిక
21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం



గురువారం 10-07-2025 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 89 రూ॥ 6.00

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

నిష్పక్షపాత వార్తల నిజరూపం
నేటిధాత్రి®

# 21వ వసంతపు తోరణం

## చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "20 మైలు రాళ్లు" దాటుకొని ముందుకు సాగుతూ ,
తెలంగాణ గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ
పత్రికా ప్రయాణం సాగిస్తూ **"21 వ వసంతం"** లోకి దిగ్విజయంగా
అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ ,
సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్పూర్తిగా కోరుకుంటూ....



మీ
**కట్టా శివ సుబ్రహ్మణ్యం**
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444






మీ
**కట్టా రాఘవేందర్ రావ్**
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999

# కివి పండును తప్పనిసరిగా తినాల్సిందే..!

వర్షాకాలం అనేక రకాల రోగాలకు కారణమవుతుంది. ఈ సీజన్‌లో జాగ్రత్తగా లేకపోతే అనేక వ్యాధులను ఎదుర్కోవాల్సి వస్తుంది. దగ్గు, జలుబు, జ్వరం ఈ సీజన్‌లో కామన్‌గా వస్తూనే ఉంటాయి. ఇక దోమలు కుట్టడం వల్ల చికెన్ గున్యా, డెంగీ, మలేరియా వంటి వ్యాధులు వస్తాయి. అలాగే కలుషిత ఆహారం తిన్నా, నీళ్లు తాగినా టైఫాయిడ్ వస్తుంది. సాధారణంగా చిన్నారులు లేదా పెద్దలు ఎవరికైనా సరే వర్షాకాలంలోనే ఎక్కువగా రోగాలు వస్తుంటాయి. అయితే ఈ సీజన్‌లో రోగాల నుంచి రక్షణ పొందేందుకు గాను అన్ని రకాల జాగ్రత్తలను పాటించాలి. ముఖ్యంగా ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. శుభ్రమైన ఆహారాన్నే తినాలి. తినే ముందు కచ్చితంగా చేతులను శుభ్రం చేసుకోవాలి. అలాగే దోమలు వ్యాపించకుండా నివారణ చర్యలు చేపట్టాలి. ఇక ఆహారంలో పోషకాలు ఉండేలా చూసుకోవాలి. ఈ క్రమంలోనే రోగ నిరోధక శక్తిని పెంచే కివీ వంటి పండ్లను తినాలి. దీని వల్ల అనేక లాభాలు కలుగుతాయి.



### సీజనల్ వ్యాధులకు చెక్..

వర్షాకాలంలో మనకు దగ్గు, జలుబు, జ్వరం వంటి సమస్యలు వస్తుంటాయి. ఇవి రాకుండా ఉండాలన్నా, వచ్చిన రోగాలు త్వరగా తగ్గాలన్నా మనకు రోగ నిరోధఖ శక్తి ఎక్కువగా ఉండాలి. కివీ పండ్లను తింటే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వీటిల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. నారింజ పండ్ల కన్నా కివి పండ్లలోనే విటమిన్ సి మనకు అధికంగా లభిస్తుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. తెల్ల రక్త కణాలు ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీంతో శరీరం రోగాలు, ఇన్‌ఫెక్షన్లపై పోరాటం చేస్తుంది. రోజూ కివీ పండ్లను తినడం వల్ల శ్వాసకోశ సమస్యలు రాకుండా అడ్డుకోవచ్చు. జ్వరం నుంచి కూడా త్వరగా కోలుకుంటారు. ఇక వర్షాకాలంలో మన జీర్ణ వ్యవస్థ పనితీరు మందగిస్తుంది. అజీర్తి, కడుపు ఉబ్బరం, ఫుడ్ పాయిజనింగ్ ఇబ్బందులకు గురి చేస్తాయి. ఇలాంటి సమస్యలు ఉన్నవారు కివి పండ్లను తింటుంటే మేలు జరుగుతుంది. కివి పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది పేగుల్లో ఆహారం లేదా మలం కదలికలను సులభతరం చేస్తుంది. దీంతో మలబద్దకం తగ్గుతుంది. అజీర్తి, గ్యాస్, కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది.

### డెంగీ నుంచి త్వరగా రికవరీ..

డెంగీ జ్వరం వచ్చిన వారు కివి పండ్లను తింటుంటే త్వరగా కోలుకుంటారు. డెంగీ వల్ల రక్తంలో ప్లేట్‌లెట్ల సంఖ్య పడిపోతుందన్న విషయం తెలిసిందే. అయితే కివి పండ్లను తింటుంటే తెల్ల రక్త కణాలు ఉత్పత్తి అవుతాయి. ఇవి ప్లేట్‌లెట్స్ తయారు అయ్యేలా చేస్తాయి. ఈ పండ్లలో ఉండే విటమిన్ సి వల్ల మనం తిన్న ఆహారంలో ఉండే ఐరన్‌ను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. ఐరన్ వల్ల రక్తం తయారవడం మాత్రమే కాదు, ప్లేట్‌లెట్ల ఉత్పత్తి సైతం పెరుగుతుంది. కివి పండ్లలో ఉండే ఫోలేట్ ఎర్ర రక్త కణాల తయారీకి దోహదం చేస్తుంది. దీంతో ప్లేట్‌లెట్లు వృద్ధి చెందుతాయి. డెంగీ నుంచి త్వరగా కోలుకుంటారు. కివి పండ్లను యాంటీ ఆక్సిడెంట్లకు నిలయంగా చెప్పవచ్చు. ఈ పండ్లలో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి కణాలను రక్షిస్తాయి. ముఖ్యంగా ఈ పండ్లలో ఉండే పాలిఫినాల్స్ ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలించి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో వాపులు తగ్గుతాయి. అలాగే వర్షాకాలం సీజనల్‌గా వచ్చే వ్యాధులు తగ్గిపోతాయి.

### చర్మ సంరక్షణకు..

వర్షాకాలంలో వాతావరణంలో తేమ అధికంగా ఉంటుంది. దీని వల్ల అనేక రకాల చర్మ సమస్యలు వస్తుంటాయి. ముఖ్యంగా ఫంగస్, వైరస్ ఇన్‌ఫెక్షన్లు వస్తుంటాయి. కానీ కివి పండ్లను తింటే విటమిన్ సి లభిస్తుంది. ఇది కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతుంది. దీంతో చర్మం సురక్షితంగా ఉంటుంది. చర్మం కాంతివంతంగా మారి యవ్వనంగా కనిపిస్తారు. ముఖంపై ఉండే మొటిమలు, మచ్చలు సైతం తొలగిపోతాయి. కివి పండ్ల గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ కూడా చాలా తక్కువగా ఉంటుంది. కనుక ఈ పండ్లను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరగవు. పైగా ఈ పండ్లలో ఉండే విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. శరీరం ఇన్సులిన్ ను మరింత సమర్థవంతంగా వాడుకునేలా చేస్తాయి. దీంతో షుగర్ తగ్గి డయాబెటిస్ అదుపులో ఉంటుంది. ఇలా కివి పండ్లను వర్షాకాలంలో తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# కుంకుమ పువ్వు కేవలం గర్భిణీలకే కాదు..
# అందరికీ ఎంతో మేలు చేస్తుంది..!



గర్భంతో ఉన్న మహిళలు కుంకుమ పువ్వును పాలలో కలిపి తాగాలని మన పెద్దలు చెబుతుంటారు. వైద్యులు కూడా ఇదే విషయాన్ని సూచిస్తుంటారు. కుంకుమ పువ్వు కలిపిన పాలను తాగడం వల్ల గర్భిణీలు ఆరోగ్యంగా ఉంటారని, పిల్లలు ఆరోగ్యంగా పుడతారని వైద్యులు చెబుతుంటారు. అయితే కుంకుమ పువ్వు అనగానే కేవలం గర్భిణీలు మాత్రమే దీన్ని తీసుకోవాలని చాలా మంది అనుకుంటారు. కానీ ఇది నిజం కాదు. వాస్తవానికి కుంకుమ పువ్వును అందరూ తీసుకోవచ్చు. ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. కుంకుమ పువ్వు రెక్కలు 2 తీసుకుని నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను రోజుకు 2 సార్లు తాగవచ్చు. ఇలా కుంకుమ పువ్వుతో తయారు చేసే టీని తాగుతుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

### మానసిక సమస్యలకు..

కుంకుమ పువ్వు టీని సేవించడం వల్ల మన మెదడులో న్యూరో ట్రాన్స్‌మిటర్ల ఉత్పత్తి పెరుగుతుంది. డోపమైన్, సెరొటోనిన్‌లు అధికంగా ఉత్పత్తి అవుతాయి. వీటిని మూడ్‌ను నియంత్రించే సమ్మేళనాలుగా చెబుతుంటారు. అందువల్ల కుంకుమ పువ్వుతో తయారు చేసే టీ ని తాగుతుంటే ఒత్తిడి, ఆందోళన తగ్గి మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. కుంకుమ పువ్వులో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ముఖ్యంగా క్రోసిన్, క్రోసెటిన్, సఫ్రనాల్, కాంప్‌ఫెరాల్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని, శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులను తగ్గిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో గుండె జబ్బులు, క్యాన్సర్, నాడీ సంబంధ వ్యాధుల వంటి ప్రాణాంతక రోగాలు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

### గుండె ఆరోగ్యానికి..

కుంకుమ పువ్వులో ఉండే యాంటీ ఆక్సిడెంట్ల కారణంగా ఈ టీని సేవిస్తుంటే పలు రకాల క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. శరీరంలో క్యాన్సర్ కణాలు పెరగకుండా అడ్డుకోవచ్చు. ముఖ్యంగా పెద్దపేగు, బ్రెస్ట్, లంగ్, ప్రోస్టేట్, బోన్ క్యాన్సర్ రాకుండా నివారించవచ్చు. ఈ విషయాన్ని సైంటిస్టులు తమ అధ్యయనాల ద్వారా నిరూపించారు. కుంకుమ పువ్వు టీని రోజూ తాగడం వల్ల శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. కుంకుమ పువ్వుల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మెదడు కణాలను రక్షిస్తాయి. దీంతో మెదడు యాక్టివ్‌గా పనిచేస్తుంది. చురుగ్గా ఉంటారు. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. మతిమరుపు తగ్గుతుంది. వయస్సు మీద పడడం వల్ల వచ్చే అల్జీమర్స్ రాకుండా అడ్డుకోవచ్చు.

### మహిళల సమస్యలకు..

మహిళలకు నెలసరి సమయంలో అనేక రకాల సమస్యలు వస్తుంటాయి. అలాంటి వారు కుంకుమ పువ్వు టీని సేవిస్తుంటే ఫలితం ఉంటుంతి. దీంతో వారికి ఉండే చిరాకు, తలనొప్పి, ఆహారంపై యావ, నొప్పులు వంటి సమస్యలు తగ్గిపోతాయి. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం కుంకుమ పువ్వు టీని తాగడం వల్ల శరీర మెటబాలిజం పెరుగుతుంది. క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలనుకునే వారు కుంకుమ పువ్వు టీని తప్పకుండా తీసుకోవాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. కుంకుమ పువ్వులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు కంటి ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తాయి. కంటి చూపుపు పెంచుతాయి. కళ్ల సమస్యలు ఉన్నవారు కుంకుమ పువ్వు టీని తాగుతుంటే ఎంతగానో ఉపయోగం ఉంటుంది. ఇలా కుంకుమ పువ్వుతో మనం అనేక లాభాలను పొందవచ్చు.

# దానిమ్మ పండ్లను తినడం మరిచిపోకండి..



## ఎన్నో లాభాలను పొందవచ్చు..!

దానిమ్మ పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. చూసేందుకు ఎరుపు రంగులో ఎంతో ఆకర్షణీయంగా ఈ పండ్లు కనిపిస్తుంటాయి. దానిమ్మ పండ్లను తినేందుకు చాలా మంది ఇష్టం చూపిస్తుంటారు. ఈ పండ్లతో జ్యూస్ తయారు చేసి కూడా తాగుతుంటారు. దానిమ్మ పండ్లను ఈ సీజన్‌లో రోజూ తినడం వల్ల అనేక లాభాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఒక కప్పు దానిమ్మ గింజలను తింటే సుమారుగా 144 క్యాలరీల శక్తి లభిస్తుంది. 32 గ్రాముల పిండి పదార్థాలు, 7 గ్రాముల ఫైబర్, 3 గ్రాముల ప్రోటీన్లు, 2 గ్రాముల కొవ్వు, అధిక మోతాదులో విటమిన్ సి, కె, బి9, పొటాషియం, మాంగనీస్, కాపర్, ఫాస్ఫరస్, మెగ్నిషియం వంటి పోషకాలు లభిస్తాయి. దానిమ్మ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి.

### యాంటీ ఆక్సిడెంట్లు అధికం..

యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే పండ్లలో దానిమ్మ పండ్లు ఒకటని చెప్పవచ్చు. ఈ పండ్లలో ప్యూనికాలాజిన్స్, ఆంథోసయనిన్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. అందువల్లే ఈ పండ్లు ఎరుపు రంగులో ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు తగ్గిపోతాయి. కణాలు ఆక్సీకరణ ఒత్తిడికి గురి కాకుండా రక్షిస్తాయి. దీని వల్ల వయస్సు వెనక్కి మళ్లుతుంది. చర్మం కాంతివంతంగా మారుతుంది. యవ్వనంగా కనిపిస్తారు. గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే నాడీ సంబంధ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. దానిమ్మ జ్యూస్‌ను తాగితే ఇంకా ఎక్కువ యాంటీ ఆక్సిడెంట్లను పొందవచ్చని పరిశోధకులు చెబుతున్నారు.

### గుండె ఆరోగ్యానికి..

దానిమ్మ పండ్లలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఎంతటి వాపులను అయినా సరే ఈ పండ్లు తగ్గిస్తాయి. ఈ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు యాంటీ ఇన్ ఫ్లామేటరీ కారకాలుగా కూడా పనిచేస్తాయి. దీని వల్ల శరీరంలో ఉండే వాపులు, నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా ఆర్థరైటిస్, ఆస్టియోపోరోసిస్ వంటి సమస్యలు ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. అలాగే ఇన్‌ఫ్లామేటరీ బౌల్ డిసీజ్ (ఐబీడీ) సమస్యకు పరిష్కారం లభిస్తుంది. మెటబాలిక్ వ్యాధుల నుంచి సైతం బయట పడవచ్చు. దానిమ్మ పండ్లను తినడం వల్ల మన శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీంతో రక్త నాళాల్లో ఉండే కొవ్వు కరిగిపోతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా జాగ్రత్తగా ఉండవచ్చు. గుండె పనితీరు మెరుగు పడుతుంది.

### క్యాన్సర్ రాదు..

దానిమ్మ పండ్లలో యాంటీ క్యాన్సర్ గుణాలు ఉంటాయి. సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల ప్రకారం దానిమ్మ పండ్లను రోజూ తింటే పలు రకాల క్యాన్సర్లు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఈ పండ్లను తినడం వల్ల జీర్ణ వ్యవస్థకు సైతం మేలు జరుగుతుంది. మలబద్దకం తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. దానిమ్మ పండ్లను తింటే మెదడు చురుగ్గా పనిచేస్తుంది. యాక్టివ్‌గా ఉంటారు. ముఖ్యంగా చిన్నారులకు ఈ పండ్లను తినిపిస్తే వారి తెలివితేటలు పెరుగుతాయి. చదువుల్లో రాణిస్తారు. ఈ పండ్లను తినడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఈ సీజన్‌లో ఈ పండ్లను తింటుంటే సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు, జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు. అలాగే ప్లేట్‌లెట్లను పెంచడంలోనూ దానిమ్మ ఎంతగానో సహాయం చేస్తుంది. కనుక ఈ పండ్లను ఈ సీజన్‌లో తినడం మరిచిపోకండి. లేదంటే అనేక లాభాలను కోల్పోతారు.

# డార్క్ చాకొలెట్లను తరచూ తింటే
# ఇన్ని లాభాలు కలుగుతాయా..



చాకొలెట్లలో అనేక రకాలు ఉంటాయన్న సంగతి తెలిసిందే. వీటిని చిన్నారుల నుంచి పెద్దల వరకు చాలా మంది ఇష్టంగానే తింటుంటారు. అయితే అన్ని చాకొలెట్లూ ఆరోగ్యకరం కాదు. కానీ డార్క్ చాకొలెట్లు మాత్రం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. డార్క్ చాకొలెట్లలో కొకొవా అధికంగా ఉంటుంది. కనుక అలాంటి చాకొలెట్లను తింటే ఎన్నో ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కలుగుతాయని అంటున్నారు. డార్క్ చాకొలెట్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. వీటి వల్లే ఈ చాకొలెట్లు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఈ చాకొలెట్లలో ఫ్లేవనాల్స్ ఉంటాయి. ఇది ఒక రకమైన ఫ్లేవనాయిడ్స్ జాబితాకు చెందుతుంది. అలాగే వీటిలో పాలిఫినాల్స్ కూడా ఎక్కువగానే ఉంటాయి. ఇవి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి.

### గుండె ఆరోగ్యానికి..

డార్క్ చాకొలెట్లలో అనేక ఆర్గానిక్ సమ్మేళనాలు ఉంటాయి. సాధారణంగా మనకు. ఇవన్నీ బెర్రీ జాతులకు చెందిన పండ్లలో అధికంగా లభిస్తాయి. కానీ డార్క్ చాకొలెట్లను తినడం వల్ల కూడా యాంటీ ఆక్సిడెంట్లను అధికంగా పొందవచ్చు. అందువల్ల ఈ చాకొలెట్లను తింటే శరీరంలో ఫ్రీ ర్యాడికల్స్ నిర్మూలించబడతాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీని వల్ల శరీరంలో అంతర్గతంగా ఏర్పడే వాపులు తగ్గిపోతాయి. గుండె జబ్బులు, పలు రకాల క్యాన్సర్లు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. డార్క్ చాకొలెట్లలో అధికంగా ఉండే ఫ్లేవనాల్స్ మన శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌ను ఉత్పత్తి చేస్తాయి. ఇది రక్త నాళాలను ప్రశాంత పరుస్తుంది. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. ఫలితంగా బీపీ తగ్గుతుంది. బ్లడ్ క్లాట్స్ ఏర్పడకుండా ఉంటాయి. కనుక హైబీపీ ఉన్నవారు డార్క్ చాకొలెట్లను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.


### డయాబెటిస్ నియంత్రణకు..

డార్క్ చాకొలెట్లలో ఉండే పాలిఫినాల్స్ మన శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్)ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్)ను పెంచుతాయి. దీంతో రక్త నాళాల్లో ఉండే కొవ్వు కరిగిపోతుంది. దీని వల్ల హార్ట్ ఎటాక్ రాకుండా జాగ్రత్త పడవచ్చు. డార్క్ చాకొలెట్లు తియ్యగా ఉంటాయి. కానీ తక్కువ గ్లైసీమిక్ ఇండెక్స్‌ను కలిగి ఉంటాయి. అందువల్ల ఈ చాకొలెట్లను తింటే షుగర్ లెవల్స్ అంతగా పెరగవు. పైగా ఈ చాకొలెట్లలో ఉండే ఫ్లేవనాల్స్ ఇన్సులిన్ నిరోధకతను తగ్గిస్తాయి. దీంతో శరీరం ఇన్సులిన్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. ఫలితంగా షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. కనుక డయాబెటిస్ ఉన్నవారు కూడా నిరభ్యంతరంగా డార్క్ చాకొలెట్లను తినవచ్చు. ఎలాంటి ఆందోళన చెందాల్సిన పనిలేదు.

### మెదడు యాక్టివ్‌నెస్ కోసం..

డార్క్ చాకొలెట్లలో ఉండే ఫ్లేవనాల్స్ మెదడుకు రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. దీని వల్ల మెదడు పనితీరు మెరుగు పడుతుంది. యాక్టివ్‌గా మారుతుంది. అప్రమత్తత పెరుగుతుంది. ఏకాగ్రత, జ్ఞాపకశక్తిని పెంచుకోవచ్చు. చిన్నారులకు డార్క్ చాకొలెట్లను తరచూ ఇస్తుంటే వారి మెదడు చురుగ్గా పనిచేస్తుంది. చదువుల్లోనూ రాణిస్తారు. అయితే డార్క్ చాకొలెట్లను మాత్రమే ఇవ్వాలి. చక్కెర అధికంగా ఉండే సాధారణ చాకొలెట్లను ఇవ్వకూడదు. ఇక డార్క్ చాకొలెట్లను తినడం వల్ల మన శరీరంలో ఎండార్ఫిన్లు రిలీజ్ అవుతాయి. ఇవి ఫీల్ గుడ్ హార్మోన్ల జాబితాకు చెందుతాయి. కనుక మన మూడ్ మారుతుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మానసిక ప్రశాంతత లభిస్తుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. నిద్ర లేమి నుంచి బయట పడవచ్చు. ఇలా డార్క్ చాకొలెట్లను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# ఇద్దరిలో ఒకరు ఎందుకలా



హలో జిందగీ. కవల పిల్లలు పుట్టినప్పుడు ఒకరు బలహీనంగా మరొకరు బలంగా, ఒకరు ఆరోగ్యంగా మరొకరు సమస్యలతో పుట్టడానికి కారణం ఏమిటి? కవల పిల్లలు కడుపులో ఉన్నప్పుడు వాళ్లు చక్కటి ఆరోగ్యంతో పుట్టాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? తెలుపగలరు.

ఓ పాఠకురాలు

కవల పిల్లల్లో ఒకరు బలంగా, ఇంకొకరు బలహీనంగా ఉండటానికి రకరకాల కారణాలు ఉంటాయి. ముఖ్యంగా వాళ్లు ఒకే అండం నుంచి ఏర్పడ్డారా లేదా రెండు అండాల నుంచి ఏర్పడ్డారా అన్నది ముఖ్యం. వంశపారంపర్యం ఉన్నవాళ్లకు రెండు వేర్వేరు అండాల నుంచి పిండాలు ఏర్పడతాయి. దానివల్ల ఇద్దరు పిల్లలూ కొంత ఆరోగ్యంగా ఉండటానికి అవకాశం ఉంది. కానీ ఒకే అండం నుంచి ఏర్పడి ఒకే మాయ, ఉమ్మనీరు పంచుకుంటే మాత్రం ఎక్కువ శాతం ఒకరు బలహీనంగా ఉంటారు. ఐవీఎఫ్‌లాంటి విధానాల్లో పిండం ఏర్పడితే ఇలాంటి పరిస్థితే ఎదురవుతుంది. ముఖ్యంగా ఒకే మాయలో ఉన్నప్పుడు ఇద్దరికీ రక్త ప్రసరణ సమానంగా ఉండదు. ఒకరికి ఎక్కువ, మరొకరికి తక్కువ అందుతుంది. అలాగే ఒక బిడ్డ నుంచి మరో బిడ్డకు రక్తం వెళ్లే పరిస్థితులూ ఉంటాయి.

అలాంటప్పుడు మొదటి బిడ్డ గుండె బలహీనంగా ఉంటుంది. ఇవి మాత్రమే కాదు, బిడ్డ ఏర్పడటంలోనూ రకరకాల ఇబ్బందులు తలెత్తుతాయి. తల్లికి కూడా హైబీపీ వచ్చే అవకాశాలు ఉంటాయి. ప్రీ మెచ్యూర్ డెలివరీ అయ్యే అవకాశాలూ ఎక్కువే. అలాగే డెలివరీ సమయంలో రక్తం ఎక్కువగా పోతుంది. ఇద్దరు బిడ్డలకు సరిపడా పెద్దగా సాగిన గర్భాశయం తిరిగి సాధారణ స్థితికి రావడానికి సమయం పడుతుంది. అందుకే, కడుపులో కవలలు ఉన్నప్పుడు డాక్టర్ చెప్పిన సూచనలను జాగ్రత్తగా పాటించాలి. ముఖ్యంగా చిన్నపిల్లలకు అత్యవసరమైన ఎన్ఐసీయూ సదుపాయం ఉండే ఆసుపత్రులకు అందుబాటులో ఉండాలి. మొత్తంగా చెప్పాలంటే సాధారణ గర్భం కంటే మరింత జాగ్రత్తగా ఉండటం ద్వారా కొంతవరకూ కాంప్లికేషన్లను అధిగమించవచ్చు.

**డాక్టర్ పి. బాలాంబ సీనియర్ గైనకాలజిస్ట్**

# గోధుమ పిండికి ఇవి కలిపితే
# టేస్టీ, హెల్దీ రోటీలు రెడీ..!



బరువు తగ్గాలనుకునే వారు రైస్ పక్కనపెట్టి రోటీలు తినడం సర్వసాధారణం. గోధుమ పిండితో చేసే రోటీలు, చపాతీలకు బదులు ఈ పిండిలో పోషకాలతో కూడిన పలు రకాల పొడులు, పిండి కలపడం ద్వారా మెరుగైన ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. గోధుమ పిండితో చేసే రెగ్యులర్ రోటీలను కొద్దిపాటి మార్పులతో రుచిగా, హెల్దీగా తయారుచేసుకోవచ్చు

గోధుమ పిండిలో పోషకాల గనిగా పేరొందిన మునగాకు పొడిని మిక్స్ చేస్తే ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కప్పు గోధుమ పిండిలో కేవలం ఒక స్పూన్ మునగాకు పొడి కలిపితే రోటీలు ఆకుపచ్చ వర్ణంలో పోషకాలతో నిండిఉంటాయి. మునగాకులో ఉండే విటమిన్ ఏ, పాలకూరలో కంటే మూడు రెట్లు అధికం. ఇందులో ఉండే అధిక ఫైబర్, యాంటీఆక్సిడెంట్ క్లోరోజెనిక్ యాసిడ్ కారణంగా బరువు నియంత్రిస్తుంది.మునగాకు పొడితో పాటు యాంటీఇన్‌ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ పదార్థాలు పుష్కలంగా ఉండే పసుపును వాడటం కూడా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఆటాలో ఒక కప్పు పిండికి స్పూన్ పసుపు కలిపితే రోటీలు బంగారు వర్ణంలో మెరుస్తూ అద్భుత రుచినీ అందిస్తాయి. ఆర్థరైటిస్, జీర్ణ సమస్యలు, కుంగుబాటు, అలర్జీలకూ పసుపు దివ్యౌషధంగా పనిచేస్తుంది. పప్పు, కర్రీస్‌కు కూడా పసుపు మంచి రుచిని అందిస్తుంది. ఇక రోటీలు టేస్ట్‌గా, ఆరోగ్య ప్రయోజనాలను అందించేలా ఉండాలంటే వీటిని మిక్స్ చేస్తే బెటర్..

మునగాకు పొడి ,పసుపుజి,మెంతి పొడి

# పేగులు బాగుండాలంటే..

ఆయాసం, వాంతులు, మలబద్ధకం, గ్యాస్, అవాంఛితంగా బరువు పెరగడం, బరువు తగ్గడం, నిద్రలేమి, అలసట ఇవన్నీ పేగుల అనారోగ్యాన్ని సూచిస్తాయి. ఇక పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో ప్రొబయోటిక్ ఆహార పదార్థాలు ముఖ్యపాత్ర పోషిస్తాయి. వాటికోసం ఎక్కడో వెతకాల్సిన పన్లేదు. మన వంటల్లోనే ఉన్నాయి.

రసం: పప్పు, చింతపండు, మూలికలు, సుగంధ ద్రవ్యాలు రసం తయారీకి ముడిసరుకులు. వీటిలో ఎ, సి విటమిన్లు, మెగ్నీషియం, ఇనుము, కాల్షియం సమృద్ధిగా ఉంటాయి. రసంలో పీచు పదార్థాలూ ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థకు గొప్పగా ఉపయోగపడతాయి.

కఢీ: దీన్ని శనగపిండితో చేస్తారు. ఇందులో పుష్కలంగా ఉండే మెగ్నీషియం, ఫైబర్ పేగుల ఆరోగ్యానికి అత్యవసరం. కడుపునొప్పి, మలబద్ధకం, బరువు తగ్గడానికి వంటింటి చిట్కా కఢీ.

మెంతికూర: బరువు తగ్గడం, మలబద్ధకం లాంటి పేగులకు సంబంధించిన సమస్యలలో మెంతులు ఎంతో సహాయకారి. ఈ ఆహార పదార్థాలకు అదనంగా వ్యాయామం, యోగా, తగినన్ని నీళ్లు పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తాయి.

# రైతు ఆత్మహత్యల నిరోధంలో నిర్లక్ష్యం !



**డెస్క్ ,నేటిధాత్రి:**
ప్రభుత్వాలు గొప్పగా రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటున్నామని, పంటపెట్టుబడులు అందిస్తున్నా మని, రుణమాఫీలు చేస్తున్నామని ప్రకటించుకుంటోంది. అలాగే నీటి తీరువా రద్దు, ఉచిత విద్యుత్ సౌకర్యాలుకూడా అందిస్తున్నామని చెబుతోంది. ఎన్నిచేసినా పంటలకు గిట్టుబాటు ధరలు రావడం లేదు. పండిన పంటల కొనుగోళ్లు సకాలంలో సజావుగా సాగడం లేదు. బీమా పథకాలు అందడం లేదు. ఈ సమస్యలపై ప్రభుత్వాలు చర్చించడం లేదు. అందుకే దేశంలో మొత్తం ఆత్మహత్యల్లో 11 శాతం రైతులవే ఉంటున్నాయి. ఆత్మహత్యల రేటులో ప్రతి లక్షమంది జనాభాకు రైతులు 1.4 శాతం మంది ఆత్మహత్య చేసుకుంటున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. అభివృద్ధిచెందిన రాష్ట్రాలైన దక్షిణాదిలోనే అత్యధికంగా రైతు ఆత్మహత్యలు ఉన్నాయి. పంటనష్టం,దివాళా, వ్యవసాయ సంబంధ సమస్యలు రైతు ఆత్మహత్యలకు ప్రధాన కారణాలని కేంద్రం విశ్లేషించింది. రైతుల ఆత్మహత్యలపై ప్రబుత్వాలు సీరియస్‌గా ఆలోచించడం లేదు. ఎందుకిలా జరుగుతుందో చర్చించడం లేదు. కూలీ రేట్లు అధికమవ్వడం, వాతావరణ దుష్పరి ణామాలు, ధరలు పెరుగుదల వంటివి కూడా కర్షకుల ఆత్మహత్యలకు దారితీస్తున్నాయి. పేద రైతులు ప్రధానంగా అప్పులపై ఆధారపడి వ్యవసాయం చేస్తారు. తక్కువ సమయంలోనే అప్పులు చెల్లించాల్సి ఉండటంతో తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు.అధిక వడ్డీరేట్లు ఉండటం, మొదటి దఫా అప్పు చెల్లించక పోవడంతో రెండోదఫా నిరాకరించ డం, రైతులకు ఇవ్వాల్సిన రుణాలను ఇతర రంగాలకు మళ్లించడం వంటివి కూడా సమస్యలుగా మారుతు న్నాయి. రైతులకు కొంత మొత్తంలోనే రుణాలిచ్చిన బ్యాంకులు.. రుణమాఫీని కూడా క్రమశిక్షణా రాహిత్యం గా చూపుతున్నాయి. అది ఆర్థిక వ్యవస్థకు మంచిదికాదని ప్రభుత్వాలకే హితవు చెబుతున్నాయి. జీవన వ్యయం రోజురోజుకు పెరిగిపోతుండటంతో దాన్ని అందుకోలేని రైతు ఆత్మహత్యే శరణ్యం అనుకుం టున్నాడు. రైతులకు వచ్చే అరకొర ఆదాయంతో కనీస అవసరాలు తీర్చుకోలేక, ప్రత్యామ్నాయ ఆదాయ వనరులు లభించక వ్యవసాయ వృత్తిలోనే కూరుకు పోవడంతో రైతు తీవ్ర మానసిక క్షోభతో ఆత్మహత్యకు పాల్పడుతున్నాడని అర్థం చేసుకోవచ్చు. అప్పు అనేది సామాజికంగా రైతును కుంగదీస్తుంది. తనకు వచ్చే ఆదాయంతో అప్పు తీర్చలేకపోతున్నాడు. దీనికి తోడు కుటుంబ ఖర్చులు పెరుగుతున్నాయి. గతంలో మాదిరిగా ఇంటిల్లిపాది వ్యవసాయ పనుల్లో పాలుపంచు కునే పరిస్థితులు ఇప్పుడు లేవు. దీంతో కుటుంబ సభ్యులను సంతృప్తి పరచలేక.. పరువు పోతోందనే ఆవేదనతో..నిస్సహాయ స్థితిలో రైతులు ఆత్మహత్యల కు పాల్పడుతున్నారు. ఆత్మహత్యలు ఆగాలంటే.. పంటలకు గిట్టుబాటు ధరను కల్పించడం చాలా కీలకం. రైతు హక్కులు కూడా మానవ హక్కులే. దానిపై ఒక సమగ్ర విధానాన్ని రూపొందించాలి. వ్యవస్థాగత రుణాలు కల్పించాలి. రైతులకు సరైన శిక్షణ ఇచ్చి లాభాలు పొందేటట్టు చేయాలి. సామాజికం గా పౌరులు, మీడియా, ఇతర స్వచ్ఛంద సంస్థలు రైతు సమస్యలను తీవ్రమైన, ముఖ్యమైన అంశంగా పరిగణించి ఆత్మహత్య నివారణ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి. రైతులేని రాజ్యం నిలువదు. రైతుని కాపాడుకుంటేనే దేశం సస్యశ్యామలం అవుతుంది. అందుకే రైతుల ఆత్మహత్యలను నిరోధించి, రైతుకు ముఖ్యమైన స్థానం ఇచ్చి కాపాడాల్సిన అవసరం తక్షణావసరంగా గుర్తించాలి. మనదేశం వ్యవసాయ ఆధారిత దేశం కావడంతో దాదాపు 83 కోట్ల మందికి పైగా ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. 70 శాతం గ్రామీణ మహిళలు వ్యవసాయం జీవనాధారంగా జీవిస్తున్నారు. 1991లో వచ్చిన సంస్కరణల తర్వాత మూడు లక్షల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో లెక్కలు చెబుతున్నాయి. దేశంలో రోజుకు
సగటున 46 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అంటే ప్రతి అరగంటకు ఒక రైతు చనిపోతున్నాడని అర్థం చేసుకోవచ్చు. వ్యవసాయం అసంఘటిత రంగంలో ఉండటంతో పథకాలు కూడా లబ్ధిదారులకు సరిగా చేరడం లేదు. అందుకే తెలుగు రాష్ట్రాల్లో రైతులకు బాగానే చేయూత లభిస్తున్నా.. ఆశించిన ఫలితాలు రావడం లేదు. తెలంగాణలో, రుణమాఫీ, రైతు భరోసా లాంటి పథకాలున్నాయి. ఏపీలోనూ అన్నదాతకు ఆర్థిక సాయం అందుతోంది. అయినా సరే రైతులు నిలదొక్కుకోలేకపోతున్నారు. వ్యవసాయం లో పేరుకుపోయిన సమస్యలు కర్షకుల్ని కుంగదీస్తున్నాయి. అందుకు కేవలం ఆర్థిక సాయంతో అన్నదాతకు భరోసా ఇవ్వడం కుదరదని చాలామంది నిపుణులు కూడా అభిప్రాయపడుతున్నారు. వ్యవసాయ దిగుబడుల విషయంలోనూ మన దేశం చాలా వెనుకబడి ఉంది. హరిత విప్లవం తర్వాత దిగుబడి పెరిగిన మాట నిజమే అయినా.. ఇతర దేశాలతో పోలిస్తే మన దగ్గర ఉత్పాదకత ఇంకా తక్కువ గానే ఉంది. ఇక పంటలు అమ్ముకోవడానికి రైతులు నానా యాతన పడుతున్నారు. మార్కెట్లలో తీవ్ర అవినీతి చోటు చేసుకుంటోంది. ప్రభుత్వాలు ఈ అవినీతిని కట్టడి చేయలేక చేతులెత్తేస్తున్నాయి. అందుకే ఏటా మద్దతు ధర ప్రకటిస్తున్న పంటలకు కూడా పూర్తిస్థాయి ఆ ధర దక్కడం లేదు. వ్యవసాయంలో మహిళలు అత్యధిక సంఖ్యలో ఉన్నారు. కాబట్టి వారి సంక్షేమానికి ప్రత్యేక పథకాలు రూపొందించాలి. రుణాలు, రుణ హామీలు, రుణ బదిలీలు, మాఫీలు అన్నింటికి చట్టబద్ధత కల్పించి ప్రభుత్వాలు, బ్యాంకులు జవాబుదారీగా వ్యవహరిం చాలి. ప్రధానంగా వ్యవసానుబంధ రంగాలను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలి. కోళ్లపెంపకం, పశువుల పెంపకం, కూరగాయల సాగను ప్రోత్సహించాలి. వీటికి మార్కెట్ సౌకర్యం కల్పించాలి. రైతు సమస్యల పరిష్కారం లక్ష్యంగా 2004లో ప్రొఫెసర్ ఎంఎస్. స్వామినాథన్ అధ్యక్షతన జాతీయ రైతు కమిషన్ ఏర్పాటు చేశారు. పంటలకు మద్దతు ధరలపై శాస్త్రీయత ఉండాలనే అభిప్రాయం వచ్చింది. అనేక సూచనలు చేసింది. వాటిని ముందుగా అమలు చేయాలి. సుప్రీంకోర్టు రైతు ఆత్మహత్యల అంశాన్ని చాలా ప్రాధాన్యాంశంగా పరిగణించింది. రైతులు చనిపోయాక పరిహారం ఇచ్చి అదే పరిష్కారం అనుకోవడమే తప్పని సూత్రీకరించింది. బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుని మళ్లీ వాటిని చెల్లించకలేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. దశాబ్దాల తరబడి రైతులు చనిపోతున్నా ఆత్మహత్యల వెనుక అసలైన సమస్యను పరిష్కరించే చర్యలు లేకపోవడంపై సుప్రీం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. అయితే సంక్షోభాల నివారణకు శాస్త్రీయ దృక్పథం అవసరం. అప్పుడే వ్యవసాయం పురోగమించ గలదు. ఆత్మహత్యలను నిరోధించగలం. ఉత్పత్తిని పెంచగలం. దేశ ఆర్థిక వ్యవస్థలో ప్రధాన భాగస్వామిని చేయగలం.

# సార్వత్రిక సమ్మెకు టిడబ్ల్యూజేఎఫ్ సంఘీభావం

## ఏకశిల పార్క్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీలో పాల్గొన్న టిడబ్ల్యూజేఎఫ్ నేతలు




**హనుమకొండ జిల్లా నేటిధాత్రి:**
దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మె పిలుపునకు సంఘీభావంగా హనుమకొండ ఏకశిలా పార్కు నుండి హనుమకొండ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించినట్లు హనుమకొండ జిల్లా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జిల్లా అధ్యక్షులు టీవీ రాజు, ప్రధాన కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్ తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టుల చట్టం, వేతన చెల్లింపు చట్టాలతో పాటు 29 చట్టాలను రద్దు చేసి లేబర్ కోడ్ లను తేవాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తునందున దానికి నిరసనగా కార్మిక సంఘాలు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపి, జర్నలిస్ట్ ల ఐక్యతను చాటుకున్నామని అన్నారు.
కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన కార్మిక నల్ల చట్టాలను ఎత్తివేయాలని, దేశంలో వర్కింగ్ జర్నలిస్టుల చట్టాన్ని పునరుద్ధంచాలని డిమాండ్ చేశారు. బుధవారం రోజున దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మె పిలుపునకు టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు సంపూర్ణ మద్దతు తెలుపుతూ హనుమకొండలో జాతీయ కార్మిక సంఘాలు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. స్థానిక ఏకశిలా పార్క్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు చేరుకున్న అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. వర్కింగ్ జర్నలిస్టుల చట్టం, వేతన చెల్లింపుల చట్టాలతో పాటు 44 చట్టాలను రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా కార్మిక సంఘాలు చేస్తున్న ఆందోళనకు మద్దతు ఇస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు టీవీ రాజు తెలియజేశారు. జర్నలిస్టులకున్న వర్కింగ్ జర్నలిస్టుల చట్టం, వేతన చెల్లింపు చట్టాల పునరుద్ధరణతో జర్నలిస్టు వృత్తి ప్రమాణాలను కాపాడుకునేందుకు కేంద్రం తక్షణమే వర్కింగ్ జర్నలిస్టుల చట్టాన్ని పునరుద్ధరించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన నల్ల చట్టాలను ఎత్తివేసే వరకు జర్నలిస్టులు ఐక్యంగా పోరాడాలని జాతీయ కౌన్సిల్ సభ్యులు చుంచు ఐలయ్య అన్నారు. ఈ ర్యాలీ, ధర్నా కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దామెర రాజేందర్, కోశాధికారి ఇసంపల్లి రమేష్, సంయుక్త కార్యదర్శి ఈర్ల తిలక్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి దాసరి విజయ్ కుమార్, కార్యవర్గ సభ్యులు మరుపట్ల శంకర్, పశ్చిమ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అధ్యక్షులు గిరెడ్డి అనిల్, కార్యదర్శి దామెర వెంకటేష్, కోశాధికారి హుస్సేన్ నాయక్,సంపత్ రెడ్డి, కిరణ్, సుమన్, అంకేశ్వరపు రాజేందర్, ఆర్. అశోక్, ఎండి బస్, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయంపై కృత్రిమ మేధ ప్రభావం

●స్మార్ట్ వ్యవసాయం వైపు పరుగులు ●సాగులో కొత్త శకానికి ఆవిష్కరణల నాంది



**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
ప్రపంచవ్యాప్తంగా నేడు ప్రతి రంగాన్నీ కృత్రిమ మేధ ప్రభావితం చేస్తోంది. వ్యవసాయ రంగంలోనూ ఈ సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోంది. రాబోయే రోజుల్లో సాగు స్వరూపాన్ని ఏఐ పూర్తిగా మార్చివేసేలా ఆవిష్కరణలు జరుగుతున్నాయి. అనేక దేశాలు యాంత్రీకరణను దాటుకుని స్మార్ట్ వ్యవసాయం వైపు పరుగులు తీస్తున్నాయి. ఇండియాలోనూ అటు వైపు అడుగులు పడుతున్నాయి. కృత్రిమ మేధ, డేటా ఆధారిత పరిష్కారాలు సాగులో కొత్త శకానికి నాంది పలుకుతున్నాయి. 1960ల్లో
వచ్చిన హరిత విప్లవంతో దేశీయంగా ఆహారోత్పత్తి గణనీయంగా పెరిగింది. అదే సమయంలో నీటికొరత, విచ్చలవిడిగా రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకం వంటి సవాళ్లను సాగురంగం ఎదుర్కొం టోంది. వీటికితోడు పంటలపై వాతావరణ మార్పుల ప్రభావం తీవ్రంగా ఉంటోంది. ఈ సమస్యలను పరిష్కరించడానికి, భవిష్యత్ తరాలకు ఆహారభద్రతను అందించడానికి కృత్రిమ మేధ, బిగ్‌డేటా అనలిటిక్స్ వంటి అత్యాధునిక సాంకేతికతలు ఉపయోగపడతాయి. వ్యవసాయంలో స్థిరత్వం సాధించటానికి ఏఐ ముఖ్య సహాయకారిగా మారుతోంది. డ్రోన్లు, సెన్సర్లు తదితరాల ద్వారా రైతులు నేల ఆరోగ్యం, వాతావరణ పరిస్థితులు, పంట పెరుగుదల, తెగుళ్ల గురించి తెలుసుకోవచ్చు. ఈ సాంకేతికతలు వనరులను సమర్థంగా వినియోగించుకోవడానికి, నీటిపారుదల, పంటల రక్షణకు సంబంధించిన నిర్ణయాలు తీసుకోవడానికి తోడ్పడతాయి. ఏఐ ఆధారిత ముందస్తు విశ్లేషణల సాయంతో మార్కెట్ పోకడలను తెలుసుకొని, నష్టాలను తగ్గించుకోవచ్చు. నేల స్వభావం, పంట రకాలు, పర్యావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు పద్ధతులను ఏఐ సాంకేతికత సూచిస్తుంది. వాటిద్వారా పర్యావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించడంతోపాటు– పంటల ఉత్పాదకతను పెంచుకోవచ్చు. ఏఐ ఆధారిత చాట్‌బాట్‌లు, మొబైల్ యాప్‌లతో ఉత్తమ వ్యవసాయ విధానాలను అన్నదాతలకు తెలియజెప్పవచ్చు. సహజవనరుల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణలో ఏఐ, డేటా అనలిటిక్స్ కీలకపాత్ర పోషిస్తాయి. ఉపగ్రహ చిత్రాలు, భౌగోళిక సమాచారాన్ని విశ్లేషించడం ద్వారా అటవీ నిర్మూలన, నేల క్షీణత, నీటి కాలుష్యాన్ని పర్యవేక్షించ వచ్చు. పర్యావరణ వ్యవస్థలను, జీవవైవిధ్యాన్ని సంరక్షించడానికి ఇవి తోడ్పడతాయి.ప్రపంచ జనాభా 2050 నాటికి వెయ్యి కోట్లకు చేరుతుందని అంచనా. పెరిగే జనాభాకు అనుగుణంగా పంట దిగుబడులను సాధించాలి. ఆహార కొరతను అధిగమించడానికి ఉత్పాదకతను పెంచడమే పరిష్కారం. ఈ విషయంలో ప్రపంచంలోని చాలా దేశాలు అనేక సవాళ్లు ఎదుర్కొంటు–న్నాయి. వాతావరణ మార్పులు, పెరుగుతున్న కాలుష్యం వల్ల విత్తనాలు విత్తడానికి సరైన సమయాన్ని నిర్ణయించడం రైతులకు సవాలుగా మారింది. కృత్రిమ మేధ సహాయంతో కర్షకులు వాతావరణ పరిస్థితులను విశ్లేషించవచ్చు.?మన దేశంలో వ్యవసాయంలో ఏఐ, డేటా ఆధారిత అనువర్తనాలను విస్తృతంగా ఉపయోగించడానికి ప్రభుత్వ ఏజెన్సీలు, పరిశోధనా సంస్థలు, వ్యవసాయ సంఘాల సమష్టి కృషి అవసరం. ఇండియాలో ఎక్కువమంది చిన్న, సన్నకారు రైతులే. తమకున్న చిన్న కమతాల్లో ఆధునిక పరికరాలను వినియోగించడం వారికి సమస్యగా మారింది. భవిష్యత్తులో సాగు మొత్తం ఏఐ కేంద్రంగానే జరిగే అవకాశం ఉంది. దానికి అనుగుణంగా వ్యవస్థలను సమాయత్తం చేయడం ప్రభుత్వాల కర్తవ్యం.ఇంకా 50 శాతం పైగా ప్రజలు వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. అందువల్ల ఈ రంగంలో ఎంతగా ప్రోత్సాహం దక్కితే అంతగా పురోగతి లభిస్తుంది. దేశ ఆర్తిక వ్యవస్థకు ఊతంగా ఉంటుంది.




# భగ్గుమన్న కార్మిక సంఘాలు

●కార్మికులకునష్టం చేసేలా మోడీ విధానాలు
●కార్పోరేట్ కంపెనీలకు దాసోహం
●రాష్ట్ర వ్యాప్తంగా కార్మిక సంఘాలు సమ్మె బాట
●పలు జిల్లాల్లో ర్యాలీలు, మానవహారాల నిర్మాణం
●కేంద్రం తీరుపై కార్మిక సంఘాల మండిపాటు

**విజయవాడ,నేటిధాత్రి:**
కార్మికులను బానిసలుగా మార్చే లేబర్ కోడ్ లను రద్దు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా కార్మిక సంఘాలు సమ్మె బాట పట్టాయి. లేబర్ కోడ్స్ చట్టాలను చీకట్లో తీసుకువచ్చిన మోడీ ప్రభుత్వానికి కార్మికుల జీవితం విలువ లేనిది అని అన్నారు. కనీస వేతన చట్టం చేయని ఈ ప్రభుత్వం ప్రస్తుతం ఎనిమిది గంటల పని సమయాన్ని 12 గంటలుగా పెంచేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోందని నాయకులు విమర్శించారు. విజయవాడలో కార్మిక సంఘాల భారీ ప్రదర్శన.. సమ్మెను ఉద్దేశించి సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఏ.వి నాగేశ్వరరావు మాట్లాడారు. మోడీ సర్కార్ తీరును దుయ్యబట్టారు.



కార్మికులకు నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని అనకాపల్లి జిల్లా అచ్యుతాపురంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మానవహారంలో 'మోడీ సారు' కార్మిక చట్టాలు రద్దు చేయాలని వినూత్న కళారూపం ప్రదర్శించారు. అయితే పోలీసులు మోడీ మాస్కును చించే ప్రయత్నం చేయగా, కార్మిక నాయకులు ఆ ప్రయత్నాన్ని అడ్డుకున్నారు. కార్మిక హక్కుల పై ప్రభుత్వాల దాడికి నిరసనగా కోట్ల మంది కార్మికులు దేశ వ్యాప్తంగా సమ్మెకు దిగారు. తాడేపల్లిలోసిపిఎం సినియర్ నాయకులు పి మధు పాల్గొన్నారు. కేంద్ర తీరును ఆయన ఎండగట్టారు. లేబర్ కోడ్ రద్దు చేయాలని కోరుతూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో కొనసాగింది. జాతీయ సమ్మె సందర్భంగా ప్రకాశం జిల్లా ఒంగోలులో జరిగిన భారీ ప్రదర్శన జరిగింద. శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల పారిశ్రామిక ప్రాంతంలో దేశవ్యాప్త సమ్మెలో భాగంగా భారీ ర్యాలీ తీసారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం జిల్లా సిపిఎం కార్యదర్శి గోవిందరావు మాట్లాడుతూకేంద్రం తీరును దుయ్యబట్టారు. కార్మికులకు అన్యాయం చేస్తున్న చట్టాలను రద్దుచేయాలన్నారు. కార్మిక, ప్రజా సంఘాలు ఐక్య వేదిక ఆధ్వర్యంలో సమ్మె సందర్భంగా విజయనగరంలో భారీ ర్యాలీ నిర్వహించి కదం తొక్కారు. బుధవారం స్థానిక కోట జంక్షన్ నుంచి మూడు లాంతర్లు, ఎంజీ రోడ్డు, గంటస్తంభం మీదుగా కన్యకాపరమేశ్వరి జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. దేశవాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం అనంతపురం జిల్లా సోమందేపల్లి మండల కేంద్రంలోని ఎన్టీఆర్ సర్కిల్లో అంగన్వాడీ ఆశ తదితర కార్మికులు చేపట్టిన సమ్మెలో భాగంగా స్థానిక ఎన్టీఆర్ సర్కిల్లో ఏర్పాటు– చేసిన మానవహారం నిర్వహించారు. పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట కచేరి సెంటర్లో మానవహారం, ర్యాలీ నిర్వహిహించిన ట్రేడ్ యూనియన్ నాయకులు కేంద్రం తీరును దుయ్యబట్టారు. చిత్తూరు సమ్మెలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సభ్యులుకూడా పాల్గొన్నారు. కార్మిక చట్టాలను ఉపసంహరించుకోవాలన్నారు.

# వరదనీటి ఉపయోగం కోసమే పట్టిసీమ

●వృధా గోదావరి జలాల వినియోగంతో సస్యశ్యామలం
●రాష్ట్ర ఆర్థిక స్థితిని గాడిలో పెడుతున్న సిఎం చంద్రబాబు
●గోదావరి సంగమం వద్ద జలహారతి ఇచ్చిన మంత్రినిమ్మల



**విజయవాడ, నేటిధాత్రి:**
కృష్ణా– గోదావరి జలాల పవిత్ర సంఘమం దగ్గర రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు జలహారతి ఇచ్చారు. వెంటిలేటర్ మీద ఉన్న రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఐసీయూ లోకి తీసుకొచ్చి కోలుకునేలా ముఖ్యమంత్రి చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమం అందిస్తూ మెరుగైన పాలన అందిస్తున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా పోలవరం కూడి కాలువ ద్వారా కృష్ణా నదిలోకి వచ్చిన గోదావరి జలాలకు ఇబ్రహీం పట్నం పవిత్ర సంఘమం దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి జల హారతి ఇచ్చారు. ఈ కార్యక్రమం లో విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య, జిల్లా అధికారులు, నాయకులు పాల్గొన్నారు.
గోదావరి నదిలో ప్రతి సంవత్సరం 3 వేల టీఎంసీలు నీరు వృథాగా సముద్రంలోకి కలసిపోతుంది.ఆ వరద నీటిని పోలవరం ప్రాజెక్ట్ పూర్తి అయ్యేలోగా ఆ ఫలాలు కొంతమేర అయినా అందించాలనే ఆలోచనలో భాగంగానే నాడు చంద్రబాబు నాయుడు పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఐతే అప్పుడు 2014–19 లో ప్రతిపక్షంలో ఉన్న జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీలో పట్టిసీమ కాదు, ఇది ఒట్టి సీమ అని ఏద్దేవా చేశారు అని అన్నారు. అలాంటి పట్టీసీమే కృష్ణా డెల్టాలో 13 లక్షల ఎకరాల స్థిరీకరణకు
ఉపయోగపడిందని అన్నారు. పట్టిసీమ నుండి గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు ఉపయోగించుకోవడం ద్వారా, కృష్ణా నది ఎగువన శ్రీశైలం బ్యాక్ వాటర్ ను రాయలసీమ కు ఉపయోగించుకోవడం జరుగుతోందని తెలిపారు. గతేడాది రాయలసీమ లో ఏ రిజర్వాయర్‌లో చూసినా 90 నుండి 95 శాతం నీటి సామర్థంతో నీటిని నిల్వ చేయగలిగాం అని ఇది చంద్రబాబు గారి ముందు చూపు,వాటర్ మానజ్మెంట్ ద్వారానే సాధ్యమైందన్నారు. పట్టిసీమ ద్వారా 2014 –19 లో 263 టీ–ఎంసీ ల గోదావరి జలాలు కృష్ణా నదిలోకి ఎత్తిపోశాము. ఇది శ్రీశైలం రిజర్వాయర్ పూర్తి స్థాయి నీటి మట్టం కంటే కూడా ఎక్కువ. అదేవిధంగా ఇప్పటివరకు 428 టీ–ఎంసీ ల నీటిని తరలించాం. ఇది నాగార్జున సాగర్ పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థం కంటే ఎక్కువ అని వివరించారు. పట్టిసీమ వల్ల నాడు టీ–డీపీ ప్రభుత్వం హయాంలో 5 ఏళ్లలో కృష్ణా డెల్టాకు గోదారి జలాలు తరలించడం ద్వారా 50 వేలకోట్ల ఆదాయం సాధించడం జరిగింది. ఇలా కేవలం 1300 కోట్లతో పట్టిసీమ ప్రాజెక్టు నిర్మిస్తే 50 వేల కోట్ల సంపదను రాష్టప్రభుత్వానికి అందించిందని స్పష్టం చేశారు. ఇలా పట్టిసీమ కృష్ణా డెల్టాకు వరప్రదాయని అన్నారు. తద్వారా రాయలసీమను సైతం కరువు కాటకాల ద్వారా కాపాడింది అని తెలిపారు. పట్టిసీమతో పాటు– రాష్ట్రంలోని అన్ని ఎత్తిపోతల పథకాలను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. గత టీ–డీపీ పాలనలో రాష్ట్రంలో 1040 ఎత్తిపోతల పథకాలు ఉంటే, వీటి ద్వారా 8 లక్షల ఎకరాలకు సాగు నీరు అందిస్తే, గత పాలనలో 450 లిఫ్ట్ స్కీం లు మూతపడ్డాయని,ఈ లిఫ్ట్ స్కీమ్స్ ద్వారా 4 లక్షల ఎకరాలకు నీరందని పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. మరలా నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మూతపడిన లిఫ్ట్ స్కీమ్స్ అన్నిటినీ బాగు చేసి 8 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించేందుకు ప్రణాళికను సిద్ధం చేసుకుని , మూతపడిన ప్రతి లిఫ్ట్ స్కీమ్ ను రిపేర్ చేసుకోవడానికి –టె–ండర్లు పిలచి , ఓ అండ్ ఎం కోసం కూడా –టె–ండర్లు పిలచి రైతులకు భారం కాకుండా చర్యలు తీసుకుంటు–న్నాం అని వివరించారు. వరద ద్వారా వచ్చే ప్రతి నీటి బొట్టు–ను సద్వినియోగం చేసుకోవాలనే ఆలోచన చంద్రబాబు గారిది. ఒక ఏడాది వర్షం పడి వరదలు వచ్చినా, మరో ఏడాది వర్షాలు పడక పోయినా నిల్వ చేసుకున్న నీటిని వినియోగించుకోవాలని సూచించారన్నారు. ఈ వాటర్ మానజ్మెంట్ లో భాగంగానే పులిచింతల ప్రాజెక్ట్ లో నేటికి కూడా ఇంకా 20 టీ–ఎంసీ ల నీరు నిల్వ ఉంది, గత ఏడాది కృష్ణా నదికి వచ్చిన వరద జలాలను 45 టీ–ఎంసీ ల నీటిని నిల్వ చేసుకుని తద్వారా ఈ వేసవి సాగు, తాగు నీటి అవసరాలకు వినియోగించుకున్నాం అని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి పులిచింతల ప్రాజెక్ట్ లో కేవలం అర టీఎంసీ నీరు మాత్రమే నిల్వ ఉందని మంత్రి నిమ్మల అన్నారు. ???ఇక్కడే గత వైసీపీ ప్రభుత్వ పాలనా విధానానికి , కూటమి ప్రభుత్వం పాలనా విధానానికి తేడా తెలుస్తోందని అన్నారు. గత 5 ఏళ్ల వైసీపీ పాలనలో ఏ లిఫ్ట్ స్కీమ్స్ కి గానీ, లాకులకు, షట్టర్లకు, డోర్లకు గానీ , రిపేర్లు మాట అటు–ంచి కనీసం గ్రీజు కూడా పెట్టలేదు. ఇలా పులిచింతల గేటు– కొట్టు–కుపోయినా, గుండ్ల కమ్మ గేట్లు– కొట్టు–కుపోయినా, అన్నమయ్య డ్యాం కొట్టు–కుపోయి 20 గ్రామాలు నీట మునిగిపోయి, 42 మంది చనిపోయునా గత ప్రభుత్వం పట్టించుకో లేదన్నారు. కూటమి ప్రభుత్వం లో వీటన్నిటినీ ప్రక్షాళన చేస్తున్నాం అని, గత ప్రభుత్వం హయాంలో చేసిన తప్పిదాలు, పాపాలు అన్నీకూడా శాపాలుగా వెంటాడుతున్నాయు అని వివరించారు. ఆర్ధిక పరిస్థితి సహకరించకపోయినా గేట్ల మరమ్మతులకు నిర్వహణ పనులకు మొదటి సంవత్సరమే 700 కోట్లు– ఖర్చు చేశాం. ఐతే గత 5 ఏళ్లలో వైసీపీ ప్రభుత్వం ఓ అండ్ ఏం పనులకు కనీసం 100 కోట్లు– కూడా ఖర్చు చేయలేదు అని విమర్శించారు. శ్రీశైలం ప్లంజ్ పుల్ దెబ్బతింటే 14 కోట్లు– కేటాయుంచి నష్ట నివారణ కు
అంచనాలు రూపొందిస్తున్నాం అని, అదేవిధంగా ఏప్రన్, ఇతర రిపేర్లకు, ధవళేశ్వరం బ్యారేజ్ గేట్ల మరమ్మతులకు 350 కోట్లు– మంజూరు చేసాం అని స్పష్టం చేశారు. గత 25 ఏళ్లలో ఎప్పుడూ లేనివిధంగా జూలై లో మొదటి వారంలోనే శ్రీశైలం కు వరద పరవళ్లు తొక్కుతోంది. చంద్రబాబు గారు గేట్లు– ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు అని తెలిపారు.
ప్రతి ఎకరాకు నీరందించాలి అని చంద్రబాబు ఆశయం అని 2014 రాష్ట్ర విభజన వల్ల జరిగిన నష్టం కంటే గత 5 ఏళ్ల పాలనలో జరిగిన నష్టమే ఎక్కువ అని అన్నారు. అప్పుల ఉబిలో కూరుకుపోయిన రాష్ట్రాన్ని చంద్రబాబు , పవన్ కళ్యాణ్ తోడుగా, మోదీ అండతో గాడిలోపెట్టే ప్రయత్నం చేస్తున్నారు అని, వెంటిలేటర్ మీద ఉన్న ఆర్థిక పరిస్థితిని ఐసియు లోకి తీసుకు వచ్చాం అని అన్నారు. ఐసియు నుండి మరింత చికిత్స చేసి చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నాం. అదేవిధంగా ఇరిగేషన్ శాఖ , ఆర్ అండ్ బి , పంచాయతీ రాజ్ శాఖ, ఇలా అన్ని శాకలను, పోలవరం , అమరావతి నిర్మాణాలను చేస్తూ, ప్రజలకు పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను అందిస్తూ, మెరుగైన పాలన అందిస్తున్నాం అన్నారు. గత ఎన్నికల్లో ఓటమి నిండి గుణపాఠాలు నేర్చుకోకుండా మళ్లీ రపా రపా నరుకుతాం అంటూ రోడ్లమీదకు వస్తున్నారు. ఇలాంటివాళ్లు ప్రజాస్వామ్యంలో ఉండటానికి అర్హులా అని ప్రజలు ఆలోచన చేయాలి అని అన్నారు.

# ఎసిబి వలలో మహిళా అధికారి

## 8 వేలు లంచం తీసుకుంటుండగా పట్టివేత




**హైదరాబాద్,నేటిధాత్రి:**
రాష్ట్రంలో ఏసీబీ దూకుడు పెంచింది. వేలకు వేలు జీతాలు వస్తోన్న అడ్డదారుల్లో లంచాలు తీసుకుంటున్న అవినీతి అధికారుల భరతం పడుతోంది. ఈ క్రమంలోనే ఏసీబీ అధికారులకు మరో అవినీతి అధికారి చిక్కారు. పని మీద వచ్చిన ఓ వ్యక్తి నుంచి లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. మాదాపూర్ సర్కిల్ డిప్యూటీ స్టేట్ టాక్స్ ఆఫీసర్‌గా పని చేస్తోన్న సుధా ఓ కంపెనీకు సంబంధించిన జీఎస్టీ రిజిస్ట్రేషన్ ప్రాసెస్ చేయడానికి వచ్చిన వ్యక్తిని రూ.8 వేలు లంచం డిమాండ్ చేసింది. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. ఈ మేరకు రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు హైదరాబాద్ నాంపల్లిలోని గగన్ విహార్‌లో సదరు వ్యక్తి నుంచి లంచం తీసుకుంటుండగా సుధాను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం గగన్ విహార్‌లో తనిఖీలు చేశారు. నిందితురాలు సుధాపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇటీవల ఏసీబీకి చిక్కుతున్న వారిలో ఎక్కువగా మహిళా ఆఫీసర్లు ఉండటం గమనార్హం. త

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999